Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 127 Issue No : 127 | శుక్రవారం Friday | మార్చి 6, 2026 6 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## అవును.. రాజీనామా చేస్తున్నా

**నితీష్‌కుమార్**

పాట్నా : జెడియు అధ్యక్షుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ఎక్స్‌లో ప్రకటించారు. రాష్ట్రంలో కీలక రాజకీయ పరిణామాలు టుచేసుకోబోతున్నాయంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వెలువడుతున్న సంగతి తెలిసిందే. రెండు దశాబ్దాలకు పైగా రాష్ట్ర ప్రభుత్వానికి నేతృత్వం వహించిన తాను సిఎం పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్తున్నట్లు నితీష్‌కుమార్ ధృవీకరించారు. రాష్ట్ర అసెంబ్లీ ఉభయ సభల్లో, పార్లమెంట్ ఉభయసభల్లో సభ్యుడిగా ఉండాలనే కోరిక తనకు చాలాకాలంగా ఉందని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే ఆయన లోక్‌సభ ఎంపిగా, ఎమ్మెల్యేగా మరియు ఎమ్మెల్సీగా ఉన్నారు. రాజ్యసభ పదవితో ఆయన కోరిక తీరనుంది. ”రెండు దశాబ్దాలుగా నాపై పూర్తి విశ్వాసంతో మీరు మద్దతు ఇచ్చారు.

- మిగతా 2లో..

## జనాభా భారం కాదు..
# భాగ్యం



- సంతాన సాఫల్య రేట్ 2.1కి పెంచడానికి ప్రణాళికలు
- ప్రభుత్వాసుపత్రుల్లో ఫెర్టిలిటీ సెంటర్ల ఏర్పాటు
- మూడో సంతానానికి రూ.25 వేలు ప్రోత్సాహకం
- ఇద్దరికి మించి పిల్లల్ని కంటే ఉద్యోగులకు ప్రత్యేక సెలవులు
- రాష్ట్రమంతటా వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు, చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్స్
- ప్రతీ నెల నాలుగో శనివారం పాపులేషన్ కేర్ పై ప్రత్యేక కార్యక్రమం
- ఈ నెలాఖరు వరకు కొత్త పాలసీపై ప్రజాభిప్రాయ సేకరణ
- మాతృత్వ, శక్తి, క్షేమ, నైపుణ్యం, సంజీవని పేరుతో ఫైవ్ పిల్లర్స్
- జనాభా వృద్ధికి దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో నూతన విధానం
- శాసన సభలో 'పాపులేషన్ మేనేజ్మెంట్' ముసాయిదా పై ప్రకటన చేసిన సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

మారుతున్న కాలానికి అనుగుణంగా జనాభా పెరుగుదల భారం కాదని, రాష్ట్రానికి భాగ్యం అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇన్నాళ్లూ ఫ్యామిలీ ప్లానింగ్‌కి ప్రాధాన్యత ఇచ్చామని, ఇకపై 'పాపులేషన్ కేర్' పై దృష్టి పెట్టనున్నట్టు తెలిపారు. దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జనాభా నిర్వహణ పై డ్రాఫ్ట్ పాలసీపై శాసనసభలో గురువారం ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. ఏపీలో ప్రస్తుతం టోటల్ ఫెర్టిలిటీ రేటు (టీఎఫ్ఆర్) 1.5గా ఉందని, దీనిని 2.1కి పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ వంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని, భారతదేశంలోనూ, ముఖ్యంగా ఏపీలోనూ ఇలాంటి పరిస్థితే నెలకొందని సీఎం అన్నారు. 1992-93లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీఎఫ్ఆర్ 3.0గా ఉండేదని గుర్తు చేశారు. టీఎఫ్ఆర్ మరింత వేగంగా తగ్గితే వర్క్ ఫోర్స్ పడిపోతుందని... దీంతో ఆర్థిక వృద్ధి మందగిస్తుందని చెప్పారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే మరింత నష్టం వాటిల్లుతుందనే ఆలోచనతో ఈ డ్రాఫ్ట్ పాలసీకి రూపకల్పన చేశామని వివరించారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో కేవలం ఏడాదికి 6.70 లక్షల జననాలు మాత్రమే ఉన్నాయన్నారు.

2 పేజీలో..

## మార్చి 17న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

**ఈ నెల 19న ఉగాది పర్వదినం**

- ఉగాదిని పురస్కరించుకుని ఈ నెల 17న ఆలయ శుద్ధి కార్యక్రమం
- 17న బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవలు రద్దు



ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి :

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో త్వరలో జరగబోయే 'ఉగాది ఆస్థానం' వేడుకలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 19న తెలుగు నూతన సంవత్సరం ఉగాదిని పురస్కరించుకుని నిర్వహించే ఈ ప్రత్యేక పర్వదినం కోసం ఆలయాన్ని శుద్ధి చేసేందుకు మార్చి 17న (మంగళవారం) 'కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం' కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.

2 లో

# వంట గ్యాస్ గండం

- సిలిండర్ల బుకింగ్..సరఫరా పై తాజా ఆంక్షలు..!!
- వంటగ్యాస్ వినియోగదారులకు బిగ్ అలర్ట్.

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి :

వంట గ్యాస్ సరఫరాకు గండం పొంచి ఉంది. పశ్చిమా సియాలో నెలకొన్ని ఉద్రిక్తతల ప్రభావం చమురు సరఫరా పై పడింది.దీంతో.. నాలుగు రోజులుగా వంట గ్యాస్ సిలిండర్ల కోసం బుకింగ్ ఒత్తిడి పెరుగుతోంది. దీంతో.. అనధికారికంగా ఆంక్షలను ఆయిల్ కంపెనీలు అమలు చేస్తున్నాయి. ఫలితంగా వినియో గదారుల్లో మరింత ఆందోళన పెరుగు తోంది. బుకింగ్ కోసం తాజాగా నిర్దేశించిన గడువు పూర్తియిన తరువాతనే రిజిస్టర్ చేసుకోవటం ఈ ఆందోళనకు కారణంగా నిలుస్తోంది.

2 పేజీలో..





## అస్వస్థతకు గురైన ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత గురువారం అసెంబ్లీలో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పరీక్షలు నిర్వహించిన వైద్యులు బిపి ఎక్కువగా ఉన్నట్లు నిర్ధరించారు. తదుపరి చికిత్స కోసం విజయవాడ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. చికిత్స అనంతరం తన ఆరోగ్యం బాగానే ఉన్నట్లు హోం మంత్రి అనిత వెల్లడించారు. అలసట కారణంగా చిన్న ఇబ్బంది కలిగిందని, ఎవరూ ఆందోళన చెందవద్దని కోరారు.

## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్
# సబ్ కమిటీ

**గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు**

- కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
- 2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు
- ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

- మిగతా 2లో..





## రాజ్యసభ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల

న్యూఢిల్లీ: 2026 రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ గురువారం అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆమోదించినట్లు పార్టీ వెల్లడించింది. పార్టీ ప్రకటన ప్రకారం ఫూలో దేవి నేతం (ఛత్తీస్‌గఢ్), కరంవీర్ సింగ్ బౌధ్ (హర్యానా), అనురాగ్ శర్మ (హిమాచల్ ప్రదేశ్), ఎం. క్రిస్టోఫర్ తిలక్ (తమిళనాడు), మరియు అభిషేక్ మను సింఘ్వి మరియు వేం నరేందర్ రెడ్డి (తెలంగాణ) లకు అవకాశం ఇచ్చింది.

- మిగతా 2లో..

## రఘురామకృష్ణ రాజు కస్టోడియల్
# టార్చర్ కేసు..

- విచారణకు హాజరైన సునీల్ నాయక్
- ఏపీ హైకోర్టు ఆదేశాలతో విచారణకు హాజరైన సునీల్ నాయక్
- గుంటూరులోని సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో కొనసాగుతున్న విచారణ
- నేటి నుంచి 9వ తేదీ వరకు కొనసాగనున్న విచారణ

2 పేజీలో..



## టోలీచౌకిలో ఘోర ప్రమాదం..



- భవనంపై నుండి పడి కార్మికులు మృతి
- నిర్మాణం కోసం కట్టిన గోవా కర్రలు కూలి నలుగురు కార్మికులు మృతి
- మరికొందరికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్

2 పేజీలో..

## సంపాదకీయం

### ప్రజలను ముంచే ..మూసీ
# అభివృద్ధి తగదు !

అభివృద్ధి పేరిట అరాచకాలు, దాని వెనక సంపాదన లక్ష్యాలు..తప్ప ప్రజల పక్షాన ఆలోచించే ప్రభుత్వాలు కానరావడం లేదు. ప్రజలకు ఏం చేస్తే బాగుపడతారన్న ఆలోచనలు చేయడం లేదు., తాయిలాలతో ఓట్లు దండుకుని పాలన చేసే రోజులు పోవాలి. స్వాతంత్ర్యం లభించి 79 ఏళ్లు పూర్తి కావస్తున్న వేళ .. ఇంకా పేదరికం తాండవించ డానికి పాలకుల దూదరదృష్టి, చిత్తశుద్ధి లోపమే ప్రధాన కారణం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న డబ్బును సమర్థంగా నిర్వహించడం లేదు. నేటికీ కిలో రూపాయి బియ్యం అందించడం ప్రజలను అవమాన పర్చడమే. పేదరికం పేరుతో నాలుగు రాళ్లు విదిలించి తమ పబ్బం గడుపుకోవడం, దాని వెనక ఉన్న అధికారదాహం గుర్తించాలి. పథకం ఏదైనా ప్రజలను మభ్య పెట్టడం ఒకటయితే..అధికారం అంటిపెట్టు కోవడం దాని లక్ష్యంగా మారింది. అన్నింటికి మించి తెలంగాణ రావాలని, కావాలని కొట్లాడిన ప్రజలంతా దగాపడ్డారు. మోసపోయారు. కానీ తెలంగాణ పేరుతో తీపికబుర్లు చెప్పిన వారంతా అందలం ఎక్కారు. కెసిఆర్ కుటుంబం ఇందులో ముందున్నది. లక్షల కోట్ల అప్పు మన నెత్తిన పెట్టి, అధికారం పోయినా తామే అభివృద్ధి చేశామని నంగనాచి కబుర్లు చెబుతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో ఊర్లు ఖాళీ చేయించారు. భూములు గుంజుకున్నారు. వారిని రోడ్డు పడేశారు. ఊళ్లకు ఊళ్లు మాయమయ్యాయి. ఆ ప్రాజెక్టుల్లో మా ఊరు ఉందని చూసుకుని మురిసేలా ..వారి జీవితాలను మాత్రం బాగు చేయాలేదు. ఏనాడు కూడా ఆ ప్రజల గురించి కెసిఆర్ ఆలోచించలేదు. ఫార్మాసిటీ పేరుతో కూడా అలాగే భూములను లాగేసుకున్నారు. ఇక కెసిఆర్‌ను తిట్టి, ఆయన తెలంగాణను అడ్డంగా దోచుకున్నాడని చెప్పి, ప్రజల మద్దతు పొంది అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి చేస్తున్నదేమిటి? ఆయన కూడా అదే దారిలో పాలన సాగిస్తున్నాడు. అన్నీ మంచే చేస్తున్నానని చెప్పే ప్రచార క్రమంలో ప్రజలను విస్మరిస్తున్నారు. ప్రజలను విస్మరించి, వారిని గోసపెట్టి చేపట్టే పనులతో ఏం బావరుకుందామని అనుకుంటున్నారో చెప్పాలి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో కానీ, మూసీ నుంచి మురికిని తరిమి వేయడంలో కానీ ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఎక్కడో సర్దార్ సరోవర్ ప్రాజెక్టులో అత్యంత ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని కట్టారని, హైదరాబాద్‌లో అంతకు మించి గాంధీ విగ్రహం కట్టడం లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నంలో ఆంతర్యం బోధపడనిది కాదు. మూసీ అభివృద్ధి వరకు బాగానే ఉంది. కానీ భారీ విగ్రహాలతో సాధించేదేముంది. గాంధీకి భారీ విగ్రహం లేకుంటే ఆ మహాత్ముడికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ ఈ విగ్రహం పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో వేలాదిమంది ప్రజలను నిరాశ్రయులను చేయాలన్న కుటిల యత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే. మూసీ పరివాహక ప్రాంతంలో తరలించాలనుకుంటున్న ప్రజలకు ముందుగా ఎక్కడ ఇళ్లు నిర్మిస్తారో చెప్పండి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న రేవంత్ ప్రభుత్వం ఈ పేదలకు ఎక్కడ భూములు ఇస్తుందో ముందు చెప్పాలి. హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా పేరుతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న మూసీ నది అభివృద్ధి ప్రణాళిక కారణంగా ఎన్నివేల కుటుంటంబాలు రోడ్డున పడతాయో చెప్పాలి. ఖమ్మం జిల్లాలో రాత్రికి రాత్రి భూదాన్ భూముల పేరుతో ప్రజలను రోడ్డున పడేశారు. ఉన్న జాగాల్లోనే వారిని ఎందుకు ఉండనీయడం లేదు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని చెప్పడం దగా చేయడం తప్ప మరోటి కాదు. ఉన్న భూములను అమ్ముకోవడం, ఉన్నావారిని ఖాళీ చేయించడం ద్వారా తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెడుతున్న ఈ ప్రభుత్వ చర్యలను ప్రజలు నిలదీయాల్సిందే. నగరంలో మూసీ ప్రక్షాళన పేరుతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా ప్రచారం చేస్తున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి, రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వం సంకల్పం మంచిదే అయితే ప్రజలు కూడా స్వాగతిస్తారు. కానీ అభివృద్ధి పేరుతో వారి గూడును చెదరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగానే వారిని ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తే ప్రణాళిక గొప్పగా ముందుకు సాగుతుంది. మూసీ అభివృద్ధి మంచి సంకల్పమే అయితే ఖాళీ చేయించే వారికి భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు, ఫ్లాట్‌కు ఫ్లాట్ ఎక్కడ ఇస్తారో ముందుగా ప్రకటించాలి. అక్కడ కాలనీలు అన్ని వసతులతో నిర్మించాలి. మీరు ఇవ్వాలను కుంటున్న పిచ్చుక గూడు ఇందిరమ్మ ఇళ్లతో ప్రజలను మభ్య పెట్టరాదు. మూసీ నదిని శుద్ధి చేయాల్సిందే. ఈకంపును దూరం చేయాల్సిందే. పర్యావరణ పునరుద్ధరణ జరగల్సిందే. వరద నియంత్రణ చేయల్సిందే. పర్యాటకాభివృద్ధి కూడా రావాల్సిందే. ఇవన్నీ నగర ప్రజలు కోరుకుంటున్నవే. మీరు చేస్తానంటే వద్దని అనడం లేదు. కానీ ప్రజలను ఏమార్చి వారిని తరిమి కొట్టి ఇదంతా చేయడం ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందాలన్న యత్నం మాత్రం సరికాదు. గత కొన్ని దశాబ్దాలుగా మూసీ కాలుష్యానికి గురైందన్నది కళ్లకు కనిపిస్తున్న నిజం. ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి కేవలం కార్పోరేట్ ప్రయోజనాలకే అన్న అపోహ ఉంది. అయితే మూసీ వెంట ఉన్న ప్రజల నివాస హక్కులు, జీవనోపాధి, భద్రత గాలికి వదిలేసి ముందుకు సాగాలన్న నిరంకుశ విధానమే సరికాదు. దీనినే ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల గూడును, ఇంటితో వారికున్న అనుబంధాన్ని నిరంకుశంగా తొలగిస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరంలో మొత్తం 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని శుభ్రపరిచి పునరుద్ధరించాలన్న సంకల్పాన్ని అక్కడ నివసిస్తున్న ప్రజలు కూడా స్వాగతించేలా కార్యాచరణ ఉండాలి. వారిని కూడా ఈ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి. ఇక్కడ నివసిస్తున్న వారిని తరలిస్తే..మూసీ కంపు నుంచి బయట పడ్డామన్న భావన ప్రజల్లో రావాలి. అంతకన్నా మంచి ప్రాంతంలో వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆకర్షణీయమైన మూసీ ప్రాజెక్టులో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా కాపాడే ప్రణాళిక ఉండాలి. పునరావాసం అన్నది మూసీ ప్రక్షాళనకు మించిన ప్రాజెక్టులా ఉండాలి. ఇక్కడినుంచి తరలించిన వారు నివసించే ప్రాంతం మరో ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా మారాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం. కానీ ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పునరావాసం అంటే కేవలం కొత్త ఇల్లు కట్టివ్వడం కాదు. అదే పరిసరాల్లో ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం,
రవాణా సౌకర్యాలు కల్పించడం కూడా అంతే అవసరం. లేకపోతే ప్రజలు మానసికంగా కృంగి కృశించి పోతారు. గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా మూసీ పరివాహకంలో ప్రజలను తరలించే ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. వారికి ఉత్తేజాన్ని కలిగించేలా ఉండాలి. ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు వారంతా ఆనందించేలా ఉండాలి. అంతేకానీ రోడ్డున పడేసే కార్యక్రమం కారాదు. అప్పుడు కెసిఆర్ పాలనకు, రేవంత్ పాలనకు తేడాలేదన్న భావన కలుగుతుంది. ఆ ఒక్కటి చాలు చితి పెట్టడానికి అని గుర్తించాలి.

# జనాభా భారం కాదు...భాగ్యం

ఇది ఇలాగే కొనసాగితే 2047 నాటికి రాష్ట్ర జనాభాలో 23 శాతం మంది వృద్ధులే ఉంటారని చెప్పారు. 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' పాలసీ డాక్యుమెంట్ అందరికీ అందుబాటులో ఉండేలా ఆన్‌లైన్‌లో పెడుతున్నట్టు సీఎం ప్రకటించారు. దీనిపై రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో నెల రోజుల పాటు ప్రజాప్రతినిధులు ప్రజల్లో ఈ అంశంపై చర్చ నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతీ నెల నాలుగో శనివారం జనాభా నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ నెలాఖరు నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీకి తుది రూపు ఇచ్చి, ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తామన్నారు. ఏడాది తర్వాత ఫలితాలు పరిశీలించి పాలసీలో మార్పులు చేర్పులు చేస్తామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ అనేది పాపులేషన్ మేనేజ్‌మెంట్‌తోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. మాతృత్వ, శక్తి, క్షేమ, నైపుణ్యం, సంజీవని ఈ ఐదు పాపులేషన్ మేనేజ్‌మెంట్‌కు మూలస్తంభాలన్నారు.

**మహిళల వర్క్ ఫోర్స్ పెరిగితే జీఎస్డీపీ వృద్ధి**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'మహిళల వర్క్ ఫోర్స్ ప్రస్తుతం కేవలం 31 శాతం మాత్రమే ఉంది. ఇది 59 శాతాన్ని చేరుకుంటే రాష్ట్ర జీఎస్డీపీ 15 శాతం పెరుగుతుంది. గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి జీవిత దశలోనూ ప్రభుత్వ మద్దతు ఉంటుంది. పిల్లలు లేక, ఫెర్టిలిటీ సమస్యతో బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మద్దతిస్తాం. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వాసుపత్రుల్లో ఐవీఎఫ్ సేవలు పీపీపీ విధానంలో అందిస్తాం. సిజేరియన్లు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం. అలాగే, ప్రస్తుతం 8.8 శాతం ఉన్న టీనేజ్ గర్భధారణలను 3 శాతం లోపు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 50 మంది చిన్నారులు, మహిళలు ఒక ప్రాంతంలో ఉంటే చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తాం. షి క్యాబ్‌లు అందుబాటులోకి తెస్తాం. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపట్టాం. ఏ ప్రాంతంలో మహిళా ఉద్యోగులు పనిచేస్తారో అక్కడ కొత్తగా వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. మూడో సంతానం, ఆపై జననాలకు 12 నెలల పేరెంటల్ లీవ్ - తండ్రులకు 2 నెలలు పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నాం. మూడో సంతానానికి 'పోషణ-శిక్షా-సురక్ష' ప్యాకేజ్ ఇస్తాం. మూడో సంతానానికి డెలివరీ సమయంలో రూ.25,000 ప్రోత్సాహకంగా ఇవ్వడంతో పాటు 5 సంవత్సరాల పాటు నెలకు పోషణ కింద రూ.1,000 సాయం, 18 ఏళ్ల వరకు ఉచిత విద్య అందిస్తాం. త్వరలో 'తల్లి దండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ చేపడతాం. చైల్డ్ కేర్టేకర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తాం.' అన్నారు.

**2047 నాటికి రాష్ట్రంలో వృద్ధుల జనాభా 23 శాతం**

'2047 నాటికి రాష్ట్రంలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తున్నాం. వృద్ధుల సంరక్షణకు ప్రతి జిల్లాలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేస్తాం. 175 కమ్యూనిటీ



ఆరోగ్య కేంద్రాల్లో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తాం. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటారింగ్‌లో భాగం చేస్తాం. రిటైర్‌మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి కింద అందిస్తాం. వైద్య సేవలు అందించేందుకు డిజిటల్ మౌలిక వసతులు అభివృద్ధి చేస్తాం. రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థకు డిజిటల్ నెర్వ్ సిస్టమ్ ప్రాజెక్ట్ సంజీవని నిలుస్తుంది. ఇది కుప్పంలో విజయవంతమైంది. త్వరలో రాష్ట్రమంతా అమలు చేస్తాం. ఈ ఏడాది జూలై నాటికి 5.2 కోట్ల ప్రజలను 2,086 ఆరోగ్య కేంద్రాల ద్వారా డిజిటల్ గా సంజీవని ప్రాజెక్టుతో అనుసంధానిస్తాం. రాష్ట్రంలో 71 లక్షల హై-రిస్క్ కేసులు గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**సభ్యుల అభిప్రాయాలపై స్పందించిన సీఎం**

పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ ప్రకటనపై శాసనసభలో సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. మాల్తూషియన్ థియరీ ఆఫ్ పాపులేషన్ పై గతంలో విస్తృత చర్చ జరిగేదని.. ప్రకృతి విపత్తులు, మహమ్మారులు వస్తే జనాభా నియంత్రణ జరుగుతుందని ఈ థియరీని ప్రతిపాదించినట్టు సీఎం చెప్పారు. 1996-97 సమయంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కోసం బ్రేక్ సైలెన్స్ అంటూ ప్రచారాలు నిర్వహించామని.. దాంతో రాష్ట్రంలో ఎయిడ్స్ పై నియంత్రణ సాధ్యమైందన్నారు. అలాగే, ఆర్థిక సంస్కరణలు, సెల్ ఫోన్ లాంటి టెక్నాలజీ విప్లవం, ఫ్యామిలీ ప్లానింగ్ లాంటి అంశాలు ఎన్నో అమలు చేసి విజయం సాధించామన్నారు. మొదట్లో జనాభా నిర్వహణ గురించి మాట్లాడితే కొందరు విమర్శించారని, ఇప్పుడు అంతా జనాభా నిర్వహణ గురించే మాట్లాడుతున్నారని చెప్పారు. దక్షిణ భారత దేశంలో జనాభా క్షీణత నమోదు అవుతోందని, నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణ భారత రాష్ట్రాలు నష్టపోతాయన్నారు. ఇప్పుడు ఒక్కరు వద్దు, ఇద్దరు ఒకే, ముగ్గురు ముద్దు అనే నినాదం తీసుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు.

**దూరదృష్టితోనే పాపులేషన్ మేనేజ్‌మెంట్**

'పేదలు, గిరిజనులు ఎక్కువ మంది పిల్లలను కంటున్నారు. కానీ ఏపీఎల్ కుటుంబాల్లో మాత్రం ఈ పరిస్థితి కనిపించటం లేదు. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇవ్వటం ద్వారా జనాభా నిర్వహణకు మద్దతిచ్చేలా చర్యలు ప్రారంభించాం. చైనా కేవలం ఒక్క సంతానంతో ఇప్పుడు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోంది. ప్రపంచంలో మహిళలకు గౌరవం ఇచ్చే ఏకైక దేశం భారత్ మాత్రమే. ఎన్డీఏ ప్రభుత్వం చట్టసభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించనుంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా దూరదృష్టితో ఆలోచన చేసే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తున్నాం. మన సమాజంలో మైక్రో ఫ్యామిలీస్ అనే విధానం కూడా మారాల్సిన అవసరం ఉంది. పెద్ద కుటుంబాలు కలిసి ఉండేలా ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందించేలా ఆలోచన చేస్తున్నాం. కుటుంబంలో ఎంతమంది ఎక్కువ ఉంటే అంత ఎక్కువగా ప్రభుత్వం తరపున ప్రోత్సాహకాలు అందించేలా విధానాల్లో మార్పు తీసుకురావాలి. గతంలో జనాభా పెరిగితే ఏమవుతుందో అని ఆందోళన చెందాను. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల రీత్యా విధానాలు మార్చుకున్నాం. పూర్వం ఆస్తికంటే పిల్లలకే ఎక్కువ విలువ ఇచ్చే పరిస్థితి ఉండేది. టీనేజి ప్రెగ్నెన్సీ, బాల్య వివాహాలు గతంలో జరిగేవి. ఇప్పుడు లేట్ మ్యారేజ్ వల్ల కూడా సంతాన లోపం జరుగుతోంది. ఇలాంటి సామాజిక అంశాలపై కూడా ప్రజాప్రతినిధులు విస్తృతంగా చర్చించాల్సి ఉంది. జనాభా తగ్గుతున్న పరిస్థితుల్లో నెలకొన్న ఈ సంక్షోభాన్ని ఓ అవకాశంగా తీసుకుని ప్రణాళికలు రూపొందించాలి.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రజాభిప్రాయం మేరకే తుది పాలసీ**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'ప్రస్తుతం టెక్నాలజీ యుగంలో సమాజంలో జీవితాలు అన్నీ యాంత్రికంగా మారిపోయాయి. యాంత్రిక జీవితంతోనే అసలు మానసిక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఏపీ జనాభా 5 కోట్లకు తగ్గకుండా నిర్వహిస్తేనే తెలుగు జాతి శక్తివంతమైన జాతిగా నిలుస్తుంది. ప్రజాహితం కోసం, ఆర్థిక అసమానతలను తొలగించేలా నిర్ణయాలు తీసుకుందాం. అత్యున్నత జీవన ప్రమాణాల కోసం పునాది వేయబట్టే హైదరాబాద్ ఇప్పుడు అత్యుత్తమ నగరంగా ఎదిగింది. ఇప్పుడు ప్రణాళికలు చేస్తేనే వచ్చే 30 నుంచి 40 ఏళ్లలో సమాజంలో సుస్థిరత, సంపద, సమృద్ధి చేకూరతాయి. పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ప్రజాభిప్రాయం ఆధారంగా ముందుకు వెళ్తాం. ఈ పాలసీపై చట్ట సభలో తీసుకున్న ఈ సంకల్పం చిర స్థాయిగా నిలిచిపోతుంది. ప్రజలు కూడా ఈ సంకల్పాన్ని అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అని ముఖ్యమంత్రి అన్నారు.

# వంట గ్యాస్ గండం



పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు భారతీయ వంటింట్లో మంట పుట్టిస్తున్నాయి. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో వంటగ్యాస్ (ఎల్‌పిజి) సరఫరాకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ముడి చమురు నిల్వలు దాదాపు 8 వారాల వరకు ఉన్నప్పటికీ, సరఫరా పూర్తిగా నిలిచిపోతే ఇంధన రేషనింగ్ చేయాల్సిన గడ్డు పరిస్థితి తప్పదనే అంచనాలు మొదలు అయ్యాయి. ఫలితంగా డొమెస్టిక్ వంట గ్యాస్ వినియోగదారులు ముందుగానే గ్యాస్ రీఫిల్స్ కోసం పెద్ద ఎత్తున బుక్ చేసుకుంటున్నారు. గత నాలుగు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో వంట గ్యాస్ బుకింగ్ కోసం వినియోగదారులు పెద్ద సంఖ్యలో బుక్ చేసుకుంటున్నారు. ఒత్తిడి పెరుగుతున్న వేళ ప్రధాన అయిల్ కంపెనీల డీలర్లు అనధికారికంగా సిలిండర్ బుకింగ్ పైన ఆంక్షలను అమలు చేస్తున్నారు. ఇందు కోసం డబుల్ సిలిండర్ ఉన్న వారికి 30 రోజులు.. సింగిల్ సిలిండర్ ఉన్న వారికి 21 రోజులు గడువుగా నిర్దేశించారు.సిలిండర్ల బుకింగ్ పై ఆంక్షలు చివరి సిలిండర్ అందుకున్న రోజు నుంచి 21 రోజుల తరువాత అయితేనే గ్యాస్ సిలిండర్ తిరిగి బుక్ చేసుకుంటామని చెబుతున్నారు.

ఆయిల్ కంపెనీల నుంచి అధికారికంగా ఇప్పటి వరకు ఎలాంటి ఉత్తర్వులు రాకపోయినా... వినియోగదారుల నుంచి పెరుగుతున్న బుకింగ్ ఒత్తిడిని తగ్గించేందుకు ఈ ఆంక్షలను అమలు చేస్తున్నారు. యుద్ధ ప్రభావంతో రానున్న రోజుల్లో వంట గ్యాస్ కు కొరత ఏర్పడుతుందనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది. దీంతో.. గతం కంటే భిన్నంగా ఒకే సారి రెట్టింపు సంఖ్యలో వంట గ్యాస్ సిలిండర్ల కోసం బుకింగ్ లు జరుగుతున్నాయి. నిర్దేశిత గడువు మేరకే బుకింగ్స్ జరిగే విధంగా ఆయిల్ కంపెనీలు వినియోగదారులు ఉపయోగించే పోర్టల్స్, యాప్ ల సాఫ్ట్ వేర్ లో మార్పులు చేసారు. దీంతో.. ఈ యుద్ధం మరింత కాలం కొనసాగితే వంట గ్యాస్ తో పాటుగా పెట్రోల్, డీజిల్ సరఫరాలోనూ సమస్యలు వస్తాయనే చర్చ సాగుతోంది.

## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది.

2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో
సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### మార్చి 17న తిరుమలలో
## వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

మొదటి పేజీ తరువాయి

ఉగాది, ఆణివార ఆస్థానం, వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు వైకుంఠ ఏకాదశి వంటి ప్రధాన పండుగలకు ముందు వచ్చే మంగళవారాల్లో ఈ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించడం టీటీడీలో అనాదిగా వస్తున్న ఆచారం. ఈ నేపథ్యంలో మార్చి 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవలను టీటీడీ రద్దు చేసింది. దీని కారణంగా మార్చి 16న ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా మిగిలిన వారికి వీఐపీ బ్రేక్ దర్శనాల కోసం సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఉగాది పర్వదినం సందర్భంగా కూడా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా సాధారణ వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. కావున మార్చి 18న సిఫార్సు లేఖలు సమర్పించే అవకాశం ఉండదు.

## "అవును..రాజీనామా చేస్తున్నా"

అంతే నిబద్ధతతో నేను పనిచేశాను. మీ విశ్వాసం మరియు మద్దతు కారణంగానే బీహార్ అభివృద్ధిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుంది. నా పార్లమెంటరీ జీవితం ప్రారంభం నుండి, రాష్ట్రశాసన సభ ఉభయసభల్లో, అలాగే పార్లమెంట్ ఉభయసబల్లో సభ్యుడిని కావాలని కోరిక ఉండేది. అందుకే రానున్న రాజ్యసభ ఎన్నికల్లో నేను రాజ్యసభ ఎంపిని కావాలనుకుంటున్నాను. బీహార్ అభివృద్ధి కోసం మీతో భాగస్వామ్యాన్ని కొనసాగిస్తానని హామీ ఇస్తున్నాను. కొత్త ప్రభుత్వానికి నా పూర్తి మద్దతు, మార్గదర్శకత్వం ఉంటుంది" అని సోషల్‌మీడియా పోస్ట్‌లో రాసుకొచ్చారు.

### రఘురామకృష్ణ రాజు
## కస్టోడియల్ టార్చర్ కేసు..

**అమరావతి ప్రజా భూమి ప్రతినిధి :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో, 2021 మే నెలలో నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామకృష్ణరాజును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అరెస్టు చేసి గుంటూరు సీఐడీ కార్యాలయానికి తరలించిన సంగతి తెలిసిందే. ఆ రోజు రాత్రంతా ఆయనను సీఐడీ కార్యాలయంలోనే ఉంచారు. ఆ సమయంలో సీఐడీ డీఐజీగా ఉన్న సునీల్ నాయక్, ఆ రాత్రి వేళ పలుమార్లు సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లినట్లు దర్యాప్తులో ఆధారాలు లభించాయి. దీంతో, ఆయనను ఈ కేసులో ఏ-7గా చేర్చారు. విచారణకు రావాలంటూ పలుమార్లు నోటీసులు ఇచ్చినా ఆయన హాజరు కాలేదు. ఈ క్రమంలో, సునీల్ నాయక్ ను అరెస్టు చేసేందుకు పోలీసులు పాట్నా వరకు వెళ్లినా, సాంకేతిక కారణాల వల్ల తీసుకురాలేకపోయారు. అయితే, ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించిన సునీల్



నాయక్‌కు నిరాశ ఎదురైంది. విచారణకు హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో, ఆయన ఈరోజు విచారణకు హాజరయ్యారు. సాయంత్రం 5 గంటల వరకు సాగే ఈ విచారణలో ఆ రాత్రి జరిగిన పరిణామాలపై పోలీసులు ఆయన్ను ప్రశ్నిస్తున్నారు. 9వ తేదీ వరకు విచారణ కొనసాగనుంది.

## టోలీచౌకిలో ఘోర ప్రమాదం..

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని టోలీచౌకిలో ఘోర ప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనం నిర్మాణం కోసం కట్టిన గోవా కర్రలు కూలి నలుగురు కార్మికులు మృతి చెందగా, ఆరుగురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం సమయంలో 10 నుండి 12 మంది కార్మికులు పని చేస్తున్నట్లు తెలుస్తోంది.భవనం నిర్మాణం కోసం గోవా కర్రలతో కట్టిన పరంజా కుప్పకూలడంతో ఘటనా స్థలంలోనే ముగ్గురు చనిపోయారు. ఆసుపత్రికి తరలిస్తుండగా ఒకరు మృతి చెందారు. ప్రమాదంలోని బాధితులంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారని తెలుస్తోంది. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా భవనం నిర్మిస్తుండటమే ఈ ప్రమాదానికి కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి.ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, రెవెన్యూ, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బిల్డర్ పరారీలో ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

## రాజ్యసభ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల

అలాగే తెలంగాణ నుంచి అభిషేక్ మను సింఘ్వి మరియు వేం నరేందర్ రెడ్డిలను పార్టీ రాజ్యసభ అభ్యర్థులుగా ప్రకటించింది. తనపై నమ్మకం ఉంచిన కాంగ్రెస్ అధిష్టానానికి నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎఐసిసి జనరల్ సెక్రటరీ కె.సి. వేణుగోపాల్ విడుదల చేసిన అధికారిక ప్రకటనలో వెల్లడించారు.రాజ్యసభకు 10 రాష్ట్రాల్లో ఖాళీ కానున్న 37 స్థానాల కోసం జరిగే ద్వైవార్షిక ఎన్నికలకు మార్చి 16న పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ విడుదలైంది. నామినేషన్ల దాఖలు చేయడానికి చివరి తేదీ మార్చి 5 కాగా, మార్చి 6న వాటి పరిశీలన జరుగుతుంది. అభ్యర్థులు మార్చి 9 వరకు తమ నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం ఉంది.

# యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేయాలి



## యువ మోర్చా నేత గోపీని అభినందించిన కీసర రాంబాబు

ప్రజా భూమి ప్రతినిధి – జగ్గయ్యపేట

బీజేపీ సీనియర్ నాయకులు కీసర రాంబాబు ని బీజేపీ యువ మోర్చా ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కీసర గోపి గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కీసరరాంబాబు గోపికి అభినందనలు తెలియజేసి, యువత రాజకీయాల్లో బాధ్యతతో ముందుకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధి మరియు బలోపేతం కోసం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ భేటీలో జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు యాపోగు రాజా , ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఏబీఎం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల సిబ్బంది పై దాడికి పాల్పడిన విద్యార్థిపై క్రమశిక్షణ చర్యలు




## డీఈవో సుబ్బారావు

ప్రజాభూమి ప్రతినిధి – మచిలీపట్నం

బాపులపాడు మండలం వీరవల్లి జడ్పీ హైస్కూల్లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటనపై అధికారులు విచారణ. డిఇఓ సుబ్బారావు ఆధ్వర్యంలో పూర్తి విచారణ చేపడుతున్న విద్యాశాఖ అధికారులు. వీరవల్లి జడ్పీ హైస్కూల్ కి చేరుకున్న డీఈవో సుబ్బారావు డిప్యూటీ ఎంఈఓ కొండా రవికుమార్. జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులపై విద్యార్థుల దాడికి గల కారణాలను డీఈఓ సుబ్బారావు ఆరా తీశారు. విరామ సమయంలో మరుగుదొడ్ల వద్ద సిగరెట్లు తాగుతున్న ముగ్గురు విద్యార్థులు. దీనిని గమనించిన ల్యాబ్ అసిస్టెంట్ రవీంద్ర. వారిని మందలించి, ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సదరు విద్యార్థులు రవీంద్రతో వాగ్వాదానికి దిగి, ఆయనపై దాడికి దిగారు. విచక్షణ రహితంగా దాడి చేశారు. దీనిని వారిస్తూ వీడియోలు తీస్తున్న రికార్డు అసిస్టెంట్ రవిపై కూడా దాడికి పాల్పడ్డారు. అదే రోజు ఉపాధ్యాయులు వీరవల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, విద్యార్థులను స్టేషన్ కు పిలిపించి వెంటనే పంపేసిన పోలీసులు. ఈ సందర్భంగా డీఈఓ సుబ్బారావు మాట్లాడుతూ సోషల్ మీడియాలో 10వ తరగతి విద్యార్థి నాన్ టీచింగ్ సిబ్బందిపై దాడి చేసే వీడియో వైరల్ అయింది. జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆదేశాల మేరకు వీరవల్లి జడ్పీ హైస్కూల్‌కు రావడం జరిగింది. ఇది దురదృష్టకరమైన ఘటన. విద్యార్థులు క్రమశిక్షణ లేకుండా విచక్షణ రాహితంగా తోటి అధ్యాపకులపై దాడికి పాల్పడటం చాలా ఘోరం అని అన్నారు. ఈనెల 10వ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్ దృష్టిలో ఉంచుకుని విద్యార్థి యొక్క భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని క్రమశిక్షణ చర్యలు చేపట్టనున్నాం అన్నారు. వీరవల్లి జడ్పీ హైస్కూల్లో క్రమశిక్షణ కొరవడి ఉంది, విద్యార్థులకు డిసిప్లిన్ క్రమశిక్షణ నేర్పించాలని ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు సూచిస్తూ, ఇలాంటి సంఘటనలు మరల పునరావతం కాకూడదని ఆదేశించడం జరిగిందన్నారు.

# ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను



ప్రజాభూమి ప్రతినిధి – జగ్గయ్యపేట

జగ్గయ్యపేట పట్టణం, కోదాడ రోడ్డు, మార్కెట్ యార్డు ఎదురుగా గౌరవరం గ్రామానికి చెందిన మెన్నెరాము నూతనంగా ఏర్పాటు చేసిన "దత్త సాయి ఎంటర్ప్రైజెస్" పెయింట్స్ షాపును గురువారం ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులుసామినేని ఉదయభాను లాంచ నంగా ప్రారంభించారు. షాపు యజమాని రాముకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామినేనికి వారు ఆత్మీయ సత్కారాన్ని చేశారు.

# వైభవంగా 'నవ్య బార్ అండ్ రెస్టారెంట్' ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని



ప్రజాభూమిప్రతినిధి – మచిలీపట్నం

స్థానిక జిల్లా పరిషత్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన "నవ్య బార్ అండ్ రెస్టారెంట్" గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని (వెంకట దుర్గా ప్రసాద్) ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కుంచె నాని మాట్లాడుతూ, మచిలీపట్నం నగర అభివృద్ధిలో భాగంగా వినోదం మరియు నాణ్యమైన ఆహార సేవలు అందించే ఇటువంటి సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యతతో కూడిన సేవలను అందిస్తూ, వ్యాపార రంగంలో నవ్య రెస్టారెంట్ రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

**నానిని కలిసిన అభిమానులు, అనుచరులు:**
కార్యక్రమానికి విచ్చేసిన కుంచె నానికి రెస్టారెంట్ నిర్వాహకులు మరియు స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం నిమగ్నమై ఉండే నాని, వ్యాపార సంస్థల ప్రోత్సాహక కార్యక్రమాల్లో పాల్గొనడం పై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగడం శుభపరిణామమని యజమాన్యం తెలిపింది. స్థానిక నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్తలు రెస్టారెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా షేక్ హిమవలి

## జకాత్ ఫౌండేషన్ అమెరికా వారి సహకారంతో పేదలకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – విజయవాడ



విజయవాడ రూరల్ జక్కంపూడి వైఎస్సార్ కాలనీలోని పేదలకు జకాత్ ఫౌండేషన్ అమెరికా సహకారంతో భారీ విలువ నిత్యవసరాల కిట్టు వైఎస్సార్ సీపీ 10వ సెగ్మెంట్ ఎంపీటీసీ షేక్ సైదాబి వలి భర్త, రాష్ట్ర ఫకీర్ ముస్లిం అధ్యక్షుడు హిమవలి గురువారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఒకొక్క కిట్టు భారీ విలువ చేసే నిత్యావసరాల కిట్టు 300ల మందికి వితరణగావించినట్లు తెలిపారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదల కుంటుబాల పట్ల దాతృత్వంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మానవనీయులు హిమవలికి ప్రజలు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు

# పారిశ్రామికవేత్తలు సత్వరమే యూనిట్లు స్థాపించాలి

## కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం

జిల్లాలో పరిశ్రమలకు ఎదురవుతున్న అడ్డంకులన్నీ తొలగిస్తామని పారిశ్రామికవేత్తలు సత్వరమే వారి యూనిట్లు స్థాపించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ పెనమలూరు మండలంలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల సమావేశం మందిరంలో పరిశ్రమల స్థాపన... సంబంధిత సమస్యలు అనే అంశంపై సంబంధిత అధికారులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లవల్లి, వీరపునేనిగూడెం పారిశ్రామిక వాడలలో పరిశ్రమలు నెలకొల్పుటకు పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు పారిశ్రామికవేత్తలు తమకు కేటాయించిన స్థలాలు లోతట్టుగా ఉన్నాయని వాటిని మెరక చేయుటకు మట్టి అవసరం ఉందని చెప్పారు. మట్టి దూర ప్రాంతం నుంచి తెచ్చుకోవడం వలన ఖర్చు అధికంగా ఉందని చెప్పారు. పారిశ్రామిక వాడలో సరైన భద్రత లేదని, వాచ్మెన్ సరిగా విధుల్లో ఉండటం లేదని, వీధి దీపాలు వెలగడం లేదని, తాము తెచ్చుకున్న సామాగ్రి చోరీకి గురవుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. రహదారేమో ఎత్తులో ఉందని మురుగునీటి వ్యవస్థ ఎలా ఏర్పాటు చేసుకోవాలో తెలియడం లేదన్నారు.దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ అధికారుల బృందం ఆ ప్రాంతాలను పరిశీలించి సమీపంలో ఎక్కడ నుంచి మట్టి తోలుకునేందుకు అవకాశం ఉందో చూసి పారిశ్రామికవేత్తలకు అనుమతించాలన్నారు. ప్రస్తుతం ఉన్న వాచ్మెన్ సరిగా విధుల్లో లేని కారణంగా అతనిని తొలగించి అతని స్థానంలో ఇంకొకరిని నియమించాలని, అతని విధులను పర్యవేక్షించాలని సూచించారు. అంతేకాకుండా వీధి దీపాలు కూడా వెలిగేలా చూడాలని స్పష్టం చేశారు. సామాగ్రి దొంగలించకపోకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలన్నారు.కొందరేమో తమకు కేటాయించిన స్థలము యూనిట్ నెలకొల్పుటకు సరిపోవటం లేదని, తాము కోరినంత స్థలము ఇవ్వలేదని, అందుకు బదులుగా వేరే స్థలం కేటాయించాలని కోరుతూ అవసరమైతే అదనంగా సొమ్ము చెల్లిస్తామని చెప్పడం జరిగింది . దీంతో కలెక్టర్ వెంటనే స్పందిస్తూ వారి అభ్యర్థనను ఒకసారి మరల పరిశీలించి ప్రస్తుతం ఉన్న స్థలాన్ని రద్దుచేసి దాని స్థానంలో వారు కోరినంత స్థలము ఇచ్చే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. మరి కొంతమంది పారిశ్రామికవేత్తలు వారు నెలకొల్పాలనుకున్న యూనిట్లకు సంబంధించి బ్యాంకు రుణాలు కోసం పదేపదే తిరగాల్సి వస్తుందని, రుణం మంజూరు చేయడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. దరఖాస్తులో ఉన్న లోటుపాట్లు ఒకేసారి చెప్పకుండా ఒక్కోసారి ఒక్కొక్క తప్పును చెబుతూ కాలయాపన చేస్తున్నారన్నారు.దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత పారిశ్రామికవేత్తల దరఖాస్తు వివరాలను స్వయంగా రాసుకుని సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడుతామని చెప్పారు. అంతేకాకుండా ఈ నెల13వ తేదీన బ్యాంక్ అధికారుల సమావేశం నిర్వహిస్తున్నామని, బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వ్యాపారవేత్తల వివరాలను గూగుల్ స్ప్రెడ్షీట్లో సేకరించి ముందుగానే బ్యాంకులకు పంపడం జరుగుతుందన్నారు. సమావేశం రోజున రుణాల గురించి విచారిస్తామన్నారు. కొందరు పారిశ్రామికవేత్తలు డాక్యుమెంట్ల ప్రకారం తమకు కేటాయించిన స్థల విస్తీర్ణం వాస్తవంగా భూమిపైన లేదని సరిహద్దుల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సర్వేయర్‌ను అక్కడికి పంపించి కొలతలు కొలిచి సరి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జడ్ఎం బాబ్జి, డిఐసి జిఎం వెంకటరావు, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి, ప్రత్యేక అధికారులు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, డి సి ఓ చంద్రశేఖరు, ఆర్డీవో ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాసరావు, డి ఎల్ డి వో లు సునీత శర్మ, రాజేష్ గనుల శాఖ ఏజీ కొండారెడ్డి పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ నేత తన్నీరు నాగేశ్వరరావు



ప్రజాభూమి ప్రతినిధి – జగ్గయ్యపేట

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు గురువారం పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం, జగ్గయ్యపేట మండలం, పోచంపల్లి గ్రామానికి చెందిన తేళ్ళూరి శ్రీనివాస్ రెడ్డి మంగమ్మల కుమారుడు శివారెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆశీర్వదించారు. తిరువూరు నియోజకవర్గ గంపలగూడెం మండలం ఊటుకూరు గ్రామంలో వత్సవాయి మండలం కాకరవాయికి చెందిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు ధనలక్ష్మిల కుమారుడు జగదీష్ వివాహ వేడుకకు హాజరైన తన్నీరు నాగేశ్వరరావు నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుప్తా శంకరరావు రామకృష్ణ నంబూరి రవి ,ఆలపాటి ఉమా,వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, నేర్ల గోపాలకృష్ణ నేర్ల శ్రీనివాసరావు, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బూతుకూరి కొండారెడ్డి, ముండ్లపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు నారాల మధుసూదన్ రెడ్డి, మండల దివ్యాంగులు విభాగ అధ్యక్షులు మున్నేం బాలకృష్ణారెడ్డి, మండల కార్యదర్శి మన్నేం శ్రీనివాస్ రెడ్డి, పల్లె బోయిన ఉమా రావు యాదవ్, బరిగెల వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# రిక్షాపై కూరగాయలు మోస్తూ జీవన యాత్ర సాగిస్తున్న వృద్ధుడు

- ఏడుపదుల వయసులో ఆగని ఆకలి పోరాటం



ప్రజాభూమి ప్రతినిధి – మచిలీపట్నం

మన నగర రహదారులపై ప్రతిరోజూ అనేక దృశ్యాలు కనిపిస్తాయి. కానీ గురువారం కనిపించిన ఒక దృశ్యం మన హృదయాన్ని కదిలిస్తుంది. ఏడుపదుల వయసులో కూడా అలసటను లెక్కచేయకుండా, కూరగాయల బస్తాలు రిక్షాపై ఎక్కించుకుని తన కుటుంబం కోసం జీవన పోరాటాన్ని కొనసాగిస్తున్న ఓ దృశ్యం కెమెరాకు చిక్కింది. ఇతడు కేవలం కూరగాయలు అమ్ముకునే వ్యక్తి కాదు, ఎవరి ముందు చెయ్యి చాచకుండా ఆత్మగౌరవానికి ప్రతీక. చేతులు వణుకుతున్నా, కాళ్లు నెమ్మదిగా కదులుతున్నా, కుటుంబాన్ని పోషించాలనే భారంతో ప్రతిరోజు కష్టాన్ని నమ్ముకుని ఆకలి పోరాటాన్ని సాగుతున్నాడు. వృద్ధుని మౌనం కష్టానికి చిహ్నం పని చిన్నదే కావచ్చు కానీ, ఆయన బాధ్యత పెద్దది. సంకల్పం గొప్పది" ఇలాంటి వృద్ధులను గౌరవించాలి ఆయనకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలి ఏడుపదుల వయసులో కూడా పిల్లలకు భారం కాకుండా శ్రమను నమ్ముకుని శ్రమపైనే జీవిస్తున్న ఇలాంటి వృద్ధులకు హ్యాట్సాఫ్. అధికారులు జీవన ఆధారం లేని వృద్ధులకు. ప్రోత్సాహలు అందించాలి.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం : మండల విద్యాశాఖ అధికారి చిట్టిబాబు



ప్రజాభూమి ప్రతినిధి – జగ్గయ్యపేట

పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం అయినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎల్ చిట్టిబాబు తెలిపారు. ఈనెల 16వ తారీకు నుండి జరగబోవు 10వ తరగతి పరీక్షలకు మండలంలో 10 సెంటర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ సంవత్సరం ప్రభుత్వం వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 100 రోజుల ప్రణాళిక ముందుగానే సిద్ధం చేసి విద్యార్థులు అందరూ పాస్ అయ్యే విధంగా ఉపాధ్యాయులకు తగిన శిక్షణ ఇచ్చి సమాయత్తం చేయడమైనది. ఈ సంవత్సరం పదవ తరగతిలో జిల్లా లోనే అందరికంటే జగ్గయ్యపేట మండలం ముందు ఉంటుందని భావిస్తున్నామన్నారు .మొత్తం ప్రభుత్వ పాఠశాలలో 771 మంది విద్యార్థులు హాజరు కాబోతున్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో కూడా993 విద్యార్థులు హాజరు కాబోతున్నారు పై సెంటర్లలో ఇప్పటికే చీఫ్ సూపర్డెంట్ మరియు డిపార్ట్మెంట్ ఆఫీసర్లను నియమించ డం జరిగిందన్నారు. అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ముందు జాగ్రత్తగా గౌరవ డిఇఓ చంద్రకళ మేడం ఆదేశాల ప్రకారం అన్ని సిద్ధం చేయడం జరిగిందన్నారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాల గౌరవరం లో జరుగుతున్న మధ్యాహ్న భోజనం పథకం అమలు జరుగుతున్న తీరును ఎంఈఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సరళ కొండాచారి, రాంబాబు, శంకర్రావు సిఆర్పి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు .

# పారిశ్రామికవేత్తలు సత్వరమే వారి యూనిట్లు స్థాపించాలి : కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి – మచిలీపట్నం

జిల్లాలో పరిశ్రమలకు ఎదురవుతున్న అడ్డంకులన్నీ తొలగిస్తామని పారిశ్రామికవేత్తలు సత్వరమే వారి యూనిట్లు స్థాపించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ పెనమలూరు మండలంలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల సమావేశం మందిరంలో పరిశ్రమల స్థాపన... సంబంధిత సమస్యలు అనే అంశంపై సంబంధిత అధికారులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లవల్లి, వీరపునేనిగూడెం పారిశ్రామిక వాడలలో పరిశ్రమలు నెలకొల్పుటకు పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు పారిశ్రామికవేత్తలు తమకు కేటాయించిన స్థలాలు లోతట్టుగా ఉన్నాయని వాటిని మెరక చేయుటకు మట్టి అవసరం ఉందని చెప్పారు. మట్టి దూర ప్రాంతం నుంచి తెచ్చుకోవడం వలన ఖర్చు అధికంగా ఉందని చెప్పారు. పారిశ్రామిక వాడలో సరైన భద్రత లేదని, వాచ్మెన్ సరిగా విధుల్లో ఉండటం లేదని, వీధి దీపాలు వెలగడం లేదని, తాము తెచ్చుకున్న సామాగ్రి చోరీకి గురవుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. రహదారేమో ఎత్తులో ఉందని మురుగునీటి వ్యవస్థ ఎలా ఏర్పాటు చేసుకోవాలో తెలియడం లేదన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ అధికారుల బృందం ఆ ప్రాంతాలను పరిశీలించి సమీపంలో ఎక్కడ నుంచి మట్టి తోలుకునేందుకు అవకాశం ఉందో చూసి పారిశ్రామికవేత్తలకు అనుమతించాలన్నారు. ప్రస్తుతం ఉన్న వాచ్మెన్ సరిగా విధుల్లో లేని కారణంగా అతనిని తొలగించి అతని స్థానంలో ఇంకొకరిని నియమించాలని, అతని విధులను పర్యవేక్షించాలని సూచించారు. అంతేకాకుండా వీధి దీపాలు కూడా వెలిగేలా చూడాలని స్పష్టం చేశారు. సామాగ్రి దొంగలించకపోకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలన్నారు. కొందరేమో తమకు కేటాయించిన స్థలము యూనిట్ నెలకొల్పుటకు సరిపోవటం లేదని, తాము కోరినంత స్థలము ఇవ్వలేదని, అందుకు బదులుగా వేరే స్థలం కేటాయించాలని కోరుతూ అవసరమైతే అదనంగా సొమ్ము చెల్లిస్తామని చెప్పడం జరిగింది. దీంతో కలెక్టర్ వెంటనే స్పందిస్తూ వారి అభ్యర్థనను ఒకసారి మరల పరిశీలించి ప్రస్తుతం ఉన్న స్థలాన్ని రద్దుచేసి దాని స్థానంలో వారు కోరినంత స్థలము ఇచ్చే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. మరి కొంతమంది పారిశ్రామికవేత్తలు వారు నెలకొల్పాలనుకున్న యూనిట్లకు సంబంధించి బ్యాంకు రుణాలు కోసం పదేపదే తిరగాల్సి వస్తుందని, రుణం మంజూరు చేయడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. దరఖాస్తులో ఉన్న లోటుపాట్లు ఒకేసారి చెప్పకుండా ఒక్కోసారి ఒక్కొక్క తప్పును చెబుతూ కాలయాపన చేస్తున్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత పారిశ్రామికవేత్తల దరఖాస్తు వివరాలను స్వయంగా రాసుకుని సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడుతామని చెప్పారు. అంతేకాకుండా ఈ నెల13 వ తేదీన బ్యాంక్ అధికారుల సమావేశం నిర్వహిస్తున్నామని, బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వ్యాపారవేత్తల వివరాలను గూగుల్ స్ప్రెడ్షీట్లో సేకరించి ముందుగానే బ్యాంకులకు పంపడం జరుగుతుందన్నారు. కొందరు పారిశ్రామికవేత్తలు డాక్యుమెంట్ల ప్రకారం తమకు కేటాయించిన స్థల విస్తీర్ణం వాస్తవంగా భూమిపైన లేదని సరిహద్దుల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సర్వేయర్‌ను అక్కడికి పంపించి కొలతలు కొలిచి సరిచేయాలని సూచించారు. ఏపీఐఐసీ జడ్ఎం బాబ్జి, డిఐసి జిఎం వెంకటరావు, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి, ప్రత్యేక అధికారులు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, డి సి ఓ చంద్రశేఖరు, ఆర్డీవో ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాసరావు, డి ఎల్ డి వో లు సునీత శర్మ, రాజేష్ గనుల శాఖ ఏజీ కొండారెడ్డి పలువు రు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి రూ. 1.25 కోట్ల నిధులు మంజూరు

- మంత్రి కందుల దుర్గేష్ చొరవతో సమిస్రగుడెం లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి నిధులు మంజూరు
- గోదావరి పుష్కరాలు - 2027 నేపథ్యంలో పరిపాలన అనుమతులు జారీ చేసిన దేవాదాయ శాఖ
- పుష్కరాలకు ముందే పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి దుర్గేష్ ఆదేశం

**ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు**

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో నిడదవోలు నియోజకవర్ నిడద వోలు రూరల్ మండలంలోని సమిశ్రగూడెం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి మార్గం సుగమమైంది. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఉమ్మడి ప్రయోజన నిధి('కామన్ గుడ్స్ ఫండ్') క్రింద ఈ దేవాలయ పునర్నిర్మాణం కోసం రూ. 1.25 కోట్ల నిధులను మంజూరు చేస్తూ దేవాదాయ శాఖ పరిపాలన అనుమతులు జారీ చేసింది.



**పుష్కర యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు**

రాబోయే గోదావరి పుష్కరాల సమయంలో దేశవ్యాప్తంగా భక్తులు రాజమహేంద్రవరం మరియు పరిసర ప్రాంతాల్లోని పవిత్ర గోదావరి తీరానికి తరలివచ్చే అవకాశం ఉంది. భక్తులు స్నానం ఆచరించిన అనంతరం నదీ తీరంలోని పురాతన దేవాలయాలను దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, దేవాలయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక సర్వే నిర్వహించింది. ఈ సర్వే నివేదికల ఆధారంగా, అత్యంత ప్రాధాన్యత కలిగిన సమిశ్రగూడెం ఆలయ పునరుద్ధరణ మరియు ఫేస్‌లిఫ్ట్ పనుల కోసం మంత్రి కందుల దుర్గేష్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి త్వరితగతిన నిధులు మంజూరు చేయించారు.

**సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశం**

నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ ప్రజలు మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. "పుష్కరాల నాటికి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచేలా ఆలయ రూపురేఖలు మార్చడమే మా లక్ష్యం. నిర్మాణ పనులను పుష్కరాల కంటే 4-5 నెలల ముందే పూర్తి చేసేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి" అని ఆదేశించారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆదేశాల మేరకు గురువారం నాడు స్థానిక పవర్‌పేటలో ఉన్న శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్థానిక ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు హాజరై వైద్య సేవలు పొందారు. వైద్యులు రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులపై అవసరమైన సూచనలు జాగ్రత్తలు తెలియజేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మొదల గ్రామానికి సోలార్ వెలుగులు



**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు**

వేలేరుపాడు మండలం కోయిదా పంచాయితీ పరిధిలోని మారుమూల కొండ గ్రామంలో పీఎం జన్మన్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకంలో భాగంగా మండలంలోని మొదల గ్రామంలో ఫైవ్ కె వి ఆఫ్ గ్రిడ్ ఏర్పాటు చేసి గ్రామానికి ఏపీ ఈ పిడిసిఎల్ వారు విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ పథకాన్ని పరిశీలించడానికి న్యూఢిల్లీ నుంచి పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ తరపున సైంటిస్ట్ పీవీ తరుణ్ సాకేత్ గురువారం ప్లాంటును పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి విద్యుత్ సౌకర్యం ఏ విధంగా అందుతుంది అని అడగడం జరిగింది. దీనికి గ్రామస్తులు విద్యుత్ సౌకర్యం మంచిగా కల్పించారని సంతృప్తి వ్యక్తం చేయటం తో పాటు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్, జీలుగుమిల్లి ఆపరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కట్ట రమేష్, జేఈ కన్నబాబు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## "కోట " విశాల సహకార సంఘం కార్యదర్శిగా రామ్మోహన్ నియమకం



**ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట**

కామవరపుకోట విశాల సహకార సంఘ లో అనేక అవకతవకలు జరిగి నేపథ్యంలో ప్రస్తుతం సెక్రెటరీ కొనసాగుతున్న గంగాధరం తీసివేసి ఆ స్థానంలో బ్రాంచ్ మేనేజర్ ఇన్చార్జి సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన టీ. రామ్మోహన్ రావు. కామవరపు కోట విశాల సహకార సంఘంలో జరిగిన అనేక అవకతలపైన జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేసిన అనంతరం ప్రస్తుతం నిధులు నిర్వహిస్తున్న గంగాధరను తప్పించి టి రామ్మోహన్ రావు నియమించారు. ఆయన నేడు సహకార సంఘం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రియదుదారుడు ధర్మారావు సమక్షంలో, ప్రత్యేక కార్యదర్శి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. దీనిపైన నిరంతరం దర్యాప్తు కొనసాగుతుందని ప్రత్యేక కార్యదర్శి చెప్పారు. బాధ్యులు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిఫార్సు చేశామని అన్నారు. అవకతవకలకు పాల్పడిన వారిని ఏ ఒక్కరిని కూడా చట్టం క్షమించదని ఆయన అన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



పాలకొల్లులోని జీవీఎస్ ఆర్ ఎం స్కూల్, ఏపీ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్, కొత్తపేట స్కూల్ విద్యార్థులు,వారి తల్లిదండ్రుల కోసం గురువారం ప్రత్యేక ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిం చారు. శిబిరాన్ని ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో, భీమవరం రాధాకృష్ణ నేత్రాలయం సహకారంతో ఏర్పాటు చేశారు. హెచ్ ఎం లు రాయపూడి భవానీ ప్రసాద్, కడలి వెంకటేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ అరుణ పాల్గొన్నారు. మానవతా సేవా సంస్థ అధ్యక్షులు బొక్కా రమాకాంత్, గొర్రెల నాగబాబు హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను భీమవరం రాధాకృష్ణ నేత్రాలయం తరపున కలిదిండి శ్రీహరి రాజు, డాక్టర్ మడకం అరుణ, సిబ్బంది ప్రశాంతి వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు అందించారు.

## ఏలూరులో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**



జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కుటుంబానికి రక్షణ కవచంలాంటిదని ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. గురువారం ఏలూరులో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న క్రియాశీలక సభ్యత్వ నమోదు శిబిరాలను ఆయన సందర్శించి యువతకు సభ్యత్వాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో ఏలూరు జనసైనికులు ముందుంటున్నారని చెప్పారు. సభ్యత్వ నమోదు విధానం, జాగ్రత్తలు మరియు సభ్యత్వం ద్వారా కార్యకర్తలకు కలిగే ప్రయోజనాలపై వివరంగా అవగాహన కల్పించారు. పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు యువతతో పాటు మహిళలను కూడా ఎక్కువగా ఉద్యమీలుగా సభ్యత్వంలో చేర్పుతున్నామని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించబడుతుందని పేర్కొన్నారు. ఇంకా ఐదు రోజుల్లో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగియనున్నందున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. జనసేన పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా భావించి అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్ సహా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**



కామవరపుకోట మండలం తడికలపూడి శివారు రత్నగిరి నగర్ గ్రామంలో శ్రీ రత్న తులసి దేవి అమ్మవారి ఆలయ సన్నిధి నందు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు డివైన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు ఏలూరు శంకర్ నేత్రాలయ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరంను మానవత అధ్యక్షులు పావులూరు గాంధీ ప్రారంభించారు. మెడికల్ కౌంటర్ను బొప్పన సుబ్బారావు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డివైన్ హాస్పిటల్ డాక్టర్: నవీన్ మరియు డాక్టర్: తేజ సత్య కృష్ణ 102 మంది పేషంట్లను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. శంకర్ నేత్రాలయ వైద్య బృందం వారు కంటి పరీక్ష తక్కువ ఉన్న 81 మంది పేషెంట్లను పరీక్షించి వారికి అవసరమైన ఐ డ్రాప్స్ , మెడిసిన్స్ అందించారు. కొంతమందిని కళ్ళజోళ్ళకు సిఫార్సు చేసినారు . ఈ యొక్క కార్యక్రమంలో మానవత సంస్థ చైర్మన్ గంగాధర్ ప్రసాద్ ,వైస్ చైర్మన్ గారపాటి వివిసత్యనారాయణ, మానవత డైరెక్టర్ కోల శ్రీనివాస్ ,మానవత గ్రామ కన్వీనర్ గంట వరప్రసాద్, జాదం నరేష్, ట్రెజరర్ ముళ్ళపూడి బాబి , మోటేపల్లి శ్రీను రత్నగిరినగర్ నగర్ ఆలయ కమిటీ సభ్యులు నల్లూరి భూషణం ఆలయ కార్యవర్గ సభ్యులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్త పండు వారి గూడెంలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం

**ఆర్ ఎస్ ఎస్ వేదుల జనార్ధన్**

**ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**



కొత్త పండు వారి గూడెం నందు గిరిజనుల చే శ్రీశ్రీశ్రీ సమ్మక్క, సారలమ్మ, అంకాలమ్మ మరియు కనకదుర్గమ్మ తల్లి విగ్రహాలు మరియు గుడి ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా నేడు దేవుడమ్మ మూక మామిడి స్వామి వారి ఆధ్వర్యంలో గణపతి హోమండ గ్రామోత్సవాలు నిర్వహించినట్లు ఆర్ఎస్ఎస్ వేద జనార్దన్ చెప్పారు. ఈ హోమం గిరిజన అర్చక పండితులు పూర్ణయ్య, భరతయ్య, పవన య్యల చే... హోమాలు పూజలు జరిగినాయి. ఈ హోమ నందు ఊక సూర్యచంద్రరావు దంపతులు, ఊక దుర్గారావు దంపతులు, తెల్లం వెంకన్న బాబు దంపతులు, పండు రాజేంద్ర బాబు దంపతులు.. ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. నేడు జరిగిన ఈ కార్యక్రమంలో విశేషంగా గిరిజనులు పాల్గొన్నారు. రేపు ఉదయం 11 గంటలకు... దేవతలు యొక్క విగ్రహ ప్రతిష్టల మహోత్సవం జరుగును... యావన్మంది భక్తులు విచ్చేయాలని కోరుచున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదర స్వీకరించి, అన్న సమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## రాష్ట్రస్థాయి జర్నలిస్టుల సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై ప్రశంసలు


**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**



విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ "చలో విజయవాడ" కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పనితీరుపై రాష్ట్రస్థాయి జర్నలిస్టు సంఘాల నాయకులు ప్రశంసలు కురిపించారు. సభ వేదికపై రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన జర్నలిస్టుల సమక్షంలో ఎమ్మెల్యే చేపడుతున్న కార్యక్రమాలను వారు ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు. ముఖ్యంగా జీలుగుమిల్లి ప్రాంతంలో విలేకరులకు ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే చూపుతున్న చొరవను ప్రశంసిస్తూ, జర్నలిస్టుల సంక్షేమంపై ఆయనకు ఉన్న గౌరవం, కట్టుబాటు స్పష్టంగా కనిపిస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తర్వాత జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వారి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇళ్ల స్థలాల పంపిణీ పనిని ముమ్మరం చేస్తున్న నాయకుడిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును జర్నలిస్టు సంఘాల నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న జర్నలిస్టులు మరియు సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేపడుతున్న కార్యక్రమాలకు హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

## 5వ రోజు పూర్తి చేసుకున్న గడపగడపకు సిపిఐ కార్యక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు**



సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా చేపట్టిన గడపగడపకు సిపిఐ కార్యక్రమం గురువారంకు ఐదు రోజులు పూర్తి చేసుకుంది. మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన అనేక పోరాటాలు గురించి భవిష్యత్ రోజుల్లో చేయబోయే కార్యక్రమాలు తెలియజేస్తూ గడపగడపకు సిపిఐ కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ఇప్పలగుంపు ఉదయ నగర్ గ్రామాలలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్, సీనియర్ నాయకులు సన్నేపల్లి సాయిబాబులతో కలిసి స్థానిక సిపిఐ బృందం పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పెద్దవాగు ప్రాజెక్ట్ తెగిపోవడం వలన వారు తీవ్రంగా నష్టపోయామని అలాగే ఇప్పుడు కూడా సకాలంలో పంటలకు నీరు అందక నష్టపోతున్నామని తెలియజేశారు. ప్రభుత్వానికి స్థానిక రైతులు పడుతున్న ఇబ్బందులను పదేపదే తెలియచేసిన పట్టించుకోకపోవడం సరైన చర్య కాదన్నారు.

పెద్దవాగు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ మరమత్తులు వెంటనే చేపట్టకపోతే పోరాటాలు ఎదుర్కోక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని వెంటనే నెరవేర్చాలని, పోల వరం ప్రాజెక్టు వలన నష్టపోతున్న ప్రతి కుటుంబానికి పునరావాసం కల్పించడం నష్టపరిహారం అందించటం త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బాడిశ రాము, శాఖ కార్యదర్శి బంధం పెద్ద నాగేశ్వరావు, నాయ కులు బంధం అర్జున్, మడివి కామయ్య, బంధం నాగేశ్వరావు, మడకం విజయ్ కుమార్, సోయం శ్రీను, మెడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## వైద్య ఆరోగ్యశాఖలో సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి -శ్రీరాములు దొర



**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు**

షెడ్యూల్ ప్రాంత వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. షెడ్యూల్ ప్రాంతంలో ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సున్నం శ్రీరాముల దొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆరు ఐటిడిఏ లలో స్పెషల్ జీవో ద్వారా రెగ్యులర్ చేసి ఆదుకోవాలని ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 100% గ్రాస్ శాలరీ వర్తింప చేయాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఐటీడీఏ లోను న్యాయపోరాటానికి సిద్ధమవుతావని హెచ్చరించారు. ఉద్యోగులకు అదనపు పని భారం తగ్గించి కేవలం ఆరోగ్య సేవల వరకే పరిమితం చేయాలని కోరారు. ఈ విధమైన వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవోకి అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఫార్మాసిస్టులు, హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, సచివాలయం ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ జయంతి



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

మండల కేంద్రమైన తాళ్లపూడి లో వేంచేసి ఉన్న శ్రీ రాజ్య లక్ష్మీ అమ్మ వారి ఆలయం లో శ్రీ లక్ష్మీ జయంతి సందర్భన్గా మదన గోపాల స్వామి ఆలయ ప్రాంగణం లో గురువారం శ్రీ అష్ట లక్ష్మీ యాగ మహోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి నారాయణుల కల్యాణ మహోత్సవం, 108 తామర పూల తో హోమం, సుహాసిని లతో కుంకుమ పూజ నిర్వహించారు. అర్చకులు గోవర్ధనం మదన్ అద్వర్యం లో పెద్దిన్టీ శ్యామ్ సుందర్ శ్రీనివాసాచార్యుల బ్రహ్మత్వంలో పెదపూడి సాయి సూర్యనారాయణాచార్యులు పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు అన్నతరం అన్న ప్రసాద్ వితరణ జరిగింది.

## పెద్దేవం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన పంచాయతీ బోర్డు సభ్యులు



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తాళ్లపూడి మండల పెద్దేవం గ్రామ పంచాయతీ లో బోర్డు సమావేశం సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ తోట రామకృష్ణ మాట్లాడుతూ వైకాపా విజయం సాధించి 5 సంవత్సరములు దిగ్విజయంగా పరిపాలన పూర్తి చేసుకున్నామని, పార్టీలకి లకు , మతాలకు అతీతంగా అందరికీ సేవలు అందించడమే కాకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపె అందుకు పూర్తిగా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మైలవరపు రామకృష్ణ, యండపల్లి లక్ష్మణ్,కొయ్య శ్రీను, తిగిరిపల్లి సంపత్ కుమారి, పెదవేగి వీరమణి,మరియు పంచాయతీ సెక్రెటరీ కామేశ్వరి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

## ఈ నెల 13 నుండి 24 వరకూ కాకినాడలో డ్వాక్రా ఎగ్జిబిషన్



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో ఆయన డిఆర్డిఏ, ఐసిడిఎస్, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యేడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వేగవంతమైన కార్యాచరణ- మహిళలు, పిల్లలు అందరికీ హక్కులు, సమానత్వం, సాధికారిత నినాదంతో ప్రపంచమంతటా జరుగనున్నాయని తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన లక్ష్యంతో లక్షమంది మహిళలను ఎన్టర్ ప్రెన్యూర్ లుగా రూపొందారని, ఇందులో సుమారు 4 వేల మంది కాకినాడ జిల్లాలో ఉన్నారన్నారు. స్ఫూర్తిదాయకమైన వీరందరి విజయాలను రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ స్థాయిలో నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకలలో అభినందించడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే మహిళ విద్యా, ఆరోగ్యం, రక్షణ, సాధికారత వంటి ప్రమాణిక అభివృద్ధి సూచికలలో సాధించిన ప్రగతిని కూడా ఈ కార్యక్రమాల ద్వారా అందరికీ వివరించాలన్నారు. ఎంఎస్ఎంఈ యూనిట్లు, స్టార్టప్‌లతో పురోగమిస్తున్న మహిళలు, క్రీడలు, కళలలో రాణించిన మహిళలు, శక్తి యాప్ లబ్దిదారులు ఈ కార్యక్రమాలలో పాల్గొనేట్లు చూడాలని తెలిపారు. 8వ తేదీ ఉదయం 11-30 గంటలకు రాష్ట్ర స్థాయిలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సమయంలోనే, జిల్లా, నియోజక వర్గ స్థాయి వేడుకలను ఏక కాలంలో నిర్వహించాలని, ముఖ్యమంత్రి సందేశాన్ని ఈ వేడుకలలో లైవ్ ప్రసారం ద్వారా అందరూ తిలకించే ఏర్పటు చేయాలని ఆదేశించారు. వేడుకలలో వివిధ రంగాలలో విజయపథంలో పయనిస్తున్న మహిళలు, క్రీడలలో విశేష ప్రతిభ చూపిన మహిళలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న మహిళా సంక్షేమ కార్యక్రమాల లబ్ది పొందుతున్న మహిళల అనుభవాలను మిగిలిన వారికి స్ఫూర్తి నిచ్చేలా అందరితో పంచుకోవాలన్నారు. వేడుకలలో ఎస్ హెచ్ జి బ్రాండ్, లోగో స్వయం ఆవిష్కరణ, గ్రూపులకు బ్యాంకు రుణాల లింకేజి చెక్కుల పంపిణీ, రాబోయే సంవత్సర కాలంలో జిల్లాలో మహిళాభ్యుదయానికి నిర్ధేశించుకున్న లక్ష్యాల ప్రకటన వంటి అంశాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయి వేడుకలో పాల్గొనేందుకు జిల్లా నుండి వెళుతున్న మహిళా పారిశ్రామిక వ్యాపారవేతలకు ప్రత్యేక బస్సు రవాణా, ఆహారం, ఎస్కార్ట్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ నెల 13 నుండి 24 వరకూ కాకినాడలో డ్వాక్రా ఎగ్జిబిషన్ - జిల్లా కేంద్రం కాకినాడలో ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణ మైదానంలో మార్చి 13 నుండి 24వ తేదీ వరకూ 120 స్టాళ్లతో స్వయంసహాయ బృందాల ఉత్పత్తులతో భారీ డ్వాక్రా ఎగ్జిబిషన్ నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్ కోర్టు హాలులో నిర్వహించిన సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఇందులో 50 స్టాళ్లను రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందిన డ్వాక్రా సంఘాలకు కేటాయించాలని ఆయన సూచించారు. ఎగ్జిబిషన్ ఏర్పాటులో పాల్గొనే మహిళా బృందాలకు తగిన భోజన, వసతి సదుపాయాలను కల్పించాలని డిఆర్డిడిఏ పిడికి సూచించారు. ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసే స్థలంలో బుష్ క్లియరెన్స్, గ్రౌండ్ లెవెలింగ్, త్రాగునీరు, పారిశుద్యం, మరుగుదొడ్లు, ప్రచార హోర్డింగులు తదితర ఏర్పాట్లను చేపట్టాలని మున్సిపల్ కమీషన్, కాకినాడను ఆదేశించారు. పోలీస్ శాఖ ద్వారా ఎగ్జిబిషన్ వద్ద శాంతి,భద్రతల పర్యవేక్షణ, అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మెడికల్ కాంప్, ఫస్ట్ ఎయిడ్, విద్యుత్ శాఖ ద్వారా అంతరాయంలేని కరెంటు సరఫరా అంశాలను చేపట్టాలన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు నిదుల సమీకరణ, సిఎస్ఆర్ స్పాన్సారింగ్ అంశాలను ముఖ్యప్రణాళికాధికారి, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ లు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిడి సిహెచ్.లక్ష్మి, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, సిపిఓ పి.త్రినాథ్, ఎల్డిఏ సుబ్రమణ్యం, డ్వామా పిడి పి.వెంకట లక్ష్మి, కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, పెద్దాపురం ఆర్డిఓ ఎన్.శ్రీధర్, కాకినాడ ఎడిసి సుధాకర్, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యూ.ఎస్.ఎఫ్ సర్వే సక్రమంగా పూర్తి చేయండి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ప్రభుత్వం అప్పగించిన సర్వేను వి.ఆర్.ఓ లంతా సక్రమంగా పూర్తి చేయాలని మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులకు తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మీ లావణ్య విఆర్వోలను ఆదేశించారు. ఈ మేరకు సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యు.ఎస్.ఎఫ్ సర్వే పై అనుమానాలు నివృత్తి చేస్తూనే, నిత్యం చేసే రెవెన్యూ విధులు పట్ల నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. ఈ సమావేశం లో ఆర్ ఐ రామకృష్ణ, పలు గ్రామాల వి.ఆర్.ఓ లు పాల్గొన్నారు.

## రావులపాడు గ్రామంలో మురుగు కాలువ శుభ్రపరిచిన అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం మండలం రావులపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాంతంలో మురుగునీరు రోడ్డుపైకి వస్తోందని గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం జేసీబీ సహాయంతో మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి కాలువను శుభ్రపరిచారు. దీంతో కాలువలో నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపీడీఓలు వీరేష్, అమరనాథ్, పంచాయతీ కార్యదర్శి వీరమాత పాల్గొన్నారు. గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.

## రోటరీ జిల్లా గవర్నర్ సైకిల్ యాత్ర



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

రోటరీ జిల్లా గవర్నర్ పోలియో ఫండ్ రైసింగ్ కార్యక్రమంలో భాగంగా సైకిల్ పై యాత్ర చేసుకుంటూ పాలకొల్లురోటరీ జిల్లా గవర్నర్ పోలియో చేరుకున్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పోలియో మహమ్మారిని ప్రపంచం నుండి పారదోలడానికి రోటరీ సేవా సంస్థ అనేక కోట్ల రూపాయలను ప్రతి సంవత్సరము ఖర్చు పెడుతుంది చివరి స్థాయిలో ఉన్న పోలియోను పూర్తిగా నిర్మూలించడమే రోటరీ లక్ష్యం ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులందరినీ భాగస్వామ్యులు చేయాలని అటువంటి సదుద్దేశంతో ఈ సైకిల్ యాత్రను శ్రీకాకుళం నుండి ఇచ్ఛాపురం వరకు చేయ సంకల్పించి ఇప్పటివరకు 750 కిలోమీటర్లు పైబడి సైకిల్ యాత్ర చేయడం జరిగింది. సైకిల్ యాత్రలో కాకినాడ రోటరీ క్లబ్ సభ్యులు మల్లికార్జున్,భాస్కర్ రెడ్డి, బాబి,ఉన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ రావూరి అప్పారావు డిస్ట్రిక్ట్ పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ డాక్టర్ ముచ్చర్ల సంజయ్ మరియు రోటరీ క్లబ్ పాలకొల్లు , రోటరీ గోదావరి పాలకొల్లు, రోటరీ క్లబ్ సన్ రైజ్ ప్రెసిడెంట్, సెక్రటరీ తో పాటు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈరోజు సైకిల్ యాత్ర తణుకు నిడదవోలు మీదుగా రాజమండ్రి చేరుకుంటుంది.

## కూనవరం స్ట్రెయిట్ కట్ పునరుద్ధరించాలి

### శాశ్వత పరిష్కారం అవసరమన్న ఎమ్మెల్యేలు సుబ్బరాజ ఆనందరావు



ప్రజాభూమి ప్రతినిధి -ఉప్పలగుప్తం

అమలాపురం ముమ్మిడివరం నియోజకవర్గంల పరిధిలోని కూనవరం మొగ( స్టైట్ కట్ ) పునరుద్ధరించాలని ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు గురువారం అసెంబ్లీలోకోరారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఇచ్చిన అవకాశం మేరకుఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి ఏటా జిల్లా కలెక్టర్ తో చర్చించి మొగను పునరుద్ధరిస్తున్నామని, అయితే మరల ఇది మూసుకు పోతుందని దీనికి శాశ్వత పరిష్కారంలో భాగంగా ఇరువైపులా రివీట్ మెంట్ అవసరమనిదాట్ల ప్రతిపాదించారు. మత్స్యకారులు తమ జీవన ఉపాధి అయిన చేపల వేటనుకోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొగ మూసుకు పోవడం వల్ల పత్ర లోకి నీరు రావడంలేదని, దీనికి తోడు కొంతమంది పత్ర భూములు అక్రమ ఆక్వా చెరువులను సాగు చేస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. ముమ్మిడివరం అమలాపురం పరిధిలో ఉన్న ఈ అక్రమ ఆక్వా చెరువులను ధ్వంసం చేయాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఇప్పటికే మత్స్యకారులు మొగ విషయమై నిరసన వ్యక్తం చేసిన విషయం కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే దాట్ల వివరించారు.

## అంగన్వాడీ కేంద్రాలపై అధికారుల తనిఖీలు



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి బస్టాండ్ సమీపంలోని మెయిన్ స్కూల్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని డీఎల్డీఓ వెంకటరత్నం, ఇన్‌చార్జ్ ఎంపీడీవో షేక్ అబ్దుల్ సలాం గురువారం తనిఖీ చేసి చిన్నారుల హాజరు పట్టీలను పరిశీలించి, వారి బరువు, ఎత్తు కొలతలను నమోదు చేసే విధానాన్ని సమీక్షించారు. కేంద్రంలోని వసతులు, ముఖ్యంగా బాత్రూం నిర్వహణను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, పరిశుభ్రతపై అంగన్వాడి నిర్వాహకులు తో మాట్లాడి పలు మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పిల్లల హాజరు నమోదు, బరువు-ఎత్తు కొలతలను క్రమం తప్పకుండా నమోదు చేయడంతో పాటు కేంద్రాలను పరిశుభ్రంగా నిర్వహించా లని కార్యకర్తలకు సూచించారు.

అదేవిధంగా ఆగిరిపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సచి వాలయ సిబ్బంది, ఎంఎస్‌కేలు కూడా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న చిన్నారుల ఎత్తు, బరువు కొలతలను పరిశీలించి, కేంద్రాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని అంగన్వాడీ కార్యకర్తలకు తగిన సూచనలు చేశారు.

## బాణాసంచా కేంద్ర యజమానులు అరెస్టు ..వారి ఆస్తుల స్వాధీనానికి చర్యలు

- నిబంధనలు కచ్చితంగా పాటించాలి
- ఎస్పీ బిందు మాధవ్ వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

రాష్ట్రంలో సంచలనం కలిగించి సుమారు 28 మందికి పైగా మృతులకు కారణమైన బాణాసంచా యజమానులను అరెస్టు చేసామని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ వెల్లడించారు. వీరికి సంబంధించిన ఆస్తులపై సంబంధిత తహశీల్దార్, సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు తెలియజేశామని పూర్తి వివరాలు వచ్చిన తర్వాత వాటిని స్వాధీనం చేసుకుని మృతులు, బాధిత కుటుంబాల వారికి ఇచ్చేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. అలాగే కాకినాడ జిల్లాలో నిబంధనలు పాటించని, అనుమతించిన దానికంటే అధికంగా నిల్వ చేసిన బాణాసంచా కేంద్రాల తయారీదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని లేని పక్షంలో ఆ కేంద్రాలు మూసివేయడం కాకుండా వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. గురువారం కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జి బిందు మాధవ్ విలేకరులతో సమావేశం నిర్వహించి సామర్లకోట మండలం వేట్లపాలెంలోని సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో బాణాసంచా పేలిన దుర్ఘటనలో యజమానులైన అడబాల అర్జున్ , అడబాల వీరబాబు వారి తండ్రి అడబాల శ్రీనివాసరావు (దుర్ఘటనలో చనిపోయారు)లపై కేసు నమోదు చేశామని చెప్పారు. ఈ కేసులో ఇప్పటివరకు 28 మంది చనిపోగా, దుర్ఘటన జరిగిన స్థలంలోనే 20 మంది చనిపోవడం చాలా దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. పరిమితికి మించి ముడి సరుకు కొనుగోలు చేయడమే కాకుండా అధిక శాతంలో నిల్వ పెట్టుకోవడంతో ఇది ప్రమాదవశాత్తు పేలి పోయి ఉండవచ్చని అనుకుంటున్నట్లు వెల్లడించారు. దీనిపై పూర్తి విచారణ నివేదిక రానుందని త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు. బాణాసంచా తయారు చేసే కేంద్రానికి గడువు ఈ ఏడాది మార్చి 37వ తేదీతో ముగుస్తుందని అందువల్ల వీరు అధిక శాతంలో తయారుచేసి విక్రయించాలనే ఉద్దేశంతో ప్లాస్టిక్ జువ్వ గుల్లలు, ప్లాస్టిక్ చిచ్చుబుడ్డి గుల్లలలో మందు గుండు పదార్థాలను అధికంగా నింపారన్నారు. ఈనెల మూడో తేదీన జగ్గంపేట మండలం మల్లిసాలలో జరిగే సింగారమ్మ తల్లి జాతరకు మందు గుండు సామాను అధికంగా ఆర్డర్ రావడం వల్ల ఎక్కువ సామాను కాల్చాలని నిర్ణయించి భారీగా ఈ తయారుచేసి పెట్టినట్లు ఎస్పీ వెల్లడించారు. అధిక ఆర్డర్లు రావడం, లైసెన్స్ గడువు సమీపించడం, నిబంధనలు పాటించక పోవడం, అధిక మోతాదులో ముడి పదార్థాలు నిల్వ చేయడం, అనుభవం లేని కార్మికులని ఎక్కువ సంఖ్యలో నియమించడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టుగా ప్రాథమిక విచారణలో తేలిందని చెప్పారు. ఈ దుర్ఘటనపై సామర్లకోట మండల తహశీల్దార్ కె చంద్రశేఖర్ రెడ్డి ఫిర్యాదు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. బాణాసంచా తయారీ కేంద్ర నిర్వాహకులు అడబాల అర్జున్, అడబాల వీరబాబులు గురువారం మధ్యాహ్నం సామర్లకోట రైల్వే గూడ్స్ షెడ్డు వద్ద రైలులో వెళ్లేందుకు వేచి ఉండడంతో గమనించిన పోలీసులు వారిని అరెస్టు ఎస్పి బిందు మాధవ్ చెప్పారు. వీరిని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పెద్దాపురం డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ, సామర్లకోట సీఐ ఎకె క్రిష్ణ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్‌పై పడ్డ ఇసుకతో ప్రమాదాలు నివారణకు చర్యలు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలోని ఇసుక రీచ్ ల నుండి రవాణా చేస్తున్న లారీల నుండి, ఇతర వాహనాల నుండి రోడ్ పై జారీ పడ్డ ఇసుక ప్రమాద భరితంగా ఉంటోందని వస్తున్న పిర్యాదులకు పరిష్కారంగా తహసిల్దార్ లక్ష్మి లావణ్య చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీని లో భాగంగా ఇసుక రీచ్ ల వారితో సమావేశం ఏర్పాటు చేసి రోడ్ పై పడ్డ ఇసుక తొలగించేందుకు విఆర్వో లకు సూచనలు చేశారు. ఈ మేరకు తాళ్లపూడి, ప్రక్కిలంక పలు చోట్ల రహదారుల్లో ఉన్న ఇసుకను వి.ఆర్.ఓ లు పర్యవేక్షణలో తొలగించారు. కాగా మండలంలో గల ఇసుక ర్యాంప్ ల నుండి వచ్చు లారీలు రోడ్డు పై గల ఇసుకను ర్యాంప్ నిర్వాహకులతో శుభ్రం చేయించాలని, గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## పంచాయతీ భవనం పై అంతస్తు నిర్మాణానికి గాంధీ భగవాన్ రాజు రూ. 5లక్షలు విరాళం ప్రకటన

### -నిర్మాణ పనులు ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం పూలపల్లి పంచాయతీ భవనం పై అంతస్తు నిర్మాణానికి గాంధీ మెగా ఫౌండేషన్ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు రూ. 5లక్షలు విరాళం పకటించారు.ప్రస్తుత గ్రామ పంచాయతీ కార్యలయం చాలా చిన్న గా ఇరుకుగా ఉండుట వలన 2006 లో నిర్మాణం జరిగింది. ప్రస్తుత జనాభా పెరుగుట మరియు సచివాలయం సిబ్బంది ఉండుటకు అనుకూలం గా లేక పోవడం గ్రామ ప్రజలు కూడా ఇబ్బందులు పడుచున్న కారణముగా ప్రజలు పంచాయతీ సిబ్బంది ఇబ్బందులు దృష్టిలో లో పెట్టుకుని పైన మొదటి అంతస్తు బవన నిర్మాణం నిమిత్తం గొట్టుముక్కలగాంధీ భగవాన్ రాజు రూ.5 లక్షలు విరాళం ఇచ్చి నిర్మాణం నిమిత్తం గురువారం శంకుస్థాపన చేసి సత్వరం పని ప్రారంభం చేసే ఎర్పాటు చేసినట్లు గాంధీ భగవాన్ రాజు తెలిపారు. సదరు కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు వెగేస్నా శ్రీహరి రాజు , పార్టీ ప్రధాన కార్యాదర్శి గుబ్బల ప్రసాద్ ఉనికెలా నాగేశ్వరావు, నున్న బోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు లో బీజేపీ మండల ప్రశిక్షణ కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ లో భాగంగా మండల ప్రశిక్షణ కార్యక్రమం నిమిత్తం గురువారం పాలకొల్లు నియోజకవర్గ ముఖ్య నాయకులు లో సమావేశం స్థానిక ఛాంబర్స్ భవనం నందు జరిగింది. ప్రశిక్షణ ఏర్పాట్లు గురించి చర్చించడం జరిగినది. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి,ప్రధాన కార్యదర్శి తోట గంగరాజు,పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్,మండల అధ్యక్షులు వాస మహేష్,యలమంచిలి అధ్యక్షులు తోలేటి చంటి,ఉన్నమట్ల కబర్ది,రావూరి సుధ,యర్రంశెట్టి పద్మారావు,పి వి ఆర్,జక్కంపూడి కుమార్,గున్నెపల్లి పుల్లజీ,నడిపూడి చంటి పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్ ను కలిసిన జాతీయ సేవారత్న ప్రవీణ్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఆంధ్రసేవారత్న డొక్కా.సీతమ్మ జాతీయ అవార్డు గ్రహీత కరాటం.ప్రవీణ్ - ఒడిస్సా గవర్నర్ కంభంపాటి.హరిబాబు, తెలంగాణ గవర్నర్ బిష్ణుదేవ్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నజీర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు,

## షెడ్యూల్డ్ ఏరియాలో పకడ్బందీగా పిసా చట్టం అమలు

### -బుట్టాయిగూడెం ఎంపీడీవో కె .జ్యోతి.



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

షెడ్యూల్డ్ ఏరియాలో పిసా చట్టం పగడ్బందీగా అమలు జరుగుతుందని బుట్టాయగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. జ్యోతి అన్నారు.మండలంలోని లక్ష్మదుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బూసరాజపల్లి, దొరమామిడి గ్రామపంచాయతీ పరిధిలోని వేరు మద్దిగూడెంలలో గురువారం పీసా గ్రామసభలు నిర్వహించారు. కొండరెడ్డి గ్రామాల ప్రజలతో గ్రామసభలు నిర్వహించి పీసా చట్టం అమలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి, స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి సూచనలు చేసినట్లు తెలిపారు.ఈ గ్రామసభలకు స్టేట్ ప్రాజెక్ట్ పిసా కోఆర్డినేటర్ వి. సంతోష్ కుమార్, జిల్లా ప్రాజెక్ట్ పిసా కోఆర్డినేటర్ పి. సుమాంజలి, బుట్టాయిగూడెం డిప్యూటీ ఎంపీడీవో ఈ.ఎస్.ఎస్. శ్రీనివాస్ రావు , లక్ష్మీదుగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి, దొరమామిడి గ్రామపంచాయతీ కార్యదర్శిసంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రితో అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధుల కీలక భేటీ



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం నారా చంద్రబాబు నాయుడుతో అనంతపురం జిల్లాకు చెందిన కీలక నేతలు సమావేశమయ్యారు. జిల్లా ఇంచార్జి మంత్రి టి.జి. భరత్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, తాడపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో అభివృద్ధి వేగవంతం చేసేలా సీఎం పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా నీటి వనరులు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రజాప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అనంతపురం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రార్ధన్యమిస్తూ ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి కీలక దశ నిర్దేశం చేశారు.

## కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

### -కార్మిక సంఘాల నాయకుల డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధి లోని పారిశ్రామిక వాడలో కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘం నాయకులు రవికుమార్, గ్రామ పెద్దలు తిప్పేరుద్రయ్య, స్థానిక ప్రజలు కోరారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ, చుట్టుపక్కల గ్రామాల్లో జల కాలుష్యం , వాయు కాలుష్యం అత్యధికంగా పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా గోళ్లాపురం పారిశ్రామికవాడలో దాదాపు 14 స్టీలు పరిశ్రమలు ఎత్తైన ప్రదేశంలో ఉన్నాయని, వీటినుండి రాత్రి, పగలు వెదజల్లే దట్టమైన పొగలు లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామంలోకి రావడం వల్ల పంట పొలాల్లో పంటలు పండడం లేదని వాపోయారు. అంతేకాకుండా గ్రామంలో వృద్ధులు, చిన్నపిల్లలు ఈ కాలుష్యమైన గాలిని పీల్చి శ్వాస కోస వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. పరిశ్రమలు స్థాపించే సమయంలో ప్రజాభిప్రాయ సేకరణలో కాలుష్య నియంత్రణ నియమ, నిబంధనలు పాటిస్తామని యాజమాన్యాలు చెప్పి ఆ నియమ నిబంధనలను గాలికి వదిలేస్తున్నారని పేర్కొన్నారు అందులో భాగంగానే హిందూపురంలోని జాగృతి సంస్థ కు చెందినటువంటి నవేరా రెహ్మాన్ అనే న్యాయవాది కోర్టులో ప్రజా వ్యాజ్యం వేయడం వల్ల కాలుష్య నియంత్రణ అధికారులు రావడం జరిగిందని తెలిపారు. వాయు కాలుష్యాన్ని గుర్తించేటువంటి పరికరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు చంద్ర, రవి, శ్రీకాంత్, రామకృష్ణ, మంజునాథ్, రామాంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే శారీరక మానసిక వృద్ధి

### -ప్రతి విద్యార్థి క్రీడలను అభ్యసనం చేయాలి

### -పాంచజన్య వ్యవస్థాపక అధ్యక్షులు పి.ఎన్. శ్రీనివాసులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్రీడలను అభ్యసనం చేయడం వల్ల శారీర దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని పాంచజన్య బ్రిలియంట్స్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు పిఎన్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ నందకుమార్ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. క్రీడా జ్యోతిని వెలిగించి సాంవత్సరీక క్రీడా సంబరాలను విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ కరతాళ ధ్వనులు అంబరాన్నంటేలా వేడుకలను ప్రారంభించినారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రంగుల పతాకాలతో క్రీడా కవాతును ప్రదర్శించినారు. పాఠశాల యాజమాన్యం పలు క్రీడల నమూనాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు మాట్లాడుతూ, విద్యార్థుల శారీరక, మానసిక మేధస్సు పెరుగుదలకు క్రీడలు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. అందరూ కలిసికట్టుగా ఉండాలని, విజయాన్ని సాధించాలని, పరస్పర స్నేహభావాన్ని, అపజయం వచ్చినా మానసిక ధైర్యాన్ని కోల్పోకూడదన్న విషయాన్ని క్రీడలు తెలియజేస్తాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి రోజూ అరగంట తప్పనిసరిగా క్రీడలలో పాల్గొన్నప్పుడే ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండగలరని తెలియజేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, పరిపాలనాధికారి భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, సహాయ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, వ్యాయామ ఉపాధ్యాయులు ఇర్ఫాన్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ లో సహకరించండి

### -సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

జాతీయ మెగా లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి పోలీసు శాఖ సహకరించాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ సూచించారు. గురువారం స్థానిక సీనియర్ సివిల్ న్యాయస్థానంలో ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య, రెండవ తరగతి న్యాయమూర్తి రమాదేవిలతో కలిసి ఈనెల 14వ తేదీన నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ పై చర్చించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, ఇతర ప్రాంతాల్లో కంటే హిందూపురంలో పోలీసు శాఖ తరపున కేసుల పరిష్కారం తక్కువగా ఉంటోందన్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను న్యాయమూర్తి డిఎస్పీ మహేష్ తో అడిగి తెలుసుకున్నారు. రాజీ కాదగిన కేసులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం తమ న్యాయశాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని న్యాయమూర్తులు తెలిపారు. ప్రత్యేకంగా రాజ అయ్యే కేసుల జాబితాను తయారుచేసి అందుకు అనుగుణంగా కోర్టు కానిస్టేబుల్ చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీపీ నగేష్, సిఐలు జనార్ధన్, అబ్దుల్ కరీంలతో పాటు ఆయా న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

## చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత

### -రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శనశాలల శాఖ సహాయ సంచాలకులు యం.స్వామినాయక్

### -నగరంలో విజయవంతంగా హెరిటేజ్ వాక్ - క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం






ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వారి ఆదేశాలతో రాష్ట్ర పురావస్తు ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రజల భాగస్వామ్యంతో హెరిటేజ్ వాక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నగరంలోని చారిత్రక కట్టడాలు, పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వ సంపదపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యము కాగా, ఈ వారసత్వ యాత్ర నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణం నుండి ప్రారంభమై పీస్ మెమోరియల్ హాల్, కోర్ట్ రోడ్డు వరకు సాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శనశాలల శాఖ సహాయ సంచాలకులు (టెక్నికల్) యం.స్వామినాయక్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఉన్న ప్రఖ్యాత చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజ భాగస్వామ్యంతోనే మన చారిత్రక కట్టడాలు, స్మారక చిహ్నాలను భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించగలమని అన్నారు. హెరిటేజ్ వాక్ వంటి కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం కల్పించడంలో కీలక నిత్యం పాత్ర పోషిస్తాయని, ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిరంతరాయంగా కొనసాగించనున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన "స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర"లో భాగంగా పీస్ మెమోరియల్ హాల్ ప్రాంగణంలో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు, నాగభూషణము (చరిత్ర అధ్యాపకులు), సుగప్ప (పొలిటికల్ సైన్స్), ఇంటాక్ సభ్యులు కసిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, రియాజ్, పద్మజారెడ్డి (లేడీస్ క్లబ్ సెక్రెటరీ), జయంతి (ఇన్నర్ వీల్), ఎపిఎస్సిడబ్ల్యుఏ స్టేట్ సెక్రెటరీ శ్రీనివాసులు, అగ్రో సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ అధిపతి ఆంజనేయులు, పురావస్తు శాఖ సిబ్బంది ఇతర స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛంద భాగస్వాములుగా పాల్గొని కార్యక్రమ విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజీకి చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్థానిక ప్రజలు ఉత్సాహభరితంగా పాల్గొని పరిశుభ్రత కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు స్మారక చిహ్న పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి పర్యావరణ పరిరక్షణ వారసత్వ కట్టడాల పరిరక్షణ పట్ల తమ బాధ్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు తెలియజేయడం విశేషమని సహాయ సంచాలకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలందరూ స్వచ్ఛందంగా వారసత్వ పరిరక్షణ కార్యక్రమాలలో పాల్గొని సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## బహుళ జాతీయ కంపెనీలతో మెగా జాబ్ మేళా

### -15న హిందూపురంలో సప్తగిరి కళాశాలలో నిర్వహణ --నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి -జిల్లా కలెక్టర్






ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు హిందూపురంలో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ అధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జాబ్ మేళాకు సంబంధించి గురువారం హిందూపురం మున్సిపల్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, అధికారులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి గోడ పత్రికలను విడుదల చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, అంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, టూరిజం, హాస్పిటాలిటీ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ అదివారం ఉదయం 9 గంటలకు హిందూపురంలోని సప్తగిరి డిగ్రీ కళాశాలలో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో దేశంలోని ప్రముఖ సంస్థలకు చెందిన 100కి పైగా బహుళ జాతీయ కంపెనీలు పాల్గొననున్నాయని, వాటి ద్వారా శ్రీ సత్యసాయి జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ,యువకులకు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. వివిధ రంగాలకు చెందిన కంపెనీలు హాజరై అభ్యర్థులను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బి. ఫార్మసీ, ఎం. ఫార్మసీ, నర్సింగ్, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తి చేసుకొని, 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు సుమా రూ.15 వేల నుండి రూ.50 వేల వరకు జీతం ఉండే అవకాశముందని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాల జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ముందుగా వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9966682246, 9676706976, 9398643930 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. అదే విధంగా ఏపిఐఐసి, రవాణ శాఖ, ఇతర శాఖల అధికారులకు జాబ్ మేళా విజయవంతం కోసం అందరు కృషి చేయాలని సూచించారు. బాలకృష్ణ ప్రాతినిథ్యం వహిస్తున్న హిందూపురం నియోజక వర్గంపై ప్రత్యేక అభిమానం ఉందని వివరించారు. ప్రతి అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలన చేస్తామన్నారు. ఇదే సందర్భంగా జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో నెలకొన్న సమస్యలను పాత్రికేయులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ గతం కన్నా ప్రస్తుతం ఓపి పెరిగిందని, రోగుల సంఖ్యకు తగ్గట్లు ఇప్పటికే పూర్తి స్థాయిలో వైద్యులను నియమించామని, త్వరలో వైద్య ఆరోగ్య సిబ్బందిని సైతం నియమిస్తామన్నారు. అదే విధంగా వైద్యులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అసుపత్రిలోనే అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకొంటామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, డాక్టర్ సురేంద్ర, బాలాజీ, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, రోడ్డు రవాణా కార్పోరేషన్ డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్, ఇతర టిడిపి నాయకులు, వివిధ శాఖల అధికారులతో పాటు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్, అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధి లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ - అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. నగరంలోని అహుడ కార్యాలయంలో గురువారం అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా)పై సంబంధిత అధికారులతో అహుడ చైర్మన్ టిసి.వరుణ్, సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డితో కలిసి జాయింట్ కలెక్టర్ ఒ అహుడా వైస్ చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఒ అహుడా వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రతి ఫ్లాట్ కొనుగోలుదారునికి మెరుగైన సేవలను అందించాలన్నారు. అక్రమంగా లేఅవుట్లను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనధికార లేఅవుట్లు మరియు ప్లాట్ల నియంత్రణ పథకం కింద అనధికార లేఅవుట్లు / ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు అవకాశం కల్పించామని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అథరైజ్డ్ లేఅవుట్లలో మూడేళ్ల తరువాత తక్కువ పురోగతి ఉన్న వాటిపై చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ లో జెసి అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంఐజి పేమెంట్లు, రిజిస్ట్రేషన్ లపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కందుకూరు, కునుతూరు లేఅవుట్ లలో పనులు వేగంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అహుడ పిఓ ఇషాక్, ఇంజినీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, జెపీఓ హరీష్ చౌదరి, డీఈ రేవంత్, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

### -చెరువు పరిరక్షణపై తహసిల్దార్ కు ఆదేశాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని సడ్లపల్లి చెరువులో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల సడ్లపల్లి చెరువులో మట్టి తవ్వకాలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అడ్డుకున్న నేపథ్యంలో పత్రికల్లో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. గురువారం పట్టణంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో చెరువులో మట్టి దందా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం నేపథ్యంలో సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. చెరువుల పరిరక్షణ విషయంలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని ఇరిగేషన్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రశ్నించినట్లు సమాచారం. చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లయితే వెంటనే ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. అదే విధంగా సడ్లపల్లి చెరువులో పరిస్థితులను తక్షణమే పరిశీలించి నివేదిక సమర్పించాలని స్థానిక తహసిల్దార్ వెంకటేష్ కు కూడా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. చెరువు పరిరక్షణకు అవసరమై న చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి అక్రమ తవ్వకాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. దీనిపై పగలు ఇద్దరు, రాత్రి ఇద్దరు విఆర్ఓ లను పరిశీలన కోసం నియమించినట్లు తహసీల్దార్ తెలిపారు. ఇటీవల చెరువులో అర్ధరాత్రి వేళ భారీ సంఖ్యలో టిప్పర్లు, లారీలతో మట్టిని తరలిస్తున్నారనే సమాచారంతో స్థానిక మహిళలు, గ్రామస్తు లు అడ్డుకుని నిరసన వ్యక్తం చేసిన ఘటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిసింది. చెరువుల పరిరక్షణపై ప్రభుత్వం కట్టుబడి ఉందని, అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

## ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేసిన అధికారులు



ప్రజా భూమి,ఎన్ పి కుంట

మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ప్రథమ చికిత్స కేంద్రాన్ని గురువారం మండల వైద్యాధికారి స్థానిక ఎస్సై కృష్ణమూర్తి సీజ్ చేశారు ప్రభుత్వాలు నిబంధనలకు విరుద్ధంగా సూది మందులు వాడడం వల్ల ఒక మహిళ బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేస్తున్నట్లు వైద్య అధికారి ఆనంద వర్ధన్ విలేకరుల సమావేశంలో తెలిపారు ప్రథమ చికిత్స కేంద్రాన్ని నడుపు వారు డి ఎం హెచ్ ఓ నుండి అనుమతి పొందిన వారే అర్హులని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణమూర్తి ఆర్ ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీలో ఆరవ తరగతి ప్రవేశానికి మార్గదర్శకాలు.

ప్రజాభూమి, పుట్లూరు.

2026 27 సంవత్సరానికి సంబంధించి కేజీబీవీ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశానికి మార్గదర్శకాలను ఎంఈఓ శ్రీదేవి వివరించారు. మార్చి 12వ తేదీ నుండి దరఖాస్తులను ప్రారంభించడం జరుగుతుందని ఏప్రిల్ ఒకటో తారీకు దరఖాస్తులకు చివరి తేదీ అని ఎంపిక జాబితాను ఏప్రిల్ 13న విడుదల చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలో ఆరవ తరగతికి 40 సీట్లు కేటాయించడం జరుగుతుందని ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న బాలికలు అర్హులని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో 1,20,000, పట్టణ ప్రాంతంలో 1,44000 లోపు ఉండాలి. ఓసి విద్యార్థులకు 50% 15 సీట్లు, ఎస్సీ 15% 5 సీట్లు, బీసీ 29% 10 సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రవేశ ప్రాధాన్యత బడి బయట ఉన్న బాలికలు, అనాధలు, దివ్యాంగులు కనీసం 40% వికలాంగత కలిగి ఉండాలన్నారు అర్హత కలిగిన బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉచిత నివాసం తో కూడిన నాణ్యమైన విద్యను పొందవచ్చు అని ఎంఈఓ శ్రీదేవి తెలిపారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి ని కలిసిన న్యాయవాదులు

### -సమస్యల పరిష్కారానికి వినతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురంకు విచ్చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ను గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో న్యాయవాదులు కలిశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్ప ఆధ్వర్యంలో న్యాయమూర్తికి మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు స్థానికంగా నెలకొన్న సమస్యలను సుప్రీంకోర్టు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా జూనియర్ సివిల్ జడ్జిలు నియామకం అయిన వెంటనే ఇక్కడికి పోస్టింగ్ పై రావడం, అనంతరం శిక్షణ నిమిత్తం వెళుతుండడంతో న్యాయవాదులతో పాటు కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. కరోనా తర్వాత హిందూపురంలో పూర్తిస్థాయిలో న్యాయస్థానాలు పనిచేయకపోవడంతో కేసుల పెండింగ్ పెరిగిపోతున్నట్లు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఆయన స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. కాగా హిందూపురం చుట్టూ పక్కల ఉన్న పుణ్య క్షేత్రాలు, వాటి ప్రాముఖ్యతలు గురించి అడిగి తెలుసుకున్నారు. లేపాక్షి , విదురాశ్వత్తం అశ్వర్థ నారాయణస్వామి ఆలయం, పావగడ శనీశ్వర స్వామి సందర్శనకు ఇక్కడికే విచ్చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సత్యనారాయణ, ఇందాద్, శివశంకర్, రామిరెడ్డి, సుదర్శన్, కృష్ణమూర్తి, రవిచంద్ర, సుధాకర్, అజయ్, చంద్రశేఖర్, మహిళా న్యాయవాదులు రసూల్ బీ,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి విశ్వనాథన్ ను స్థానిక సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యలు మర్యాదపూర్వకంగా కలిశారు.

# స్పందించకపోతే మలిదశ ఉద్యమం చేపడతాం!

### -ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షుడు మల్లు రఘునాధరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:
ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్య,నిరంకుశ వైఖరి అవలంబిస్తున్న ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే మలిదశ ఉద్యమం చేపడతామని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మల్లు రఘునాథరెడ్డి హెచ్చరించారు. గురువారం పోరుమామిళ్లలోని ఎస్టీయూ భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రఘునాధరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచి, ఇచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్ తో ఎస్టియు పక్షాన మండల,జిల్లా, రాష్ట్రస్థాయి మూడు దశలలో చేపట్టిన ఉద్యమాలు పూర్తి విజయవంతం అయ్యాయన్నారు. కానీ స్పందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిననట్లు, మాకు సంబంధంలేదన్నట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. పన్నెండవ పిఆర్సీని తక్షణమే ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించడంతో పాటు,పెండింగ్ బకాయిలన్నింటిని వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను ప్రకటించాలని,రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పెన్షన్ ప్రయోజనాలు, ఉద్యోగ--ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రూ.34 వేల కోట్ల బకాయిలపై తాత్సారం చేయడం సమంజసం కాదన్నారు.ఏఐఎఫ్ఇటిఓ( ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్) జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి,జిల్లా ఆర్థిక కార్యదర్శి యు.సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక విద్యావ్యవస్థను పటిష్టం చేసినప్పుడు మాత్రమే నాణ్యమైన విద్య ప్రజలకు అందుతుందన్నారు. రోజురోజుకు తగ్గిపోతున్న ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలన్నారు. ప్రైవేటు పాఠశాలలలో పూర్వ ప్రాథమిక విద్యను అనుమతించరాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే తల్లికి వందనం వర్తింపజేయాలన్నారు. లక్షలకు లక్షలు హెచ్చించి కార్పోరేట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనం వర్తింపజేయడం భావ్యం కాదన్నారు. ప్రాథమిక విద్య మాతృభాషలో కొనసాగినప్పుడు మాత్రమే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కావున ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలన్నింటిలోనూ ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే బోధన సాగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఏకోపాధ్యాయులుగా పనిచేయుచున్నవారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆయా పాఠశాలల యందు విద్యా వాలంటీర్లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు వాకా చంద్రశేఖర్,ఓ.చంద్రహాస రెడ్డి,పుల్లయ్య, జిల్లాకార్యవర్గసభ్యులు శేఖర్ బాబు, వెంకటరెడ్డి,బాలరాజు, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య,సీనియర్ నాయకులు బి.సుబ్బారెడ్డి, కుళ్లాయప్ప,నారాయణరెడ్డి,మండలశాఖల ప్రధానబాధ్యులు జయరామిరెడ్డి, బాలరాజు నాయక్,ప్రదీప్,నాగసుబ్బారెడ్డి, గురుప్రసాద్,పీర్ భాష,జిల్లా కమిటీసభ్యులు వెంకటరామయ్య, రమణారెడ్డి,రామకృష్ణారెడ్డి, జిల్లాకౌన్సిలర్లు,మండలశాఖల కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ప్లాస్టిక్ పై యుద్ధం.. ప్రతిరోజు దాడులు

ప్రజాభూమి, పులివెందుల
మున్సిపాలిటీ పరిధిలో సచివాలయ శానిటరీ సెక్రటరీలు ప్లాస్టిక్ పై యుద్ధం ప్రకటించారు ప్లాస్టిక్ కవర్లు విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రతిరోజు దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. పులివెందుల మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ముని కుమార్ ఆదేశానుసారం సచివాలయ శానిటరీ సెక్రటరీలు పట్టణంలోని దుకాణాలను, వారపు సంత మార్కెట్ లో ని కూరగాయల దుకాణాలపై దాడులు నిర్వహించి ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు,క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ కవర్లు విక్రయించే దుకాణాలపై జరిమానా లు విధించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని,ఇకపై ప్రతి రోజు ప్రభుత్వ నిషేధ ప్లాస్టిక్ కవర్లు వాడుక నిషేధం పై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ప్లాస్టిక్ రహిత పులివెందులగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పులివెందుల ప్రజలను కోరారు.



## పట్రా కళ్యాణ మండపం అన్నదాన సత్రం ప్రారంభోత్సవానికి తరలిరండి

ప్రజాభూమి,వేముల
పట్ర నాయుళ్ల సమాజ ఐక్యత, సేవా తత్వం మరియు పట్రకుల అభ్యున్నతిని ప్రతిబింబించేలా బ్రహ్మంగారిమఠంలో నూతనంగా నిర్మించిన పట్ర నాయుళ్ల కళ్యాణమండపం మరియు అన్నదాన సత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ నెల మార్చి 8వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పట్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ,కూనపూరి శివరామ్తెలిపారు.పట్రా సమాజ సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పట్రా సంక్షేమ సంఘం గత కొంతకాలంగా అనేక పట్రా కుల సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పట్రా కుల సమాజ అభివృద్ధికి కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. విద్యా సహాయం, సామాజిక అవగాహన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సమాజ ఐక్యతను పెంపొందించేందుకు సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు.అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ కళ్యాణమండపం పట్ర కులస్తులు వివాహాలు, శుభకార్యాలు, సామాజిక, ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అనువుగా రూపొందించబడిందని తెలిపారు. విశాలమైన ప్రాంగణం, సౌకర్యవంతమైన వసతి, తాగునీటి సదుపాయం, అన్నదాన సత్రంలో ప్రత్యేక వంటశాల వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ,కూనపూరి శివరామ్ వెల్లడించారు.అలాగే భక్తులకు, అవసరమైన వారికి సేవ చేయాలనే ఉద్దేశంతో అన్నదాన సత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క పట్రా కుటుంబ సభ్యులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోండి

**- మండలంలో ముందస్తు చర్యలు చేపట్టాలి**
**- ఎంపీడీవో కు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ వినతి**

ప్రజాభూమి, వేంపల్లె
వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అధికారులను కోరారు. గురువారం స్థానిక ఎంపీడీవో కులాయమ్మను కలిసి తాగునీటి సమస్యపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వెలమవారిపల్లె, బక్కన్నగారి పల్లె, కత్తులూరు, రామిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఈ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. అందువల్ల అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. వేంపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్లలో లీకేజీలు ఉన్నాయని, వాటిని వెంటనే గుర్తించి మరమ్మతులు చేయాలని కోరారు. అలాగే గ్రామాల్లో చెడిపోయిన మంచినీటి పథకాల మోటార్లు, ఇతర పరికరాలను తక్షణమే మరమ్మతులు చేసి ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేసవికాలంలో ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని నిరంతరంగా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్ కుమార్, మహిళా నాయకురాలు పుష్పలత నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన "ఉద్యమి" సభ్యత్వం కోసం పిలుపు

### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, పులివెందుల
సమాజంలో మార్పు తీసుకురావాలని ఆకాంక్ష ఉన్న ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ నిర్వహిస్తున్న "ఉద్యమి" సభ్యత్వ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన మహా యజ్ఞంలో భాగంగా ఈ సభ్యత్వ కార్యక్రమం కొనసాగుతోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన "ఉద్యమి" సభ్యత్వం తీసుకున్న వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రమాద బీమా సదుపాయం కల్పించబడుతుందని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు మరణం సంభవించిన పక్షంలో రూ.5 లక్షల వరకు బీమా వర్తిస్తుందని, ప్రమాదవశాత్తు రెండు కళ్ళు లేదా చేతులు, కాళ్లు కోల్పోయిన సందర్భంలో లేదా ఒక కన్నుతో పాటు ఒక చేయి లేదా కాలు కోల్పోయిన పక్షంలో కూడా రూ.5 లక్షల బీమా అందించబడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రమాదవశాత్తు ఒక కన్ను లేదా ఒక చేయి లేదా ఒక కాలు కోల్పోయిన వారికి రూ.2.5 లక్షల బీమా వర్తిస్తుందని, పూర్తిగా వైకల్యం కలిగిన సందర్భంలో రూ.5 లక్షల ప్రమాద బీమా సదుపాయం అందించబడుతుందని వెల్లడించారు. పులివెందుల నియోజకవర్గంలోని జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు తప్పనిసరిగా ఈ ఉద్యమి సభ్యత్వాన్ని తీసుకోవాలని, అలాగే ఈ కార్యక్రమం గురించి ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. ఉద్యమి సభ్యత్వం పొందదలచిన వారు 9440305962 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.



## మొదటి మహిళా ఎక్స్‌కవేటర్ ఆపరేటర్లకు సత్కారం

ప్రజాభూమి,పులివెందుల
పట్టణంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా జూనియర్ ఎక్స్‌కవేటర్ ఆపరేటర్ శిక్షణలో భాగంగా శాని సంస్థ ద్వారా మహిళా ఎక్స్కవేటర్ ఆపరేటర్లకు మహిళా దినోత్సవ సందర్భంగా మొద టి మహిళా ఎక్స్‌కవేటర్ ఆపరేటర్లకు దుశ్యాలవా తో సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మధుర ఇంజనీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ , కుందన్ , దేవేంద్ర మలి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మధు సూదన్ మాట్లాడుతూ మహిళలకు నిర్మాణ,ఇన్ఫ్రా స్ట్రక్చర్ రంగాలలో చాలా ఎక్కువ అవకాశాలు ఉన్నాయి అని వాటిని వారు అందించుకోవాలని కోరారు. కుందన్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసిన వారికి తమ సాని కంపెనీ లో ఉద్యోగాలు కల్పిస్తాం అని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. మహిళలు అన్నీ రంగాల్లో ముందుకు వచ్చి అవకాశాలను అందిపుచుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో నాక్ సెంటర్ ఇంచార్జ్ చెన్నకేశవులు సిబ్బంది పాల్గొన్నారు.




## రేపు శరణ్య ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

ప్రజాభూమి,పులివెందుల
పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న శరణ్య ఆసుపత్రిలో రేపు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శరణ్యా రెడ్డి, డాక్టర్ నవీన్ కుమార్ లు తెలిపారు. పులివెందుల చుట్టుపక్క ప్రాంతాలలో క్యాన్సర్ తో బాధపడుతు న్న మహిళలు, పురుషులకు కిమ్స్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్,డా. శరణ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ (శనివారం )ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఉద యం 10 గంటల నుంచి 3 గంటల వరకు క్యాన్సర్ బాధితులకు,కీమోథెరపీ,సర్జికల్ ఆంకాలజీ,రేడియే షన్ థెరపీ తదితర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.అలాగే మహిళలకు,పురుషులకు క్యాన్సర్ కు సంబంధించి అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని,ఈ అవకాశాన్ని పులివెందుల చుట్టుపక్కల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## క్షయ వ్యాధిపై అవగాహన

ప్రజాభూమి, సిద్ధవటం:
మండలంలోని పి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జంగాలపల్లి గ్రామం లో గురువారం డాక్టర్ రంగ లక్ష్మి ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిహెచ్ఓ లక్ష్మి నరసమ్మ మాట్లాడుతూ 2 వారాలు నుంచి, దగ్గు, జ్వరము, అలసట బరువు తగ్గడం రాత్రిపూట చెమటలు ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్న పేషెంట్లు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు చేయించుకోవాలని వ్యాధి మొదటి దశలో ఉన్నప్పుడు 6 మాసాలు చికిత్స తీసుకుంటే క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని ఆమె తెలిపారు. వ్యాధి గురించి ఎవరు భయపడే అవసరం లేదని పొగాకు మద్యం లాంటి దుర అలవాట్లకు బానిస కాకుండా దూరంగా ఉండాలని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని జలుబు దగ్గు ఉన్నవారు గళ్ళ పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిసి, ప్రవీణ్ కుమార్, సూపర్వైజర్ మౌలాలి ఏఎన్ఎం శారద, అంజనమ్మ, ఎం ఎల్ హెచ్ పి, లోకేశ్వరి హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఆశా వర్కర్లు కళావతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బాలికపై లైంగిక దాడి.. పోక్సో కేసు నమోదు

ప్రజాభూమి,పులివెందుల
బాలికకు మాయమాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై ఫోక్సో.కేసు నమోదు చేసినట్లు అర్బన్ సీఐ సీతారామిరెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు జమ్మలమడుగు మండలం కన్నెల్లూరు గ్రామానికి చెందిన బంగి కార్తీక్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలికను తరచు లైంగికంగా వేధించేవాడు. అయితే ఆ వ్యక్తి వేధింపులు భరించలేక మైనర్ బాలిక తల్లి వెంకటే శ్వరి తన కూతురిని పులివెందుల పట్టణంలోని వాసవి కాలనీలో బంధువుల ఇంటికి తీసుకొచ్చిం ది. అయితే బంగి కార్తీక్ పులివెందులకు వచ్చి లైంగిక వేధిస్తూ ఉండడంతో మైనర్ బాలిక తల్లి వెంకటేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సీఐ సీతారామిరెడ్డి కార్తీక్ ను అదుపులోకి తీసుకొని పులివెందుల కోర్టు ముందు హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు.

## డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి తండ్రిని పరామర్శించిన డాక్టర్ ఎన్ తులసి రెడ్డి

ప్రజా భూమి,కడప సిటీ :
కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి విజయ జ్యోతి తండ్రి నతానియల్ నరాల సంబంధమైన సమస్యల తో, వయోభారంతో కడపలో జగదీష్ న్యూరో కేర్ ఆసుపత్రిలో గత మూడు రోజులుగా చికిత్స చేయించుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, బీసీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు కుళ్లాయప్ప, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్ సుధాకర్, జిల్లా కార్యదర్శి భాషా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,నామా వినయ్, తదితరులు పరామర్శించారు. విజయ జ్యోతిని,డాక్టర్ను అడిగి నతానియల్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు .



## అడవులకు నిప్పు పెడితే కఠిన చర్యలు

### ఫారెస్ట్ రేంజ్ అధికారి హెచ్చరిక

ప్రజాభూమి, సిద్దవటం: అటవీ, కొండ ప్రాంతాల్లో నిప్పు పెట్టడం వల్ల వన్యప్రాణుల మనుగడకు ముప్పు పొంచి ఉందని కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మూలపల్లి, నేకనాపురం, భాకరాపేట, మాధవరం వంటి ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళల్లో నిప్పు పెడుతున్నారని, ఇది చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. అడవుల రక్షణ కోసం నిఘా ఏర్పాటు చేశామని, పచ్చదనాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అటవీ సంరక్షణపై గ్రామాల్లో త్వరలోనే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.



## వైకాపా హయాంలో ప్రభుత్వ భూముల దోపిడీ-సిద్ధవటం టిడిపి నేతల విమర్శ

ప్రజాభూమి, సిద్ధవటం: వైకాపా పాలనలో అధికార బలంతో నేతలు ప్రభుత్వ, డీకేటీ భూములను విచ్చలవిడిగా దోచుకున్నారని సిద్ధవటం టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ ధ్వజమెత్తారు. గురువారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నందలూరు మండలంలో వైకాపా బడా నేతలు, ప్రజాప్రతినిధులు రెవెన్యూ భూములను కబ్జా చేసి ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు, వాగ్దానాలను అమలు చేస్తుంటే ఓర్వలేక వైకాపా నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాగమునిరెడ్డి, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కడపలో జనసేన 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం

### పార్టీ బలోపేతమే లక్ష్యమని రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ వెల్లడి

ప్రజాభూమి, కడప: జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే లక్ష్యంతో కడప జిల్లాలో "ఉద్యమి" సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. స్థానిక జనసేన నాయకులు జీవీ రమణ ఆహ్వానం మేరకు గురువారం కడప లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ సమన్వయ కర్త అతికారి క్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సభ్యత్వం అనేది కేవలం గుర్తింపు కార్డు మాత్రమే కాదని, పార్టీ పట్ల కార్యకర్తలకు ఉన్న బాధ్యతను, భరోసాను చాటిచెబుతుందని ఆయన పేర్కొన్నారు. జి.వి రమణ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రమాద బీమా సౌకర్యం వంటి అంశాలు కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాయని వివరించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని, గడప గడపకూ తిరిగి పార్టీ బలాన్ని పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు వీర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని, సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చేశారు.



## ఆపదలో ఉన్న పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

ప్రజాభూమి, సిద్ధవటం:
నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలన్నా, ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవాలన్నా అది కేవలం విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. సిద్ధవటం మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన చంద్రగిరి ఈశ్వరయ్య అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి మంజూరైన రూ. 50,901 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం ఆయన సతీమణి లక్ష్మీదేవికి వెంకటసుబ్బయ్య అందజేశారు. మాజీ మంత్రి సి. రామచంద్రయ్య, రాజేంద్రప్రసాద్, చమర్తి జగన్మోహన్ రాజుల సహకారంతో ఈ ఆర్థిక సాయం అందింది. ఈ సందర్భంగా కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో 'చంద్రన్న రాజ్యం' వచ్చాకే సామాన్యులకు భరోసా పెరిగిందని, కార్పొరేట్ స్థాయి వైద్యం పేదలకు చేరువవుతోందని కొనియాడారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ పేదవాడి కష్టం తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తుందని పునరుద్ఘాటించారు.



## మున్సిపాలిటీకి రావలసిన అన్ని బకాయిలను వంద శాతం వసూలు చేయాలి

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల మున్సిపాలిటీకి రావలసిన ఆస్తి ప న్ను ,నీటి పన్ను, ఇతర బకాయిలను మార్చి చివరి నాటికి వంద శాతం వసూలు చేయాలని మున్సి పల్ ఇంచార్జ్ కమిషనర్ మునికుమార్ అన్నారు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన చాంబర్లో స్పెషల్ టాక్స్ కలెక్షన్ డ్రైవ్ లో భాగంగా 18 సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలకు, అమినిటీస్ సెక్రెటరీలకు ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ కి సంబంధించి 2025 - 26 ఆర్థిక సంవత్సరమునకు గాని ఇంటిపన్ను అరియర్స్ రూ.2.08 కోట్లు, కరెంట్ బ్యాలెన్స్ రూ.1.77 కోట్లు మొత్తము కలిపి రూ.3.85 కోట్లు, నీటి పన్ను అరియర్స్,కరెంట్ కలిపి మొత్తము రూ.3.26 కోట రూపాయలు బకాయి ఉన్నదన్నా రు. 2025-26 ఆర్థిక సంవత్సరము మార్చి 31 తో ముగియుచున్నందున పులివెందుల పురపాలక సంఘము లో ఇంటి పన్ను,నీటి పన్నుల బకాయిల ను మార్చి 31 వ తేదీ లోపు నూరు శాతం పూర్తిగా వసూలు చేయాలని ఆయన ఆదేశించారు.ఈ స్పెషల్ టాక్స్ కలెక్షన్ డ్రైవ్ లో బిల్ కలెక్టర్స్, వాటర్ బాయ్స్, సచివాలయ సెక్రటరీలు టీములు గా ఏర్పాటు చేసి ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ,సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు ప్రతి రోజు వారి సచివాలయ పరిధి లో వారికి నిర్దేశించిన రోజు వారి టార్గెట్ ను వసూ లు చేయవలసినదిగా సూచనలు అందజేశారు. స్పెషల్ టాక్స్ కలెక్షన్ డ్రైవ్ లో భాగంగా సచివా లయ సిబ్బందిని ,స్పెషల్ టీంలను పర్యవేక్షించుట కు ప్రతి సచివాలయానికి ఒక నోడల్ అధికారి ని నియమించి అన్ని రకాల పన్నులు నూరు శాతం పూర్తిగా వసూలు చేయవలసినదిగా మున్సిపల్ కమీషనర్ సంబందిత బిల్ కలెక్టర్స్,వాటర్ బాయ్స్, సచివాలయ సిబ్బందికి ,నోడల్ అధికారు లకు తగు సూచనలు అందించారు.కావున పులి వెందుల పట్టణ ప్రజలకు పన్నులు సకాలములో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా ఆయన ప్రజలను కోరారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శుక్రవారం 06 మార్చి 2025

# అభివృద్ధి పేరుతో సత్యవేడు ప్రజల ప్రాణాలతో చలగాటం

## మైనింగ్ మాఫియాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బాబు బాలగురవం



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాబు బాలగురవం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో సహజ వణరలను దోచుకుంటు సమాజాన్ని నాశనము చేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన ప్రభుత్వ అధికార వర్గం మరియు రాజకీయ నాయకులపై కొరడా ఝుళిపించారు. సత్యవేడు మండలంలో మైనింగ్ మాఫియా విస్తృతంగా సాగుతోందని, దీనికి కొందరు అధికారులు మరియు రాజకీయ నాయకులు అండగా ఉన్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం 5,000 క్యూబిక్ లోడింగ్‌కు మాత్రమే అనుమతి ఇచ్చినప్పటికీ, రోజుకు లక్ష క్యూబిక్ వరకు అక్రమంగా తవ్వకాలు చేసి తరలిస్తున్నారని తెలిపారు. రోజుకు 200కు పైగా టిప్పర్ లారీల ద్వారా ఖనిజ సంపదను తరలిస్తున్నప్పటికీ, ప్రభుత్వానికి సరైన రాయల్టీ చెల్లించడం లేదని ఆయన అన్నారు.ప్రభుత్వ అధికారులు మరియు నాయకులు ఈ అక్రమ కార్యకలాపాలను చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని బాబు బాలగురవం విమర్శించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ఇంచార్జి పార్టీ పనులను పక్కన పెట్టి క్వారీలను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టడం సరైంది కాదని ఆయన పేర్కొన్నారు. సత్యవేడు ప్రాంతంలో సరైన రహదారులు లేవని, పాఠశాలలు తొలగించబ డుతున్నాయని, కాలేజీలకు సరైన భవనాలు కూడా లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మంది ఉద్యోగులు ప్రతిరోజు శ్రీసిటీకి వెళ్లే సమయంలో రహదారుల పరిస్థితి బాగోలేక తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అధికారులు మరియు రాజకీయ నాయకులు వెంటనే స్పందించి మైనింగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని బాబు బాలగురవం డిమాండ్ చేశారు. వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. సత్యవేడు ప్రజలకు న్యాయం జరిగే వరకు ఎంత దూరమైనా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.

# ప్రతి ఉత్సవానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు వినియోగించుకుంటాం

**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో వీరి సేవలు ప్రశంసనీయం**
**- అలయ ధర్మకర్తల మండల చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్**



ప్రజా భూమి ప్రతినిధి:
శ్రీకాళహస్తి టౌన్

ఫిబ్రవరి 15 నుండి 23వ తేదీ వరకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆశేషంగా తరలివచ్చిన భక్తులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అందించిన సేవలు ప్రశంసనీయమని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. దేవస్థానం పరిపాలన భవనంలోని చైర్మన్ కార్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులకు ఆయన ప్రశంసా పత్రాలను అందజేశారు. గత 31 సంవత్సరాలుగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ భక్తులకు సేవలందించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే అన్ని ఉత్సవాలకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోవర్ జిల్లా కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు, స్కౌట్ మాస్టర్లు ఎస్.కె. అజారుద్దీన్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, గైడ్ కెప్టెన్ జ్యోతి, స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమము



ప్రజా భూమి ప్రతినిధి:
శ్రీకాళహస్తి టౌన్

పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 78 వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రదీప్ కుమార్, మనీ, నవీన్, ముని చంద్ర, చందు రాజా, వీర మహిళలు పేట శారద, నారాయణ గాయత్రి, బత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వగత్తూరు డ్వాక్రా సంఘాల్లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపండి.. రికవరీ చేయండి... సిపిఎం



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

కెవిబిపురం మండలంలోని వగత్తూరు గ్రామంలో డ్వాక్రా సంఘాలలో 30 లక్షల రూపాయల దాకా అక్రమాలు జరిగినట్లు సంఘాల మహిళలు ఆరోపిస్తున్నట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ తెలిపారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ గురువారం నాడు ఏపీఎం ఇందిర గారికి డ్వాక్రా సభ్యుల చేత వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ దళితులు కోల్పోయిన లక్షలాది రూపాయలను తక్షణమే రికవరీ చేయాలని కోరారు. సభ్యులు చెల్లించిన రుణాలను బ్యాంకులకు చేరకుండా మధ్యలోనే కాజేసిన సి సి, సంఘమిత్రలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని దళిత మహిళలు కోల్పోయిన నగదును తక్షణమే వారికి చెల్లించాలని డిమాండ్ చేశారు. కావేరి సంఘం సభ్యులు కే వి బి పురం లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో నాలుగు లక్షల 36 వేల రూపాయలు అప్పు ఉన్నప్పటికీ మేనేజర్ చేత నో డ్యూస్ సర్టిఫికెట్ ఇప్పించి నిబంధనలకు విరుద్ధంగా రాజుల కండ్రిగ లోనే ఎస్బిఐ బ్యాంకులో రుణాలు ఇప్పించడం, కేవీబి పురం బ్యాంకులో చెల్లించాల్సిన అప్పులను సభ్యుల నుండి వసూలు చేసి సిబ్బంది కాజేశా రని మండిపడ్డారు.దళితులు రోజువారి కూలీనాలే చేసి మహిళా సంఘాలకు చెల్లించుకున్న సొమ్ముతో వెలుగు సిబ్బంది ఇష్టాను సారంగా వ్యవహరించి వారి శ్రమను దోచుకున్నారని తెలిపారు. ఇంత జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించడం దారుణమన్నారు . ఈ సంఘటనపై కొందరు రాజకీయ నాయకులు అధికారులకు వత్తాసు పలకడం సోచనీయమన్నారు .తక్షణమే అధికారులు సమగ్ర విచారణ జరిపి సొమ్ము రికవరీ చేయాలని కోరారు అధికారులు స్పందించకపోతే మండల కార్యాలయం దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వగత్తూరులోని డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

# సీ కె కన్వెన్షన్ హాల్ నందు జరిగిన కళ్యాణ మహోత్సవానికి పలువురు ప్రముఖులు


## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖనేతలు



ప్రజాభూమి ప్రతినిధి:
శ్రీకాళహస్తి టౌన్

సీ. కె. కన్వెన్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా జరిగిన ప్రము ఖ పారిశ్రామిక వేత్త " కూసి వెంకట రామానుజ శ్రీనివాస్, కూసి వెంకట రామానుజ లక్ష్మీ శ్యామలమ్మ జేష్ఠ కుమారుడైన " చి: "కూసి వెంకట రామానుజ జస్వంత్" మరియు చి: సౌ: భా: "రావిళ్ళ తారక రాశ్య" యొక్క వివాహ మహోత్సవము అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ఇచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పీ ఎన్ మాధవ్ మరియు జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టరు కె లక్ష్మణ్ లతో పాటు కలసి పాల్గొన్న రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, సీనియర్ నేత కోలా గోవర్ధన్, శివ రాయల్, రేణిగుంట పట్టణ అధ్యక్షులు భీమవరం నరేష్, టీడీపీ పట్టణ నాయకులు వజ్రం కిశోర్ తదితరులు పాల్గొన్నారు

# కల్వకుంట్ల కవితకు రేణిగుంట ఎయిర్ పోర్ట్ లో ఘనస్వాగతం లభించింది



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత గురువారం హైదరాబాదు నుండి రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆమెకు అభిమానులు పుష్ప గుచ్చాలతో, కర్పూర హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నాపై కేసులు పెట్టి నాలుగు సంవత్సరాలుగా నన్ను వేధింపులకు గురి చేశారని, ఆ దేవుని దయవల్ల సత్యం నా వైపు ఉండడంతో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కేసును కొట్టి వేసిందని, వెంకటేశ్వర స్వామి వారి దగ్గరకి కాలినడకన వస్తామని మొక్కు ఉందని, క్లీన్ చిట్ రావడంతో మొక్కులు చెల్లించుకునేందుకు, మా కుటుంబ సభ్యులు మరియు జాగృతి కుటుంబ సభ్యులు మొక్కు తీర్చుకునేదానికి రావడం జరిగిందన్నారు.ఆంధ్రాలో ఉన్న అన్నదమ్ములు, నా శ్రేయోభిలాషులు ఎయిర్పోర్టుకు వచ్చినందుకు ,అందరికీ మనస్పూర్తిగా నమస్కారములు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. కోర్టుక్లీన్ చిట్ తర్వాత ఏదైతే పొలిటికల్ పార్టీ పెట్టాలనుకుంటున్నామో ఆ స్వామివారి ఆశీస్సులు మా పై ఉంటాయని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం రోడ్డు మార్గాన అలిపిరికి బయలుదేరి వెళ్లారు.

# ఇంటింటికి పారిశ్రామికవేత్తలను చేయటమంటే ఉన్న ఉపాధిని పోగొట్టడమా???

- ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు
- 562వ రోజుకు చేరుకున్న శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల రిలే దీక్షలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ఇంటింటికి పారిశ్రామికవేత్తలుగా ఏపీ ప్రజలను చేయడమే తన లక్ష్యంగా ప్రకటించుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి 562 రోజులుగా తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం వద్ద రిలే దీక్షలు చేస్తున్న 32 కుటుంబాల చిరు వ్యాపారుల రోదన ఎందుకు వినపడలేదని ప్రశ్నించారు. గురువారం నాటి ఉదయం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ఎదురుగా శ్రీవారి మెట్టు చిరు వ్యాపారులు 562 రోజులుగా సాగిస్తున్న రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి శ్రీవారి మెట్టు మార్గంలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న 32 కుటుంబాలను వీధులు పాలు చేసిందని సంబంధం లేని సాకులు చెబుతూ ఈ కుటుంబాల పట్ల వివక్ష చూపుతున్నదని ఆయన ఆరోపించారు. సోడాలు, సమోసాలు, టీలు అమ్ముకునే చిరు వ్యాపారులు 25 ఏళ్లుగా శ్రీవారి మెట్టు మార్గంలో జీవనం సాగిస్తున్నారని వారికి శాశ్వత లైసెన్సులు ఇచ్చి ఆదుకోవాల్సింది పోయి... పులిని సాకుగా చూపి గత రెండేళ్లుగా వ్యాపారాలకు పోనివ్వకుండా అడ్డుకుంటున్నారని టీటీడీ అధికారులపై విమర్శలు గుప్పించారు. పులి అలిపిరి మార్గంలో కనబడి బాలికను చంపితే శ్రీవారి మెట్టు మార్గంలో చిరు వ్యాపారులను ఆపివేయటం ఏ రకంగా సమంజసమని ప్రశ్నించారు. పులి కనపడిన అలిపిరి మార్గంలో అన్ని రకాల వ్యాపారాలు సవ్యంగా సాగుతున్నాయని అదనంగా అటవీ విభాగం వారు తెరిచిన కొత్త షాపులు కూడా ఉన్నాయని ఆరోపించారు. పాతికేళ్లకు పైబడి శ్రీవారి మెట్టు మార్గాన్ని నమ్ముకుని చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారి పట్ల టిటిడి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నదని రాజకీయ కారణాలతో వేధిస్తున్నదని విమర్శించారు. శ్రీవారి మెట్టు మార్గంలో వ్యాపారులను తరిమివేసి తమ వాళ్లకు కట్టబెట్టుకోవడమే లక్ష్యంగా అధికార పార్టీ నాయకులు పేదల జీవితాలతో చెలగాటమాడటం సమంజసమా? అని ప్రశ్నించారు. టీటీడీ చైర్మన్ గా బిఆర్ నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టిన మొదటి బోర్డు సమావేశంలోనే శ్రీవారి మెట్టు వ్యాపారుల సమస్యను పరిష్కరించామని ప్రకటించారని ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదని తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన టీటీడీ కార్యనిర్వహణాధికారి ముద్దాడ రవిచంద్ర ఈ పేద వ్యాపారుల పట్ల సానుకూల దృక్పథంతో స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ లాంటి ధార్మిక సంస్థ ఎదురుగా 562 రోజులుగా పేదలు న్యాయంకై దీక్షలు చేపట్టటం సమంజసం కాదని, ధర్మాన్ని రక్షించండి ఆ ధర్మమే మిమ్మల్ని కాపాడుతుంది అనే టిటిడి ఎదురుగా ధర్మంకై పేదలు రోజులు తరబడి దీక్షా శిబిరాల్లో కూర్చోవడం నాగరిక సమాజంలో తలదించుకోవాల్సిన అంశమని టీటీడీ పెద్దలు ఇప్పటికైనా స్పందించి ముందు ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, జిల్లా అధ్యక్షులు ఎస్ జయచంద్ర, శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మధు, చిట్టిబాబు, యుగంధర్, చిరంజీవి, ప్రకాష్, నర్సింహులు, రాంబాబు, కృష్ణమూర్తి, రాజశేఖర్ మునెయ్య తదితరులతో పాటు బాధిత కుటుంబాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.



# మండలి చైర్మన్ పై మంత్రులు, టీడీపీ ఎమ్మెల్సీల ప్రవర్తన అవమానకరం

- మంత్రి అచ్చెన్నాయుడిని బర్తరఫ్ చేయాలి
- గౌరవమైన పదవుల్లో ఉన్న చైర్మన్ ని కించపరచటం చట్టరీత్యా నేరం
- వైయస్సార్సీపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చింతా రాజేంద్ర డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శాసన మండలిలో చోటుచేసుకున్న ఘటనల కారణంగా ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుందని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చింతా రాజేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు పట్ల మంత్రులు, టీడీపీ సభ్యులు అమానవీయంగా, అవమానకరంగా ప్రవర్తించారని. గురువారం ప్రకటనలో మండిప డ్డారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిని గౌరవించాల్సింది పోయి కులం, మతం పేరుతో లక్ష్యంగా చేసుకోవడం చట్టసభల సంస్కృతికి విరు ద్ధమన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకే ఈ దాడులు జరిగాయని స్పష్టమైందని ఆరోపించారు. మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు యాదృ చ్ఛికం కాదని, దీనివెనుక స్పష్టమైన దురుద్దేశం ఉం దన్నారు. మంత్రి లోకేశ్ సభలో ఉండగానే ఈ ఘటన జరిగిందన్నారు. రాజ్యాంగ బద్ధమైన పద విలో ఉన్న దళిత వ్యక్తిని మతం, కులం పేరుతో అవమానించడం కేవలం వ్యక్తిగత దాడి మాత్రమే కాకుండా సామాజిక న్యాయం, సమానత్వంపై దాడి అని స్పష్టం చేశారు. చైర్మన్ ను ఏ మతానికి చెందిన వారు అని ప్రశ్నించడం చట్టసభల గౌరవాన్ని మంటగలిపిందని పేర్కొన్నారు. తిరుమల లడ్డూ వ్యవ హారాన్ని రాజకీయ దుమారంగా మార్చి.. ఆ నీడలో హెరిటేజ్ ఫుడ్స్ అనుమానాస్పద లావాదేవీలపై వస్తున్న ఆరోపణలను దారి మళ్లించేందుకు అధికార పక్షం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తిరుమల నెయ్యి కొనుగోళ్లలో అవకతవకలపై ఆధారాలతో ప్రశ్నలు లేవనెత్తగానే అధికార పక్షం అసహనానికి లోనైందన్నారు. మార్కెట్ ధరకంటే అధిక ధరలకు నెయ్యిని సరఫరా చేస్తూ హెరిటేజ్ యూనిట్ ద్వారా లాభాలు పొందుతున్నారనే అంశాలపై సమాధానం చెప్పలేక పోయినందుకే సభను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. మండలిని వారి చేతుల్లోకి తీసుకోవాలన్న దురుద్దే శంతోనే వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరంగా వ్యవహరించిన మంత్రి అచ్చెన్నాయుడిపై తక్షణ చర్యలు తీసుకుని, ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని. వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చింతా రాజేంద్ర డిమాండ్ చేశారు.

# స్విమ్స్ కార్మికులకు తక్షణం వేతనాలు పెంచాలి

## శానిటేషన్ హోదాను రద్దు చేసి వార్డుబాయ్‌లుగా పరిగణించాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి :తిరుపతి

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ వద్ద స్విమ్స్ కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు నేడు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన వి. శ్రీనివాసరావు కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్విమ్స్‌లో పనిచేస్తున్న కార్మికులు అడుగుతున్న డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవని, యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత నాలుగేళ్లుగా సుమారు ఎనిమిది వందల మంది కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, పరిష్కారం చూపకుండా కాలయాపన చేయడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. పేద కార్మికుల సమస్యలను ఇంతకాలం పెండింగ్‌లో ఉంచడం యాజమాన్య నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. వెంటనే తిరుమల తిరుపతి దేవస్థానాలు యాజమాన్యం జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. స్విమ్స్‌లో పనిచేస్తున్న కార్మికులు వాస్తవానికి వార్డుబాయ్‌లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వారిని శానిటేషన్ కార్మికులుగా చూపించి తక్కువ వేతనాలు చెల్లించడం అన్యాయమని వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. శానిటేషన్ హోదాను రద్దు చేసి వారిని వార్డుబాయ్‌లుగా పరిగణించి తగిన వేతనాలు చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. అధికారులు గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కూడా డిమాండ్ చేశారు. స్విమ్స్ వంటి ప్రముఖ వైద్య సంస్థలో దళితులు, మహిళలు అధిక సంఖ్యలో పనిచేస్తున్న కార్మికులపై ఇలాంటి వివక్షత చూపించడం సమంజసం కాదని ఆయన అన్నారు. పేద, కష్టజీవి కార్మికుల శ్రమపై ఆసుపత్రి సేవలు కొనసాగుతుండగా, వారి సమస్యలను పట్టించుకోకపోవడం ప్రభుత్వ పాలనా విధానంపై ప్రశ్నలు తలెత్తిస్తున్నదన్నారు. స్విమ్స్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని, హోదా మార్పు చేసి వార్డుబాయ్‌లుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం ఆలస్యం చేస్తే ఉద్యమం మరింత విస్తరించే పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. కార్మికుల హక్కుల సాధన కోసం సిపిఎం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వి. శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు ఎస్ జయచంద్ర, సిఐటియు నేతలు కే వేణుగోపాల్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్ మాధవ్, నగర అధ్యక్షురాలు పి బుజ్జి, స్విమ్స్ వర్కర్స్ జి రవి బి.సూరి గోపి మునికృష్ణ వెంకటేష్ జయమ్మ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పంగూరు పాఠశాలకు ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామ వాస్తులు డాక్టర్ గంగలపుడి గిరిధర్ రెడ్డి భారీ వితరణ...





ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

పంగూరు, మార్చి 05: విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని నిరూపిస్తూ, చిందెపల్లి గ్రామ నివాసి డాక్టర్ గంగలపుడి గిరిధర్ రెడ్డి. పంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి భారీ విరాళాన్ని అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆయన చేసిన ఈ సాయం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలకు అందిన వస్తువుల వివరాలు: విద్యార్థుల సమగ్ర వికాసం కోసం గిరిధర్ రెడ్డి . ఈ క్రింది వసతులను కల్పించారు: సైన్స్ ల్యాబ్ మెటీరియల్: విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకోవడానికి అవసరమైన సైన్స్ పరికరాలు. లైబ్రరీ పుస్తకాలు: విజ్ఞానాన్ని పెంపొందించేలా వివిధ రకాల పుస్తకాలు. సరస్వతీ దేవి విగ్రహం: విద్యా దేవత ఆశీస్సులు విద్యార్థులకు ఉండాలని పాఠశాల ఆవరణలో ప్రతిష్ఠించేందుకు విగ్రహం. స్టేజ్ నిర్మాణం: పాఠశాల సాంస్కృతిక కార్యక్రమాలు, సభలు నిర్వహించుకోవడానికి శాశ్వత వేదిక నిర్మాణం. గ్రామస్తుల కృతజ్ఞతలు: విద్యార్థులపై ఉన్న ప్రేమతో డాక్టర్ గిరిధర్ రెడ్డి .ముందుకు రావడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ వసతుల వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సౌకర్యాలు అందుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్ మాస్టర్ వి.నాసిర్ హుస్సేన్ సి.ఆర్.పి. సురేష్‌బాబు .ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
శుక్రవారం 06 మార్చి 2025

# జనాభా గణన ప్రక్రియ ముగింపు శిక్షణా కార్యక్రమశీలో పాల్గొన్న జనగణన డైరెక్టర్ కె.నివాస్ ఐ ఎ ఎస్ , జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్.

## జన గణన కార్యక్రమం దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైనది: జనగణన డైరెక్టర్ కె.నివాస్

## జనగణన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహించి విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారి డా.ఎస్.వెంకటేశ్వర్.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 16 వ జన గణన కార్యక్రమం దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన ప్రక్రియని, ప్రతి ఒక్క వ్యక్తిని ఖచ్చితంగా లెక్కించడం అవసరమని జనగణన డైరెక్టర్ కె.నివాస్ ఐఏఎస్ పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక ఎస్ వి యూనివర్సిటీ లోని ప్రకాశం భవన్ లో ఏర్పాటు చేసిన మొదటి దశ 'గృహాల జాబితా మరియు గృహ వసతుల గణన' శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో జనగణన డైరెక్టర్ కె.నివాస్ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగణన డైరెక్టర్ మాట్లాడుతూ....జనగణన కార్యక్రమం దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ప్రతి ఒక్క వ్యక్తిని ఖచ్చితంగా లెక్కించడం అవసరమన్నారు. జన గణన ద్వారా సేకరించే ప్రతి సమాచారం దేశం, రాష్ట్రం, జిల్లా మరియు గ్రామ అభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యమైనదని పేర్కొన్నారు. ఒక రాష్ట్రం లేదా దేశం అభివృద్ధిని అంచనా వేయడానికి ప్రపంచవ్యాప్తంగా అత్యంత విశ్వసనీయమైన ఆధారం జనగణన మాత్రమే అని తెలిపారు. అక్షరాస్యత రేటు, లింగ నిష్పత్తి, జనాభా సంఖ్య వంటి కీలక అంశాలు అన్నీ జన గణన ఆధారంగానే నిర్ణయించబడతాయని ప్రతి ఎన్యూమరేటర్ సేకరించే సమాచారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియ 1872 సంవత్సరం నుంచి కొనసాగుతుండగా ఇప్పటి వరకు అనేక సార్లు నిర్వహించబడిందని, ప్రతి దశలోనూ దేశ ప్రణాళికలు



రూపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే ఆర్థిక నిధుల కేటాయింపులో కూడా జనాభా ఒక ప్రధాన ప్రమాణంగా ఉండటంతో ప్రతి వ్యక్తిని లెక్కించడం చాలా ముఖ్యమని వివరించారు. ఎన్యూమరేటర్లు కొంతమంది వ్యక్తులను లెక్కించకుండా వదిలేస్తే అది పెద్ద మొత్తంలో జనాభా తగ్గినట్లుగా నమోదవుతుందని దీని ప్రభావంగా రాష్ట్రానికి రావాల్సిన వేల కోట్ల రూపాయల నిధులు తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈసారి జన గణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతుందని, అందువల్ల గతంలోలాగా ఫలితాలు రావడానికి ఎక్కువ సమయం పట్టదని, సాధారణంగా ఏడాది పట్టే ప్రక్రియ ఇప్పుడు డిజిటల్ విధానంలో సుమారు ఆరు నెలల్లోనే పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. కుల గణన (కాస్ట్ సెన్సస్) కూడా నిర్వహించబడనున్నందున అది సామాజిక న్యాయం సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సమాజంలోని



ప్రతి వర్గం యొక్క నిజమైన జనాభా వివరాలు తెలిసినప్పుడే సరైన ప్రాతినిధ్యం మరియు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం సాధ్యమవుతుందని వివరించారు. జన గణన కార్యక్రమాన్ని ప్రతి ఎన్యూమరేటర్ బాధ్యతగా తీసుకొని, ప్రతి ఒక వ్యక్తిని ఖచ్చితంగా లెక్కించాలన్నారు. ఈ ప్రక్రియను నిజమైన "నేషన్ బిల్డింగ్ ఎక్సర్సైజ్" గా భావించి అందరూ సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గత మూడు రోజులుగా జనగణన కార్యక్రమంపై ఎంతో శ్రద్ధగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, ట్రైనింగ్‌తో పాటు హ్యాండ్స్-ఆన్ సెషన్స్ కూడా చిన్న చిన్న గ్రూపులుగా నిర్వహించడం జరిగిందన్నారు. మన జిల్లాను ప్రత్యేకంగా ఎంపిక చేసి ఈ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఈ జన గణన ఆపరేషన్‌కు ఎంత ప్రాముఖ్యత కలదో మనందరికీ స్పష్టంగా తెలుస్తోందన్నారు. చట్టబద్ధమైన ఈ జనగణన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకని అత్యంత నిబద్ధతతో నిర్వహించాలని, ముఖ్యంగా చార్జ్ ఆఫీసర్స్ పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. క్షేత్ర స్థాయిలో వచ్చే సందేహాలను చార్జ్ ఆఫీసర్స్ ముందుగా పరిష్కరించేలా సబ్జెక్ట్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి చిన్న సమస్యకైనా ఉన్నతాధికారులను సంప్రదించాల్సిన అవసరం లేకుండాస్వయంగా ఎన్యూమరేటర్లకు మార్గనిర్దేశనం చేయగలిగేలా ఉండాలన్నారు. జన గణన కార్యక్రమం ప్రారంభానికి ఇప్పుడు చాలా తక్కువ సమయం మాత్రమే ఉందని ఏప్రిల్ 16 నుండి సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రారంభమవుతుందని , మే 1 నుండి హౌస్ లిస్టింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని అందువల్ల అందించే మెటీరియల్‌ను పూర్తిగా అధ్యయనం చేసి, ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైజర్స్‌కు చార్జ్ ఆఫీసర్లలు సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. జన గణన సమయంలో ముఖ్యమైన అంశం ప్రజల నమ్మకమని ప్రతి ఇంటి వద్దకు వెళ్లే సమయంలో వారు చెప్పే సమాచారాన్ని గౌరవంగా స్వీకరించాలని వారి వ్యక్తిగత వివరాలు ఎటువంటి ఇతర ప్రయోజనాలకు ఉపయోగించబడవని వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారు చెప్పిన సమాచారాన్ని నిజాయితీగా నమోదు చేసి స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖుల సహకారం కూడా తీసుకుంటే మంచి డేటా సేకరించడం సులభం అవుతుందన్నారు. జన గణన చేపట్టనున్న ప్రాంతాలలో ముందుగానే సమాచారం ఇవ్వాలని వాట్సాప్ గ్రూపులు వంటి ఆధునిక కమ్యూనికేషన్ మార్గాలను ఉపయోగించి, ఏ రోజు మరియు ఏ సమయానికి మీరు వారి ప్రాంతానికి వస్తున్నారో ముందుగా తెలియజేస్తే ప్రజలు అందుబాటులో ఉంటారని తద్వారా ప్రతి వ్యక్తిని జనగణనలో నమోదు చేయవచ్చున్నారు. ఎన్యూమరేటర్ లు మరియు సూపర్వైజర్ లు క్షేత్ర స్థాయిలో చేసే పనిని చార్జ్ ఆఫీసర్లు సమర్థవంతంగా పర్యవేక్షించాలని, వారిపై అనవసర ఒత్తిడి లేకుండా, సానుకూలంగా ప్రోత్సహిస్తూ పనిచేయిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమానికి తగిన రీతిలో పారితోషికం మరియు ఇతర సదుపాయాలు కల్పిస్తోందని, ఇది అందరికీ ఒక ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. జన గణన చేపట్టే ముందు మొదటగా హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ కార్యకలాపాలపై పూర్తి దృష్టి పెట్టాలని తర్వాతి దశలో జరిగే పాపులేషన్ ఎన్యూమరేషన్‌కు ఇంకా సమయం ఉందన్నారు. ఈ ట్రైనింగ్ నిర్వహణ ద్వారా మీరు అందరూ జన గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలరనే నమ్మకం ఏర్పడిందని తిరుపతి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పూర్తిగా సమన్వయంతో, ఎటువంటి తప్పులు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. నరసింహులు, తిరుపతి, సూళ్ళురుపేట ఆర్.డి.ఓ లు రామ్మోహన్, దేవేంద్ర రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తాసిల్దారులు , ఎం.పి.డి.ఓ లు, జనగణన టీం లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే పేదరికం దూరం-ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## -ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి రూరల్



"చదువు ఒక్కటే పేదరికం అనే చీకటిని చీల్చుతూ వెలుగులు నింపే ఆయుధం. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే తల్లిదండ్రుల కలలు సాకారమవుతాయి" అని ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు పిలుపునిచ్చారు. గత తొమ్మిదేళ్లుగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో విద్యా సామాగ్రిని పంపిణీ చేస్తూ తన సేవా గుణాన్ని చాటుకుంటున్న ఆయన, గురువారం శ్రీకాళహస్తి మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 246 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. "విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి. కష్టపడి చదివి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడమే మీరు నాకు ఇచ్చే అసలైన బహుమతి." అని ఈ సందర్భంగా యల్లంపాటి కోటేశ్వరబాబు విద్యార్థులకు ఉద్బోధించారు.

తొమ్మిదేళ్లుగా నిరంతర సేవాయజ్ఞం : పరీక్షల సమయంలో పేద విద్యార్థులకు భరోసానివ్వాలనే లక్ష్యంతో కోటేశ్వరబాబు ఈ కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహిస్తున్నారు. కేవలం శ్రీకాళహస్తికే పరిమితం కాకుండా తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాలతో పాటు సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీపురం మండలంలో కూడా వందలాది మంది విద్యార్థులకు ఆయన అండగా నిలుస్తున్నారు.

విద్యార్థులకు అండగా... శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరు, అక్కుర్తి, ముచ్చువోలు, వాంవల్లి, వెలంపాడు, ఓబులాయిపల్లి, రాచగున్నేరి, తొండమనాడు, ఎగువ వీధి ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం మార్కుల కోసం కాకుండా, విలువల గల మనుషులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఒక జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, సామాజిక స్పృహతో విద్యార్థుల భవిష్యత్తు కోసం కోటేశ్వరబాబు చేస్తున్న కృషిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు.

# రామచంద్రాపురం మండలంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పర్యటన

## నెత్తకుప్పంలో వైస్‌ఎంపీపీ కుమార్తె వివాహ నిశ్చితార్థంకు హాజరు

## కొత్తవేపకుప్పంలో నూతన దంపతులకు శుభాకాంక్షలు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గురువారం రామచంద్రాపురం మండలంలో పర్యటించారు. ముందుగా నెత్తకుప్పంకు చేరుకుని మండల వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబుల కుమార్తె రేపల్లె దివ్య వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డితో పాటు మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి భాను కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దామోదర్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, మండల స్టూడెంట్ విభాగం యశ్వంత్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, మండల



వాణిజ్య విభాగ అధ్యక్షులు హిమాల్ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి అశోక్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు సెందిల్ కుమార్, నెత్తకుప్పం పంచాయతీ అధ్యక్షులు శశికాంత్‌లతో కలసి అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శశికాంత్ తండ్రి రూపసుందర్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకుని ఆ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అలాగే ఇటీవల మరణించిన నెత్తకుప్పం పంచాయతీ పార్టీ నాయకులు మధు సూదన్‌రావు ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కొత్త వేపకుప్పంలో... మండల వైఎస్ఆర్‌సీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు హిమాల్‌రెడ్డి అన్న కుమారుడు చరణ్‌రెడ్డి, హేమ దంపతులకు ఇటీవల వివాహం జరిగింది. వివాహ సమయంలో చెవిరెడ్డి కుటుంబం అందుబాటులో లేనందున హాజరు కాలేదు. దీంతో గురువారం కొత్తవేపకుప్పం గ్రామానికి వెళ్లి నూతన దంపతులకు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## మహిళా దినోత్సవం వారోత్సవాలు

# "మహిళా స్ఫూర్తిదాయకమైన సినిమాల ప్రదర్శన"

ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు నేతృత్వంలో చిత్తూరు మహిళా ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు "మహిళా దినోత్సవ వారోత్సవాలు" ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారంచిత్తూరు పట్టణములోని రాజా= మరియు ర్యాంకర్స్ పాఠశాల నందు విద్యార్థినులకు "మహిళా స్ఫూర్తిదాయకమైన సినిమాల ప్రదర్శన చేసారు.బిలి చిత్తూరు పట్టణంలోని పిసిఆర్ మరియు ర్యాంకర్స్ పాఠశాల నందు విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా మహిళా స్ఫూర్తిదాయకమైన సినిమాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థినులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, మహిళా సాధికారితపై అవగాహన పెంచడం లక్ష్యంగా నిర్వహించారు. ఈ చిత్రాల ద్వారా మహిళలు సమాజంలో ఎదుర్కొనే సవాళ్లు, వారి విజయగాథలు,



పట్టుదల, శక్తి, సామర్థ్యాలను విద్యార్థినులకు తెలియజేయడం జరిగింది. విద్యార్థినులు ఈ చిత్రాలను ఆసక్తిగా వీక్షించి, వీటి ద్వారా తమ లక్ష్యాలను సాధించేందుకు దోహద పడుతుంది. మహిళా సాధికారితకు, సమానత్వానికి సంబంధించిన సందేశాలను ఈ చిత్రాల ద్వారా విద్యార్థినులు సులభంగా గ్రహించారని ఇన్స్పెక్టర్ తెలిపారు. మార్చి 8వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఈ తరహా కార్యక్రమాలు మహిళలకు శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయరక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్.,తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ తో పాటు మహిళా స్టేషన్ ఎస్.ఐ. శివశంకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కలంకారీ కళాకారుడికి రాష్ట్రపతి చేతుల మీదగా వంశీ కృష్ణ కి సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణంలోని బీబీ అగ్రహారం లో ఉంటున్న కలంకారీ కళాకారుడు వంశీకృష్ణకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. 24న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా గౌరవ పురస్కారం అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యాచరణలో భాగంగా రాష్ట్రపతి భవన్లో వందేళ్లుగా ఉన్న చిత్రపటాల స్థానంలో శ్రీకాళహస్తి కలంకారీ డిజైన్లను ఏర్పాటు చేశారు. ఇందుకోసం శ్రీకాళహస్తి నుంచి ఎంపికైన 21 మంది కళాకారులలో వంశీకృష్ణ ఒకడు . వీరు రూపొందించిన అద్భుతమైన కలంకారీ చిత్రపటాలను రాష్ట్రపతి స్వయంగా పరిశీలించి, కళాకారుల ప్రతిభను అభినందిస్తూ షీల్డులతో సత్కరించారు. ఉపాధిపురస్కారం అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది కి మహిళలకు నేర్పిస్తూ వారికి ఉపాధి కల్పిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. సాధికారతకు అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పలువురులు వంశీకృష్ణను అభినందించారు

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి సిపిఐ

## -మించల శివకుమార్ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి తిరుపతి నగరంలో ఏప్రిల్ లో జరిగే అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు ముళ్ళపూడి ఎస్టి కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో గడపగడపకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ముఖ్య అతిథులుగా సిపిఐ నాయకులు మించల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు ఎఐటియుసి నాయకత్వం లో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలలో అత్యంత ప్రధానమైన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్ణయించి 2025 నవంబర్ 21 నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు దీనివలన పారిశ్రామిక వివాదాల చట్టం ఫ్యాక్టరీస్ యాక్టు కార్మిక నష్టపరిహార చట్టం వంటి ముఖ్యమైన చట్టాలు రద్దు చేయబడతాయి అన్నారు కార్మిక సంఘాలు పెట్టుకోవాలన్నా తమ కోర్కెల కోసం సమ్మెలు చేయాలన్నా అవకాశం లేని విధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడలను రూపొందించిదని ఆవేదన వ్యక్తం చేశారు ఏప్రిల్ నుండి అమల్లోకి వచ్చే నాలుగు కార్మిక కోడ్ లు రూపొందించారని నాలుగు 4 కోడ్ లను రద్దు చేయాలని అప్పటివరకు పార్టీ ప్రజా సంఘాలు ఆందోళనలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు తిరుపతిలో జరిగే మహాసభలకు అన్ని కార్మిక వర్గాలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బత్తెమ్మ సీనయ్య లక్ష్మమ్మ అంకమ్మ కాంతమ్మ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా సాయుధ దళం కార్యాలయం వెలుపల చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ప్రజాభూమి ప్రతినిధి ,చిత్తూరు



వేసవి కాలంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో, చిత్తూరు జిల్లా సాయుధ దళం కార్యాలయం వెలుపల ఏ.ఆర్. పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని జిల్లా ఎస్పీ తుషార్



డూడి, గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పెరుగుతున్న ఎండల కారణంగా ప్రజలకు చల్లని నీరు అందించడం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం పోలీసు సుజల వాటర్ ప్లాంట్ నుండి శుద్ధి చేసిన త్రాగునీటిని ఈ చలివేంద్రం ద్వారా అందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉపశమనం కలిగించడంతో పాటు, పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్. శదేవదాస్, ఏ.ఆర్. డి.ఎస్పీ చిన్ని కృష్ణ, ఎస్.బి. ఇన్స్పెక్టర్ శ్రీ మురళీమోహన్, మహిళా ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు, ఆర్.ఐ.లు శ్రీ సుధాకర్, చంద్రశేఖర్, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఉదయ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కమలాకర్ రెడ్డికి నివాళులు అర్పించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

ప్రజా భూమీ ప్రతినిధి తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం చిగురువాడ గ్రామ పంచాయతీ పాపిరెడ్డిపురంకు చెందిన బండి కమలాకర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న



వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆ ఇంటి వద్దకు చేరుకుని మృతుని పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారుడు బాలు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గ్రామంలో కనిపించిన పెద్దలు అందరినీ ఆప్యాయం పలుకరించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నివాళులు అర్పించిన వారిలో వైఎస్ఆర్సీపీ గ్రామ పంచాయతీ అధ్యక్షులు ముచ్చేలి ధరణీకుమార్రెడ్డితో పాటు గ్రామస్తులు వున్నారు.

## రూ.16037కోట్లతో జిల్లా రుణ ప్రణాళిక - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.16037 కోట్లతో జిల్లా రుణ ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. నాబార్డు రూపొందించిన రుణ ప్రణాళికను బ్యాంకర్ల సమక్షంలో గురువారం ఆవిష్కరించారు. స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు బ్యాంకర్లతో సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ నాబార్డ్ వారు రూపొందించిన వార్షిక ప్రణాళికను ఆవిష్కరించారు. చిత్తూరు, పీఎల్పీ 2026-27 సంవత్సరానికి సంబంధించి రంగాల వారీగా రుణ లక్ష్యాలను నిర్ణయించారు. ప్రాధాన్యతా రంగాల్లో మొత్తం రూ.16,03,764.16 లక్షల రుణ ప్రణాళికను రూపొందించారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఫార్మ్ క్రెడిట్ కింద రూ.9,41,096.92 లక్షలు కేటాయించారు. ఇందులో పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ మరియు అనుబంధ కార్యకలాపాల వర్కింగ్ క్యాపిటల్ రుణాలకు రూ.6,05,661.45 లక్షలు, వ్యవసాయం,అనుబంధ కార్యకలాపాలకు టర్మ్ లోన్లకు రూ.3,35,435.47 లక్షలు కేటాయించారు. వ్యవసాయ మౌలిక వసతులకు రూ.26,984.24 లక్షలు, అనుబంధ కార్యకలాపాలకు రూ.23,401.00 లక్షలు ప్రతిపాదించారు. వ్యవసాయం మొత్తంగా రూ.9,91,482.16 లక్షల క్రెడిట్ సామర్థ్యాన్ని అంచనా వేశారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) రూ.3,43,935.00 లక్షలు, ఎగుమతి రుణాలకు రూ.6,300.00 లక్షలు, విద్యారంగానికి రూ.35,100.00 లక్షలు, గృహ నిర్మాణానికి రూ.44,965.00 లక్షలు కేటాయించారు. సామాజిక మౌలిక వసతులకు రూ.7,712.00 లక్షలు, పునరుత్పాదక శక్తి రంగానికి రూ.98,640.00 లక్షలు, ఇతర రంగాలకు రూ.75,630.00 లక్షలు ప్రతిపాదించారు. మొత్తం ప్రాధాన్యతా రంగ రుణ ప్రణాళిక రూ.16,03,764.16 లక్షలుగా నిర్ణయించబడింది. వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు మరియు పునరుత్పాదక శక్తి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా జిల్లా ఆర్థికాభివృద్ధికి ఊతం కల్పించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం హరీష్, ఆర్ బి ఎల్ డి ఓ రోహిత్, నాబార్డ్ జిఎం సునీల్, కన్వీనర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్షిప్ పరీక్షల్లో సత్తా చాటిన కేవీబి పురం మండలం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు




ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

మండలంలోని కేవీబి పురం ఉన్నత పాఠశాల, రాగిగుంట ఉన్నత పాఠశాల, కాలంగి ఉన్నత పాఠశాల, ఏ వి ఎం ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎన్ ఎం ఎం ఎస్ (నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్) పరీక్షల్లో సత్తా చాటడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రపంచస్థాయి పోటీలకు అలాగే వారిలోని ప్రతిభను వెలికతీస్తూ ఉన్నత చదువులు చదవడానికి దోహదపడేలా చేస్తుందని మండల విద్యాశాఖ అధికారి వారు చెప్పడం జరిగింది. ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్షిప్లో ఎవరైతే అర్హులవుతారో 8 వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకు ప్రతి సంవత్సరం 20,000 వేల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని అలాగే ఎవరైతే విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి ఆసక్తి చూపుతారో వారికి ఈ యొక్క ఎన్ ఎం ఎం ఎస్ కార్యక్రమం చాలా ఉపయోగకరమైనదని చెప్పడం జరిగింది. ఈ యొక్క మెరిట్ స్కాలర్షిప్ పరీక్షల్లో కేవీబి పురం మండలానికి సంబంధించి 16 మంది విద్యార్థులు అర్హులైనట్టు మండల విద్యాశాఖ అధికారి ఆర్ రవికుమార్ వెల్లడించడం జరిగింది. ఇంతమంది విద్యార్థులు అర్హులై వారి వెనకనుంచి ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్, వెంకట కృష్ణయ్య, రవిచంద్ర , అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషిని అభినందించడం జరిగింది. ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షల్లో సత్తా చాటిన ప్రతి ఒక విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ ప్రతి ఒక్క విద్యార్థులను మెచ్చుకొనడం జరిగింది. స్కాలర్షిప్ పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులు తేజస్విని, హారిక , శాదిక్, సందీప్, వేదశ్రీ, సుదీక్ష , అక్షిత, తను శ్రీ, కిరణ్ కుమార్, తనూజ, ప్రశాంతి, దివ్య, లోకేష్ , పార్థసారథి.

## పంగురు జెడ్పీ హై స్కూల్‌కు రూ.3.50 లక్షల విరాళం


### శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి సేవ



ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

పొంగూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌కు శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి తన సొంత నిధులతో రూ.3,50,000 ఖర్చు చేసి సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు రేకుల షెడ్డుతో కూడిన శాశ్వత స్టేజ్‌ను నిర్మించి ప్రభుత్వ పాఠశాలకు అంకితం చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని తన తల్లిదండ్రులు కీర్తిశేషులు గంగలపూడి పుల్లారెడ్డి , సుందరమ్మ గారి జ్ఞాపకార్థంగా చేపట్టడం విశేషం. వివరాల్లోకి వెళితే, పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు స్కూల్‌లో స్టేజ్ అవసరాన్ని వివరించగా, వెంటనే స్పందించిన శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి “స్టేజ్ నిర్మాణం నా సొంత నిధులతో చేస్తాను” అంటూ ముందుకొచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సదుపాయాల కల్పనలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దాదాపు రూ.3.50 లక్షల వ్యయంతో రేకుల షెడ్డుతో కూడిన పక్కా స్టేజ్ నిర్మాణాన్ని పూర్తి చేసి, పాఠశాల ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం స్టేజ్‌ను విద్యార్థులకు అంకితం చేస్తూ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సరైన ప్రోత్సాహం ఇస్తే వారు జాతీయ స్థాయిలో రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం అవుతారని తెలిపారు. వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇంతకుముందు ఎండలోనే కార్యక్రమాలు నిర్వహించాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్త స్టేజ్‌తో ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు సౌకర్యంగా నిర్వహించుకోగలమని తెలిపారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలకు ఈ సదుపాయాలను అంకితం చేసిన శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి గారి సేవా భావం అందరికీ ఆదర్శంగా నిలిచింది తెలియజేసినారు

## సంజీవిని” ప్రాజెక్ట్ పటిష్టంగా అమలు చేయాలి-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు::

పుంగనూరు నియోజకవర్గంలో సంజీవిని” ప్రాజెక్ట్ పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోనే సమావేశ మందిరంలో పుంగనూరు నియోజకవర్గానికి సంబంధించినసంజీవిని” ప్రాజెక్ట్ అమలపై సమీక్షించారు ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూచిత్తూరు జిల్లాలో సంజీవనిఫేజ్--2 విస్తరణ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గాల వారీగా మెడికల్ ఆఫీసర్లతో సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారుసంజీవిని సెంటర్ ద్వారా ఓపీ సేవలు, ఇంటి వద్ద నుంచే అపాయింట్మెంట్ సేవలు (హోమ్ అపాయింట్మెంట్ సర్వీసులు) మరియు రిఫరల్ సేవలు అందించబడతాయని తెలిపారు. నిపుణులైన డాక్టర్స్ తో ఆన్లైన్ సంప్రదింపులు మరియు ఈ సేవలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ వాటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సంజీవిని ద్వారా రోగుల డేటాను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం సులభమవుతుందని, దీంతో వైద్యులు రోగులతో ఎక్కువ సమయం గడపగలరని పేర్కొన్నారు. రోగుల గత వైద్య చరిత్ర (పేషెంట్ హిస్టరీ), గతంలో ఏ సమస్యతో వచ్చారో వంటి వివరాలను సులభంగా పరిశీలించవచ్చని తెలిపారు. అలాగే ఔషధాల స్టేటస్, వినియోగంలో ఉన్న మందుల వివరాలను కూడా పరిశీలించే అవకాశం ఉంటుందని వివరించారు.అదేవిధంగా ాూ× ఆధారిత “అంబియంట్ లిసనింగ్” టెక్నాలజీ, వ్యాధుల ఫాలో-అప్, అలాగే వ్యాధుల భారాన్ని అంచనా వేయడం వంటి అంశాలపై కూడా వివరించారు. ప్రస్తుతం పుంగనూరు నియోజకవర్గంలోని 12 పీహెచ్‌సీలు / యూపీహెచ్‌సీలలో సంజీవిని సేవలు అమలులో ఉన్నాయని, వీటిలో 5 పీహెచ్‌సీలకు వి-పాడ్స్ ఎంపిక చేయబడినట్లు తెలిపారు.ప్రస్తుతం పుంగనూరు నియోజకవర్గం వేరే జిల్లాకు మారిన నేపథ్యంలో, ఇక్కడ సంజీవిని ప్రాజెక్ట్‌ను సమర్థవంతంగా అమలు చేసి, భవిష్యత్తులో అన్నమయ్య జిల్లాలో ప్రారంభమైనప్పుడు అక్కడి సిబ్బందికి శిక్షణలో సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.టి. సుధారాణి, డిపిఎంఒ డాక్టర్ ప్రవీణ కాన్స్టిట్యుయెన్సీ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్, సంజీవిని కోఆర్డినేటర్ ప్రసాద్ మరియు వివిధ పీహెచ్‌సీల వైద్యులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలి

- స్వయం ఉపాధి, పరిశ్రమలు ఏర్పాటుకు, రైతులను, మహిళా సంఘాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి విరివిగా రుణాలు అందజేయాలి
- రుణ లక్ష్యాల సాధనలో 100% నిర్వహించాలి-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- జాతీయ రహదారులలో ఉన్న ప్రతి ఏటీఎం ల వద్ద పటిష్టమైన భద్రత, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి-జిల్లా ఎస్పీతుషార్ డూడి




ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

జిల్లా సమగ్ర అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకమని ఈ దిశగా బ్యాంకర్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోనే నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి డిసిసి మరియు డిఎల్ఆర్ సి సమావేశం లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగంలో రైతులకు పంట పెట్టుబడిగా అవసరమైన పంట రుణాలు, షార్ట్ టర్మ్ క్రాప్ ప్రొడక్షన్ రుణాల మంజూరులో ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని ఆర్థిక అభివృద్ధిలో బ్యాంకుల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. పంట పెట్టుబడి సాయం కోసం రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు శ్రద్ధ చూపాలని సూచించారు.. జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక ఆర్థికంగా అభివృద్ధి చెందడం లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాల ద్వారా మేలు జరిగేలా అర్హులైన లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయాలనన్నారు.. పీఎం స్వనిధి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఇలా కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే పథకాలకు సంబంధించి జిల్లాలో ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని సూచించారు... అలాగే జిల్లాలో బ్యాంకుల శాఖలను పెంచమని సూచించారు. అనంతరం ఎస్పీతుషార్ డూడి మాట్లాడుతూ బ్యాంకు మరియు ఏటీఎం సెక్యూరిటీ వ్యవస్థను మరింత మెరుగుపరచాల్సిన అవసరాన్ని ఎస్పీ గారు ప్రస్తావించారు. ప్రస్తుతం ఉన్న సెక్యూరిటీ వ్యవస్థలో ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అలారమ్లు మరియు సెన్సార్లు సమర్థవంతంగా పనిచేయడం కోసం పరికరాలను సరికొత్తగా మార్చడం, సాంకేతికతను మెరుగుపరచడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సంబంధిత పోలీసులకు, డయల్ 100/112 లేదా పోలీస్ ఙ్ఞఞయిజూజూ నెంబర్ 9440900005 కు సమాచారం అందించాలని ఎస్పీ గారు సూచించారు. ఎల్‌డిఎం మట్లాడుతు జిల్లా లో ప్రాధాన్యతా రంగ రుణాలు11266 కోట్ల లక్ష్యానుకు గాను 13366 కోట్లు ఇవ్వడం జరిగింది అందులో వ్యవసాయం కి 9146.4 లక్ష్యానికి గాను 11848 ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం హరీశ్, ఆర్‌బీఐ ఎల్‌డీఓ రోహిత్, నాబార్డ్ డీడీఎం సునీల్, కన్వీనర్ ఇందిరా అలాగే వివిధ బ్యాంకుల అధికారులు వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, డిఆర్డిఏ పిడి, పిడి మెప్మా, జడ్పీ సీఈవో, ఇతర శాఖల అధికారులతో పాల్గొన్నారు

## చెరుకు రైతుల బకాయిలు చెల్లించాలి

### ప్రభుత్వం స్పందించకపోతే 16న ఆందోళనకు పిలుపు.



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించాల్సిన చెరుకు రైతుల బకాయాలను వెంటనే చెల్లించాలని నేతాజీల సంఘం అధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి సంయుక్త కార్యదర్శి దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని చెరుకు రైతులతో సమావేశాన్ని గురువారంనాడు ఫ్యాక్టరీ పరిధిలోని వెంకటేశ్వర స్వామి గుడి ఆవరణలో నిర్వహించారు ఈ సందర్భంగా నేతాజీ చెరుకురైతు సంఘం అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి సంయుక్త కార్యదర్శి దాసరి జనార్ధన్ లు మాట్లాడుతూ, చెరుకు రైతుల బకాయిలను గత ఆరు సంవత్సరాలుగా చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని యాజమాన్యంపై తగు చర్యలు తీసుకొని రైతుల బకాయిలు ఇప్పించడంలో గత వైసిపి ప్రభుత్వం, నేడు తెలుగు దేశీ ప్రభుత్వం రెండూకూడా విఫలమైనాయని వారు విమర్శించారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పుత్తూరు కేంద్రంగా ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో బకాయిలు చెల్లిస్తామని చెప్పి నేటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్న చెరుకు రైతుల బకాయిల చెల్లింపు పై ముఖ్యమంత్రి గానీ ప్రభుత్వ యంత్రాంగం గాని స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే చెరుకు రైతులకు రావాల్సిన బకాయిలపై ఈనెల 16వ తేదీన ఆందోళనకు పిలుపునిచ్చారు ఈ ఆందోళనకు చెరుకు ఫ్యాక్టరీ పరిధిలోని బకాయిలు రావాల్సిన రైతులందరూ పాల్గొని జయప్రదం చేసి బకాయిలు రాబట్టే విధంగా రూపొందించే పోరాట కార్యక్రమాల్లో నిరంతరం పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చెరుకు రైతులు అనంతశయనం గురశేఖర్ బాలయ్య షణ్ముగం కృష్ణయ్య చంద్రశేఖర్ మురళి గంగాధర్మం తదితరులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీ సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో, చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రిలోని టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ చంద్రగిరి మండలంలో పనిచేస్తున్న ఆంగన్‌వాడీ కార్యక



ర్తలు మరియు ఆంగన్‌వాడీ సహాయకులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ పి. ఆర్.ప్రదీప తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా మహిళల్లో వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన వైద్య అందించేలా చూడటం జరుగుతుందని తెలిపారు. ఇందులో ముఖ్యంగా ఓరల్, సర్వికల్, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టారు.అదేవిధంగా మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బ్లడ్ ప్రెషర్ మరియు షుగర్ పరీక్షలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలు తమ ఆరోగ్యంపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ పీవీ హేమంత్ కుమార్ , నర్స్ బి. అమరావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ.ధన యాదవ్, అంగన్వాడీ కార్యకర్తలు మరియు అంగన్వాడీ హెల్పేర్ లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం

**-యర్రావారిపాలెం కాస్తూరిభా భాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు అవగాహన కల్పించిన ఎస్ ఐ విశ్వనాధ్ లోకేష్**

ప్రజాభూమి ప్రతినిధి:యర్రావారిపాలెం.




తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని యర్రావారి పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ ఐ విశ్వనాధ్ లోకేష్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా యర్రావారిపాలెం కాస్తూరిభా భాలికల పాఠశాల లో ఎస్ ఐ లోకేష్ విద్యార్థినులకు నేటి సమాజంలో బాలికలు, మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యక్తిగత భద్రతా చైతన్యం, సైబర్ నేరాలు, పోక్సో చట్టం వంటి అంశాలపై ఎస్ ఐ క్షుణ్ణంగా వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తత, అపరిచితులపై విశ్వాసం పెట్టకూడదని, వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని సూచించారు అలాగే స్వీయరక్షణ పై అవగాహన కల్పిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా స్పందించే విధానాన్ని తెలిపారు.ప్రమాదకర పరిస్థితుల్లో ఎలా బయటపడాలి, సహాయం కోసం ఎలా అరవాలి, చుట్టుపక్కల వారిని ఎలా అప్రమత్తం చేయాలి వంటి విషయాలను వివరించారు.ఏదైనా వేధింపులు, అనుమానాస్పద ఘటనలు లేదా అత్యవసర పరిస్థితి ఎదురైనపుడు ముందుగా ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని, అవసరమైతే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. అత్యవసర సేవల నంబర్ 112 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థినుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా, తమ భద్రతపై బాధ్యతతో వ్యవహరించేలా చైతన్యం కల్పించారు,పోలీసులు మహిళల భద్రతకోసం ఎల్లప్పుడూ అప్రమత్తం గా ఉన్నామని ఎస్ ఐ లోకేష్ తెలిపారు.

## తిరుపతి రూరల్ మండలంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పర్యటన



ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలంలో జరిగిన పలు శుభకార్యాలకు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా



గాంధీపురం పంచాయతీలో నివాసముంటున్న టీటీడీ ఉద్యోగి విజయకు మార్‌రెడ్డికి చెందిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి ఎంపీపీ విడుదల మాదవరెడ్డి, పార్టీ నాయకులు తులసీరెడ్డి, కరమల వల్లీ, ఓబుల్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, శెంథిల్ కుమార్‌లు వున్నారు. ఆ తరువాత పేరూరు గ్రామానికి చెందిన చెవిరెడ్డి మునికుమార్ రెడ్డి కుమార్తె వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో తన తల్లి చెవిరెడ్డి లక్ష్మీతో కలసి హర్షిత్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కుటుంబీకులు, బంధువులతో సరదాగా మాట్లాడుతూ కాబోయే కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## బాలాలయం పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ బత్తలగిరి నాయుడు.....



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలో వెలిసిన శైవ క్షేత్రం శ్రీ ఆనందవల్లి సమేత పరశురామేశ్వర స్వామి దేవాలయం నందు నూతనంగా నిర్మించే బాలాలయం కార్యక్రమంలో ఈరోజు ఆలయ చైర్మన్ బత్తలగిరి నాయుడు. ఆలయ ఈవో రామచంద్రారెడ్డి. ప్రధాన అర్చకులు వంశీ శర్మ . ఆలయ సిబ్బంది. బాలాలయం కి పూజా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు నాయకులు ఆలయ సిబ్బంది వేద పండితులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేశారు. తదుపరి కార్యక్రమం....శ్రీ మాతృ దేవి విశ్వశాంతి ఆశ్రమం పెంచలకోన ఈ ఆశ్రమం అధినేత విజయ్ భరత్. విజయ్ గోకుల్. విజయ్ సౌమ్య. వారి ఆధ్వర్యంలో పరశురామేశ్వర స్వామి దేవాలయానికి ప్రతినిత్యం భక్తులు వస్తుంటారు కాబట్టి ఈ యొక్క దేవాలయానికి విచ్చేసిన భక్తులకు తాగునీటి సౌకర్యం శుభ్రంగా ఉండాలని ఉద్దేశంతో శ్రీ కరుణామయి ఆశ్రమం అధినేత వాటర్ ప్లాంట్ కు భూమి పూజ చేయడం జరిగింది. వారి యొక్క సహకారంతో వాటర్ ప్లాంట్ ను తొందరగా పూర్తి చేసి భక్తులకు ఉపయోగపడేలా చేస్తామని ఈ యొక్క అవకాశం ఇచ్చిన శ్రీ పరశురామేశ్వర స్వామి కి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని శ్రీ కరుణామయి ఆశ్రమం పెంచలకోన అధినేత విజయ్ భరత్. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు. ఆలయ ఈఓ రామచంద్రారెడ్డి. ప్రధాన అర్చకులు వంశీ శర్మ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యుగయుగాలుగా చెక్కుచెదరని తిరుమల లడ్డూ వైశిష్ట్యం - పొన్నా రవికుమార్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం, వేంకటాద్రి శ్రీనివాసుని దర్శనం ఎంత పుణ్యప్రదమో.. ఆ స్వామి నైవేద్యమైన 'తిరుమల లడ్డూ' స్వీకరణ కూడా అంతే పవిత్రం అని హిందూ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి పొన్నా రవికుమార్ అన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం వెనుక ఉన్న ఆధ్యాత్మిక చరిత్ర మరియు దాని విశిష్టతను వివరిస్తూ ఆయన ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు.చారిత్రక నేపథ్యం దిట్టం విశిష్టత పొన్నా రవికుమార్ మాట్లాడుతూ.. తిరుమల ఆలయ చరిత్రలో లడ్డూ ప్రసాదం ప్రవేశించి దాదాపు 300 ఏళ్లు దాటింది. 1715వ సంవత్సరం ఆగస్టు 2న మొదటిసారిగా స్వామివారికి లడ్డూను ప్రసాదంగా నివేదించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. నాటి నుంచి నేటి వరకు ఈ ప్రసాదం తయారీలో వాడే దినుసుల పరిమాణాన్ని 'దిట్టం' అని పిలుస్తారు. కాలం మారినా, ఈ రుచి మరియు పవిత్రత మారకపోవడం ఆ స్వామివారి లీల" అని కొనియాడారు.లడ్డూ వెనుక ఉన్న ఆధ్యాత్మిక కథనం.పాలు, నెయ్యి, బెల్లం, యాలకులు, ఎండు ద్రాక్ష, కలకండ మరియు స్వచ్ఛమైన శనగపిండి కలయికతో 'పోటు' (స్వామివారి వంటశాల)లో ఇది తయారవుతుంది.ఈ లడ్డూ కేవలం తినుబండారం కాదు. వేల ఏళ్ల నుంచి కోట్లాది సార్లు ఉచ్చరించబడిన 'ఓం నమో వేంకటేశాయ' అనే మంత్రం ఆ పోటు గోడల్లో ప్రతిధ్వనిస్తుంటుంది. ఆ మంత్ర శక్తి, వంట చేసే అర్చకుల భక్తి ఈ ప్రసాదానికి అమృత తుల్యమైన రుచిని ఇస్తాయి.ఒక్క లడ్డూ ముక్క నోట్లో పడితే జన్మ ధన్యమౌతుందనే నమ్మకం భక్తులలో ఉంది. ఈ ప్రసాదం ద్వారా భక్తులు స్వామివారి ఆశీస్సులను తమ ఇంటికి తీసుకెళ్తున్నామని భావిస్తారు" అని రవికుమార్ పేర్కొన్నారు. ప్రపంచ ప్రసిద్ధ గుర్తింపు ప్రపంచంలో ఏ ఇతర ప్రసాదానికి లేని విధంగా తిరుమల లడ్డూకు 'జియోగ్రాఫికల్ ఇండికేషన్' గుర్తింపు లభించడం మన తెలుగు వారందరికీ గర్వకారణమని ఆయన అన్నారు. ఎన్ని యంత్రాలు వచ్చినా, మరెంత మంది నిపుణులు ప్రయత్నించినా.. తిరుమల కొండపై లభించే ఆ లడ్డూ రుచిని మరెక్కడా సృష్టించలేరని ఆయన స్పష్టం చేశారు.ప్రసాదం అంటే కేవలం ఆహారం కాదు. అది భగవంతుని అపారమైన కరుణకు చిహ్నం. భక్తితో సమర్పించినది ప్రసాదంగా మారి భక్తుల కోరికలను నెరవేరుస్తుంది. హిందూ సంస్కృతిలో ప్రసాదానికి ఉన్న ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గౌరవించాలి.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను జిల్లాలో ఘనంగా నిర్వహించాలి

- స్వయం సహాయక సంఘాలకు రుణాలు పంపిణీ
- జిల్లా /నియోజకవర్గ స్థాయిలో కూడా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించాలి
- నియోజకవర్గస్థాయిలో మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించే బాధ్యత ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు చూసుకోవాలి -మహిళా దినోత్సవ ఏర్పాట్లు పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ..

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.




తిరుపతి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 8వ తేదీన జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మరియు నియోజకవర్గ స్థాయిలలో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ నియోజకవర్గంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించేలా ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. డిఆర్డిఏ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యశీలో వివిధ శాఖల సమన్వయంతో ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. వేడుకలు నిర్వహించే ప్రాంగణంలో వివిధ శాఖల ఆద్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు.దీనికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో వివిధ రంగాలలో స్వచ్ఛంద సేవలందిస్తున్న మహిళలు, వివిధ శాఖలలో ఉత్తమ సేవలందిస్తున్న మహిళా ఉద్యోగినులకు ప్రశంసా పత్రాలు అందించాలన్నారు. వివిధ రంగాల్లో సత్తాచాటుతున్న మహిళలను సన్మానించాలన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమాలలో మహిళల హక్కులు, మహిళల భద్రతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలియజేయాలన్నారు. మహిళల రక్షణకు ఉద్దేశించిన శక్తీ యాప్ వంటి వాటిపై మహిళలకు అవగాహన కలిగించాలన్నారు. మహిళలకు హెల్త్ చెకప్ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, సూచించారు. మహిళా దినోత్సవ కార్యక్రమంలో మహిళలతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులందరూ తప్పక హాజరు కావాలని సూచించారు. సమావేశంలో డిఆర్డిఏ ఎ పిడి ప్రభావతి, మెప్మా పి డి ఎఫ్రైన్, డ్వామా పి డి శ్రీనివాస్ ప్రసాద్, ఐ సి డి సి పి డి వసంత బాయ్, డి ఎం హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి కె విన్ కుమార్,జిల్లా రవాణా శాఖ అధికారి మురళీ మోహన్, జిల్లా బి సి సంక్షేమ శాఖ అధికారి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజా సోము, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

ఏప్రిల్ 1న శ్రీరామ కల్యాణం



ప్రజాభూమి, ఒంటిమిట్ట: శ్రీ కోదండరామ స్వామి వారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, టీటీడీ సమన్వయంతో ఏర్పాట్లు వేగవంతం చేశాయి. గురువారం సాయంత్రం ఒంటిమిట్ట టీటీడీ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. మార్చి 26న అంకురార్పణ, మార్చి 27న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 1న జరిగే కల్యాణోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ నేపథ్యంలో భారీ భద్రత, హెలిప్యాడ్ ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం గ్యాలరీల నిర్వహణకు ప్రత్యేక అధికారుల నియామకం, అన్నదానం, తాగునీరు, పానకం, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీకి చర్యలు. రవాణా ఒ వైద్యం: కడప టౌన్, రైల్వే స్టేషన్ల నుండి ప్రత్యేక బస్సులు, పార్కింగ్ ఏర్పాట్లు, నిరంతర విద్యుత్ సరఫరా మరియు వైద్య శిబిరాలు/అంబులెన్స్ అందుబాటులో ఉంటాయి. ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు, రోడ్డు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బాణసంచా గోడౌన్ తనిఖీ

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య



లక్కిరెడ్డిపల్లి లోని టపాసులు దుకాణానీ రెవెన్యూ, విద్యుత్ శాఖ,అగ్నిమాపక సిబ్బంది బాణసంచా గోడౌన్లపై మెరుపు దాడులు నిర్వహించారు. కాకినాడ జిల్లా వేట్ల పాలెంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనను దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని టపాసుల దుకాణాన్ని రెవెన్యూ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. వీటికి సంబంధించిన బిల్లులను తనిఖీ నిర్వహించారు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ నిబంధనలను కనుగుణంగా టపాస్ తల గోడను నిర్వహించాలన్నారు అనంతరం వాటర్ ఫైరింగ్ ఫైర్ ఎగ్జిస్టింగ్ పలు పరికరాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రాంతి కుమార్, విద్యుత్ శాఖ ఏఈ హరినాథ్ అగ్నిమాపక కేంద్ర అధికారి గుణశేఖర్ రెడ్డి, ఏఎస్ఐ మస్తాన్, ఆర్ఐ రాజేష్, వీఆర్వో భార్గవ్ టపాస్ లో యజమాని చంద్రశేఖర్ నాగేంద్ర పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో సేవలను పటిష్టం చేయాలి

## -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

క్షేత్రస్థాయిలో సేవలను పటిష్టం చేయాలిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం సమయంలో స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలోని వివిధ అంగన్వాడి కేంద్రాల అమలు చేసే పథకాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పిడి వెంకటేశ్వరి, సిడి పిఓలతో మరియు సూపర్వైజర్లతో సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ లు, బాలింతలు, పిల్లలకు అందుతున్న పోషకాహారం నాణ్యతను క్షేత్రస్థాయిలో సంబంధిత సిడిపిఓ లు పరిశీలించాలని ఆదేశించారు.ప్రతి గర్భిణీ, ప్రతి శిశువు భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. గర్భిణీలను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం జరిగేలా సమగ్ర పర్యవేక్షణ చేయాలని సూచించారు. బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణలు మాతృ-శిశు మరణాలకు ప్రధాన కారణాలని పేర్కొంటూ, వాటిని పూర్తిగా అరికట్టేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మౌలిక సదుపాయాల పనులు, నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనాలు, టాయిలెట్లు, తలుపులు, పెయింటింగ్ వంటి అంశాలపై పూర్తి బాధ్యత తీసుకోవాలని, గ్రౌండ్ లెవెల్లో నిజమైన స్థితిగతుల నివేదిక తీసుకురావాలని జణూాలకు కలెక్టర్ గారు ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ 00 శాతం సృష్టించాలని, ఒక వారంలోపు ఈ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జణూాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.. ప్రతి 12 ప్రాజెక్టుల జణూాలు తమ పరిధిలోని 25 అంగన్వాడీ కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించి, గ్రౌండ్ లెవెల్ నివేదిక తయారు చేయాలని, ముఖ్యంగా పిల్లల ఎదుగుదల పర్యవేక్షణపై దృష్టి పెట్టాలని ఆదేశించారు, జిల్లాలో బాల సంజీవని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి, బంగారు పాల్యం, జీడి నెల్లూరు, ఐరాల, కార్వేటినగరం, కుప్పం, నగిరి, పలమనేరు, పులిచెర్ల, పుంగనూరు శాంతిపురం సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం... కాపర్ వైర్, ఆయిల్ చోరీ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండలంలోని నల్లపరెడ్డి పల్లె గ్రామ సమీపంలో తోటలో గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్ను ధ్వంసం చేసి, అందులో ఉన్న కాపర్ వైర్, ఆయిల్ ను చోరీ చేసినట్లు రైతు మోపురి గంగయ్య తెలిపారు. నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన మోపురి గంగయ్య తెల్లవారుజామునే తోట వద్దకు వెళ్లడంతో ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం అయి ఉండడంతో గమనించిన గంగయ్య విద్యుత్ అధి కారులకు తెలియజేశారు. దీంతో రూరల్ ఏఈ రమేష్ తోట వద్దకు చేరుకొని ధ్వంసమైన ట్రాన్స్ఫా ర్మర్లను పరిశీలించారు. ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ ఆయిల్,చోరీ చేశారని వీటి విలువ దాదాపు 25 వేల రూపాయలు ఉంటుందని ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఏ ఈ రమేష్, రైతులు తెలియజేశారు.

# నవదంపతులను కలిసిన మండల జడ్పిటిసి

## లీలా మునీశ్వరి - వంశీ దంపతులకు ఆశీర్వచనాలు

## సురేంద్రబాబు కుటుంబ సభ్యుల సాదర స్వాగతం

ప్రజాభూమి,వేముల



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల (గండి) ప్రిన్సిపాల్ సురేంద్రబాబు ఆహ్వానం మేరకు వేముల మండల జడ్పిటిసి కోకటం వెంకట బైయపు రెడ్డి గురువారం సాయంత్రం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఇటీవల జరిగిన వివాహ వేడుక సందర్భంగా సురేంద్రబాబు కుమార్తె లీలా మునీశ్వరి, అల్లుడు వంశీలను కలిసి వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జడ్పిటిసి కోకటం వెంకట బైయపు రెడ్డి మాట్లాడుతూ నవదంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో జీవించాలని ఆశీర్వదించారు. కొత్త జీవితంలో పరస్పర అవగాహనతో ముందుకు సాగుతూ కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.జడ్పిటిసి కోకటం వెంకట బైయపు రెడ్డి రాకతో ప్రిన్సిపాల్ సురేంద్రబాబు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఆయనకు సాదర స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొని నవదంపతులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ చేసిన పఠాన్ మస్తాన్ బాషా..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



పాకాల మండలం, హసన్పురం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి గురువారం ఫ్యాన్,దుపట్లను డీసీసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ పఠాన్ మస్తాన్ బాషా వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హసన్పురం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.చిన్న పిల్లలను దృష్టిలో ఉంచుకొని ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉన్నందువలన అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు కోసం ఫ్యాన్,దుప్పట్లు అందిస్తామని చెప్పారు.అంగన్వాడీ కేంద్రంకు ఫ్యాన్,దుపట్లను పంపిణీ చేసిన దాతకు అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కమ్మపల్లి పీహెచ్ సి లో అంగన్వాడి సిబ్బందికి వైద్య పరీక్షలు

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు అంగన్వాడి సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చంద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ప్రాజెక్టు పరిధిలోని రామచంద్రాపురం సెక్టార్ కు చెందిన 26 మంది అంగన్వాడీ కార్యకర్తలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ జావిద్ తెలిపారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బ్లడ్ ప్రెషర్ మరియు షుగర్ పరీక్షలు కూడా నిర్వహించారు. మహిళలకు తమ ఆరోగ్యంపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం స్వచ్ఛత పక్వాడ.... అంగన్వాడీ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో స్వచ్ఛ్ ఆంధ్ర....స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మనీలా, వైద్య సిబ్బంది సుబ్రహ్మణ్యం, రమేష్ బాబు, జగన్నాథం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.16037కోట్లతో జిల్లా రుణ ప్రణాళిక

## -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:



2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.16037 కోట్లతో జిల్లా రుణ ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. నాబార్డు రూపొందించిన రుణ ప్రణాళికను బ్యాంకర్ల సమక్షంలో గురువారం ఆవిష్కరించారు. స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు బ్యాంకర్లతో సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ నాబార్డ్ వారు రూపొందించిన వార్షిక ప్రణాళికను ఆవిష్కరించారు.చిత్తూరు, పీఎల్పీ 2026-27 సంవత్సరానికి సంబంధించి రంగాల వారీగా రుణ లక్ష్యాలను నిర్ణయించారు. ప్రాధాన్యతా రంగాల్లో మొత్తం రూ.16,03,764.16 లక్షల రుణ ప్రణాళికను రూపొందించారు.వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఫార్మ్ క్రెడిట్ కింద రూ.9,41,096.92 లక్షలు కేటాయించారు. ఇందులో పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ మరియు అనుబంధ కార్యకలాపాల వర్కింగ్ క్యాపిటల్ రుణాలకు రూ.6,05,661.45 లక్షలు, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలకు టర్మ్ లోన్లకు రూ.3,35,435.47 లక్షలు కేటాయించారు.వ్యవసాయ మౌలిక వసతులకు రూ.26,984.24 లక్షలు, అనుబంధ కార్యకలాపాలకు రూ.23,401.00 లక్షలు ప్రతిపాదించారు. వ్యవసాయం మొత్తంగా రూ.9,91,482.16 లక్షల క్రెడిట్ సామర్థ్యాన్ని అంచనా వేశారు.సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) రూ.3,43,935.00 లక్షలు, ఎగుమతి రుణాలకు రూ.6,300.00 లక్షలు, విద్యారంగానికి రూ.35,100.00 లక్షలు, గృహ నిర్మాణానికి రూ.44,965.00 లక్షలు కేటాయించారు.సామాజిక మౌలిక వసతులకు రూ.7,712.00 లక్షలు, పునరుత్పాదక శక్తి రంగానికి రూ.98,640.00 లక్షలు, ఇతర రంగాలకు రూ.75,630.00 లక్షలు ప్రతిపాదించారు.మొత్తం ప్రాధాన్యతా రంగ రుణ ప్రణాళిక రూ.16,03,764.16 లక్షలుగా నిర్ణయించబడింది. వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు మరియు పునరుత్పాదక శక్తి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా జిల్లా ఆర్థికాభివృద్ధికి ఊతం కల్పించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం హరీష్, ఆర్ బి ఎల్ డి ఓ రోహిత్, నాబార్డ్ జిఎం సునీల్, కన్వీనర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణపట్టు విలేజ్ క్లినిక్ ప్రజాధనం వృధా.. పాలకుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం!

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి రూరల్ మండలం లో వద్ద కోట్లాది రూపాయల బడ్జెట్తో గ్రామీణ వైద్యం కోసం నిర్మించిన భవనాలు నేడు అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యాలుగా మారుతున్నాయి. తిరుపతి రూరల్ మండలం, బ్రాహ్మణపట్టు పంచాయతీలో నిర్మించిన 'విలేజ్ క్లినిక్' భవనం నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా, నేటికీ ప్రజలకు అందుబాటులోకి రాలేదు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం పిచ్చిమొక్కలతో, దుమ్ము ధూళితో దర్శనమిస్తోంది





తప్ప, రోగుల బాధలు తీర్చే దిశగా అడుగులు పడటం లేదు.గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, సిద్ధంగా ఉన్న భవనాలను ఎందుకు ప్రారంభించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చిన్నపాటి జ్వరం వచ్చినా, ప్రథమ చికిత్స కావాలన్నా కిలోమీటర్ల దూరం ప్రయాణించి తిరుపతి వెళ్లాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు మరియు వైద్య ఆరోగ్య శాఖ వెంటనే స్పందించి, తక్షణమే ఈ క్లినిక్ను ప్రారంభించి, సిబ్బందిని నియమించి ప్రజలకు వైద్య సేవలు అందేలా చూడాలి. లేనిపక్షంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారుల తీరుపై పెద్ద ఎత్తున నిరసన తప్పదని హెచ్చరిస్తున్నారు.

# ప్రభుత్వ భూముల జోలికి రావొద్దు


## - కఠిన క్రిమినల్ కేసులు తప్పవు

## - ఆక్రమార్కులకు వీఆర్వో రవీంద్రనాయక్ హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిది :యర్రావారిపాళెం



ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ అందరి బాధ్యత అని నెరబైలు వీఆర్వో రవీంద్ర నాయక్ అన్నారు. ప్రభుత్వ భూముల జోలికి రావొద్దంటూ అక్రమార్కులను హెచ్చరించారు. గురువారం యర్రావారిపాలెం తహసీల్దార్ వాసుదేవకుమార్ ఆదేశాలతో నెరబైలు రెవెన్యూ గ్రామంలో వివిధ చోట్ల అక్రమాలకు గురైన ప్రభుత్వ భూమికి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. గ్రామంలోని సర్వే నెంబరు 438, 44/3, 1609/4లో



ఆక్రమణకు గురైన సర్కార్ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. తిరిగి ఆక్రమణకు ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. భావితరాల ప్రయోజనాలకు ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఆక్రమించే ప్రయత్నం చేసినా, రికార్డులు తారుమారు చేయాలని ప్రయత్నించినా కఠినమైన క్రిమినల్ కేసులు తప్పవని రవీంద్ర నాయక్ హెచ్చరించారు.

# పి 4 జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డా, పూరిమిట్ల కుమారి

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం




పి 4 లో బంగారు కుటుంబాలు కు జాబ్ మేళా జీవకోన లోని విశ్వం స్కూల్ లో కమిషనర్ మౌర్య ఆధ్వర్యంలో అనేక స్కూల్స్, మార్గదర్శి సాఫ్టవేర్, కంపెనీస్, ఇన్సూరెన్స్ విద్య, సంస్థ లు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం లో స్టేట్ ఎ స్ సి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా, పూరిమిట్ల కుమారి డిప్యూటీ కమిషనర్ విశ్వనాథ్ మునిసిపల్ అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది

# తెలుగు తేజం మరిన్ని కీర్తి శిఖరాలు అధిరోహించాలి

- క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని విధాలా చేయూత
- అర్జున అవార్డు గ్రహీత సాకేత్ మైనేనితో కలెక్టర్ లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి - విజయవాడ

అర్జున అవార్డు గ్రహీత సాకేత్ మైనేని టెన్నిస్ క్రీడా ప్రపంచంలో మరిన్ని కీర్తి శిఖరాలు అధిరోహించాలని.. క్రీడా ప్రతిభకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సాకేత్ మైనేనికి రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగం కల్పిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. క్రీడల కోటాలో ఎన్‌టీఆర్ జిల్లాలో డైరెక్ట్ రిక్రూటీగా డిప్యూటీ కలెక్టర్‌గా ఆయన్ను నియమించింది. ఈ నేపథ్యంలో సాకేత్ జాయినింగ్ రిపోర్టు సమర్పించిన సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను గురువారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ లక్ష్మీశ.. సాకేత్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సాకేత్.. ఏషియన్ గేమ్స్ సహా ప్రఖ్యాత అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పతకాలు సాధించారని.. ఇదేవిధంగా ముందడుగు వేసేందుకు ప్రభుత్వం చేయూతనందిస్తోందని తెలిపారు. అంతర్జాతీయ సర్క్యూట్‌లో విజయాల పరంపరతో ఏటీపీ ర్యాంకింగ్‌లో దూసుకెళ్లాలని.. భవిష్యత్తు క్రీడా పోటీల్లో మరిన్ని విజయాలు సొంతం చేసుకొని జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి పేరుప్రఖ్యాతలు తీసుకొస్తారని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో జిల్లా యంత్రాంగం ద్వారా అవసరమైన అన్ని సహాయసహకారాలు అందిస్తామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వచ్చే వారంలో ఏటీపీ ఛాలెంజర్ టూర్ కు సంబంధించి ఐరోపా పర్యటనకు వెళ్తున్నట్లు సాకేత్ చెప్పగా కలెక్టర్ లక్ష్మీశ శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామీణ విద్యా వ్యవస్థకు మొదటి అడుగు పడటానికి ఒక మైలురాయి



ప్రజాభూమి ప్రతినిధి - బ్రహ్మంగారిమఠం

జిల్లా పరిషత్ గోవిందమాంబ బాలికోన్నత పాఠశాల, కందిమల్లాయపల్లెలో 2025-26 అకడమిక్ సంవత్సరం జాతీయ ఉపకార వేతనం పథకం (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో 8వ తరగతి విద్యార్థులు చిత్రాల సుమ మరియు జపంగి రేఖ ఇద్దరూ సమర్థవంతంగా ఎంపికయ్యారు. ఈ అద్భుత విజయం తమ పాఠశాల శాఖను మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి మార్గం సుగమం చేసింది.తమ పాఠశాల నుండి ప్రతి సంవత్సరం ఇద్దరు నుండి ముగ్గురు వరకు విద్యార్థులు ఈ జాతీయ స్థాయి పరీక్షలో ఎంపికవ్వడం కొనసాగుతోంది. ఈ సంవత్సరం కూడా మా ఇద్దరు ప్రతిభావంతులైన బాలికలు ఈ గొప్ప సాధన సాధించడంపై పాఠశాల అంతా సంతోషం వ్యక్తం చేస్తోంది. ఈ విజయం మా ఉపాధ్యాయుల కృషి, అంకితభావం, నిరంతర ప్రోత్సాహం ఫలితమని ప్రధానోపాధ్యాయులు ఓ లక్ష్మణ స్వామిరెడ్డి ఎఫ్ఏసి ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి స్పష్టంగా తెలియజేశారు.

## సరైన అవగాహనతోనే విపత్తులపై విజయం



ప్రజాభూమి ప్రతినిధి - విజయవాడ

విపత్తులపై సరైన అవగాహన, ముందస్తు సన్నద్ధతతోనే వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనగలమని.. ఈ క్రమంలో సామాజిక చైతన్యం లక్ష్యంగా జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాలో ఫెమిలి యరైజేషన్ ఎక్సర్‌సైజ్(ఫామెక్స్)-2026 కార్య క్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్‌డీఆర్ఎఫ్ ఫామెక్స్-2026పై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన సమన్వయ శాఖల జిల్లా స్థాయి అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొండపావులూరు ఎన్‌డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ ఇన్‌స్పెక్టర్‌భూపేంద్ర కుమార్ సారథ్యంలో బృంద సభ్యులు పాల్గొన్నారు. 3,31,618 హెక్టార్ల జిల్లా భౌగోళిక విస్తీర్ణంలో వరదలు వంటి విపత్తులు సంభవించేందుకు అవకాశమున్న ప్రాంతాలు, ఆయా ప్రాంతాల్లో సన్నద్ధత చర్యలు, జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక (డీడీఎంపీ)తో పాటు రెవెన్యూ, అగ్ని మాపక, పంచాయతీరాజ్, పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, వ్యవసాయం తదితర సమన్వయ శాఖల భాగస్వామ్యం తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల్లో విపత్తులపై అవగాహన పెంపొందించేందుకు, ఎన్‌డీఆర్ఎఫ్ భాగస్వామ్యాన్ని వివరించేందుకు ఎన్‌డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫామెక్స్ కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించడంలో కీలక భాగస్వాములు కావాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం జిల్లా వ్యాప్తంగా 15 రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలలు, వివిధ పరిశ్రమలతో పాటు నెహ్రూ యువకేంద్ర సంఘటన్ (ఎన్‌వైకేఎస్), ఆపద మిత్ర, ఎన్ఎస్ఎస్ తదితర వాలంటీర్ల తో గౌరవ ప్రజాప్రతినిధుల సహకారంతో సామాజిక అవగాహన-సన్నద్ధతా కార్యక్రమా లు ఉంటాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ప్రజల్లో భద్రతా చైతన్యం లక్ష్యం: భూపేంద్ర కుమార్ 20 సభ్యుల ఎన్‌డీఆర్ఎఫ్ బృందం ఆధ్వర్యంలో ఫామెక్స్ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో భద్రతా చైతన్యం పెరుగుతుందని.. తద్వారా విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించగలమని ఎన్‌డీ ఆర్ఎఫ్ పదో బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ భూపేంద్రకుమార్ అన్నారు. విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ చర్య లు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానా లపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విపత్తు నిర్వహణ సామ ర్థ్య నిర్మాణంతో పాటు ప్రాథమిక చికిత్స, నేలకొరిగిన నిర్మాణాల్లో సెర్చ్, రసాయన, జీవ విపత్తులకు సంబంధించిన స్పందన, అగ్ని ప్రమాదాలు, తుపాన్లు, భూకంపాలు వంటివా టిపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సమాజంలో విపత్తులపై ముందస్తు సన్నద్ధతను పెంపొందించడం, ప్రమాద సమయంలో ప్రజలు భయాందోళనలకు గురికాకుండా సమర్థంగా వ్యవహరించేలా చైతన్యం కల్పించ డం అని భూపేంద్రకుమార్ వివరించారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఎన్‌డీఆర్ఎఫ్ బృంద సభ్యులు కె.వెంకటేశ్వర్లు, ఎస్ఆర్‌కేజీ వెంకట్, ఐ.హరికృష్ణ, విజయవాడ ఆర్‌డీవో టి.వి.సతీష్, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏ2 పాలు, నెయ్యితో పాడిరైతుకు సుస్థిర ఆదాయం

- సరైన అవగాహనతో రైతులు ముందడుగు వేయాలి
- దేశీయ గోజాతి పాల ఉత్పత్తులతో ఇటు రైతులకు, అటు వినియోగదారులకు మేలు
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి - నందిగామ/విజయవాడ

దేశీయ గోవుల నుంచి ఉత్పత్తి అయ్యే ఏ2 పాలు, నెయ్యి ద్వారా పాడి రైతులు మంచి ఆదాయాన్ని పొందవచ్చని.. సరైన అవగాహనతో, సంప్రదాయ-ఆధునిక పాడి పరిశ్రమ పద్ధతులను అనుసరిస్తూ దేశీ జాతి ఆవులను పెంచితే రైతులకు సుస్థిర ఆదాయం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం వత్సవాయి మండలం, కంభంపాడులోని చేకూరి రమేష్ బాబుకు చెందిన సాయిశ్రీనివాస గోశాలను సందర్శించారు. ఈ గోశాలను ఆర్‌కేవీఐ పథకం కింద 2021లో రూ. 15 లక్షల రాయితీతో ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం సాహివాల్, గిర్, పుంగనూరు, ఒంగోలు తదితర దేశీ జాతులకు చెందిన 55 ఆవులతో విజయవంతంగా ముందుకెళ్తోంది. ఇక్కడి ఆవుల నుంచి వచ్చే పాలతో ప్రీమియర్ క్వాలిటీ ఏ2 నెయ్యి తయారుచేస్తున్నామని.. నెలకు దాదాపు 60 కిలోల నెయ్యిని ఉత్పత్తి చేస్తున్నామన్నారు. లీటరు నెయ్యిని రూ. 3,000కు మార్కెటింగ్ చేయడం జరుగుతోందన్నారు. సంప్రదాయ విధానంలో పాలను మరిగించి, పెరుగు చేసి, ఆపై చిలకడం ద్వారా వచ్చే వెన్నతో నెయ్యిని తయారుచేస్తున్నట్లు వివరించారు. ఆరోగ్యప్రదాయిని అయిన ఈ నెయ్యికి డిమాండ్ ఉందన్నారు. అదేవిధంగా పంచగవ్య, ద్రవ జీవామృతం కూడా తయారుచేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడంతో పాటు రైతులకు లాభదాయకంగా మారేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా దేశీ జాతి ఆవుల నుంచి వచ్చే ఏ2 పాలు, వాటితో తయారు చేసే నెయ్యి, పెరుగు వంటి పాల ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. వీటి వినియోగం ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు రైతులకు అధిక ధర లభించే అవకాశం ఉందని వివరించారు. దేశీ జాతి ఆవుల పెంపకంపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని, పశువుల పోషణ, సంరక్షణ, పాల ఉత్పత్తి పెంపు వంటి అంశాల్లో పశుసంవర్ధక శాఖ అధికారులు అందించే సాంకేతిక సూచనలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఔత్సాహిక రైతులను గుర్తించి వారిని సంఘటితం చేసి ఏ2 పాలు, నెయ్యి ఉత్పత్తి చేసేలా చేయూతనివ్వాలని కలెక్టర్ లక్ష్మీశ పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, ఏడీ సత్యప్రసాద్, స్థానిక అధికారులు ఉన్నారు.

# ఈనెల 8న మహిళలకు ప్రత్యేక జాబ్ మేళా

ప్రజాభూమిప్రతినిధి - రామచంద్రపురం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టిఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం మెయిన్ రోడ్ లో ఆర్ డి ఓ ఆఫీస్ పక్కనగల లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న టౌన్ హాల్ నందు ప్రత్యేకంగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని మంత్రి సుభాష్ కార్యాలయం తెలిపింది. ఈ జాబ్ మేళాలో 18 నుంచి 28 సంవత్సరాలు కలిగిన స్త్రీ అభ్యర్థులకు టెన్త్, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ ,బీటెక్, పీజీ చదివిన వారికి బెంగళూరు, చెన్నై ,హైదరాబాద్, తిరుపతిలో 1.8 నుంచి 2.4 ఎల్ పి ఏ వార్షిక వేతనంతో పనిచేసే విధంగా టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్ కాన్ , విస్టన్, రేమోండ్స్, మదర్ సన్, టిసిఎల్ , నియో లింక్ , ఫాక్స్ లింక్ కంపెనీలలో ఉద్యోగంలో కొరకు జాబ్ మేళా నిర్వహించబడుతుంది. అలాగే స్థానికంగా మహిళల ఉద్యోగాల కొసం లోకల్ జాబ్స్ తో



రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

జాబ్ మేళా కూడా నిర్వహించబడుతుంది. ఈ లోకల్ జాబ్ మేళాలో భాగంగా 25 సంవత్సరాల లోపు పదవ తరగతి చదివి జిడిఏ సర్టిఫికెట్ కలిగిన మహిళా అభ్యర్థులకు జీడి అసిస్టెంట్గా, 30 సంవత్సరాల లోపు జిఎన్ఎమ్, బిఎస్సి నర్సింగ్ చదివిన మహిళా అభ్యర్థులకు నర్స్ పోస్టులకు కిమ్స్ హాస్పిటల్లోన,30 సంవత్సరాల లోపు 10వ తరగతి చదివిన మహిళా అభ్యర్థులకు మోర్ ,విజేత, విశాల్, డిమార్ట్ ,విక్టరీ బజార్ ఫ ,వసుధ, క్రోమ్, ట్రెండ్స్ వంటి షాపింగ్ మాల్స్ నందు వివిధ ఉద్యోగాల కొరకు, 35 సంవత్సరాల లోపు బీఫార్మసీ, డి ఫార్మసీ చదివిన మహిళా అభ్యర్థులకు అపోలో ఫార్మసీలో ఫార్మసిస్టులుగాను,50 సంవత్సరాలు లోపు పదో తరగతి చదివిన మహిళా అభ్యర్థులకు హెచ్పిసిఎల్, ఐఓసీఎల్ ,బిపిసిఎల్, రిటైల్ పెట్రోల్ బంక్ అవుట్లెట్లో కస్టమర్ అటెండెంట్గా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నట్లు పేర్కొన్నారు. లోకల్ జాబ్స్ లో ఎంపికైన వారంతా అమలాపురం, రాజమండ్రి ,కాకినాడ, మండపేట ,రామచంద్రపురం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారు పదివేల నుంచి 15 వేల జీతంతో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. మిగతా వివరాలకు 9515481671 నెంబర్ లో సంప్రదించాలని తెలియజేశారు.

## ఆన్‌లైన్ వీడియోలో యోగా క్లాసులు ప్రారంభించిన కలెక్టర్

మచిలీపట్నం

మచిలీపట్నం గాంధీనగర్‌లో ఉన్న ఉదయపు నడకలి మిత్రమండలి భవనంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ, తండ్రి కృష్ణయ్య శెట్టి గురువారం ఆన్ లైన్ వీడియో లో యోగా క్లాసులు ప్రారంభించారు. ఆసక్తిగల అభ్యాసకులు ఇంటి నుంచి గూగుల్ మీట్‌లో యోగా క్లాసులు చేసే వారు ఇకనుంచి ఆన్ లైన్లో టివి చూస్తూ కుటుంబ సభ్యులు అందరూ యోగా చేసుకోవచ్చు.దీని వల్ల మరింత సౌకర్యవంతంగా ఉంటుంది అని వివరించారు. ఈ సందర్భంగా యోగా గురువు గురునాథ బాబు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా కలెక్టర్ డికె బాలాజీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆసక్తిగల అభ్యాసకులు ఈ లింకు పైన క్లిక్ చేసి https://meet.google.com/dck-sbwx-rdh ఈ లింకు పైన క్లిక్ చేసి AP యోగసభ వారి యోగా క్లాస్ లో జాయిన్ అయ్యి ప్రతిరోజు ఉదయం 5:30 నుండి 7 గం. వరకు వామప్, సూర్య నమస్కారాలు, ధ్యానము, ప్రాణాయామాలు,ఆసనాలు నేర్పబడును. ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకొని ఆరోగ్యాన్ని ఆనందాన్ని పెంపొందించుకోవలసిందిగా కోరారు.

### డిగ్రీ కళాశాలలో ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





ప్రజాభూమి ప్రతినిధి - ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్స వంలో మార్చి 8వ తేదిని పురస్కరిం చుకొని అవగాహన కార్యక్రమం గురు వారం నిర్వహించారు. మహిళలు బాలికల హక్కులు, సమానత్వం సాధికారిత న్యాయ అవగాహనపై 20 రోజుల కార్యక్ర మంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మఖ్యంగా ప్రస్తుత సమాజంలో మహిళలు తెలుసుకోవలసిన విషయాలపై అవగాహన కల్పించారు. విద్య, న్యాయస్థానం, చట్టం, ఆరోగ్యం తదితర అంశాలపై



విద్యార్థులు మహిళలకు ఆయా శాఖల అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి న క్రీడలలో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. వివిధ రంగాలలో విధులు నిర్వ హిస్తున్న మహిళా మణులను ఐసిడిఎస్ సిడి పిఓ పద్మావతిను మహిళా దినోత్సవ సంద ర్భంగా ప్రత్యేక సన్మానం ద్వారా సత్కరించా రు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ పద్మా వతి, డాక్టర్‌సౌభాగ్య మాట్లాడుతూ ముందుగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాల్యదశలో బాల్య వివాహాలకు ఎవరూ చేసికోరాదని సూచించారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కోరారు. విద్యార్థి దశ నుంచే సమాజాన్ని చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు, ప్రముఖ న్యాయవాది బుగత శివ, డాక్టర్ సౌభాగ్య సరోజ, ఎంఈఓ వరలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కుమారి, కళా శాల వైస్ ప్రిన్సిపాల్, మెప్మా మేనేజర్ ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, పలువురు విద్యార్థులు,మహిళలు పాల్గొన్నారు.

# కూచిపూడి గ్రామాన్ని సాంస్కృతిక వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలి : కలెక్టరు డీకే బాలాజీ

మచిలీపట్నం

ప్రముఖ నాట్య క్షేత్రమైన కూచిపూడి గ్రామాన్ని సాంస్కృతిక వారసత్వ సంపద కేంద్రంగా తీర్చిదిద్దుటకు సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పెనమలూరు నుండి మచిలీపట్నం వస్తూ అమరజీవి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరత్నం నాయుడుతో కలసి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పరిధిలో ఠాగూర్ సాంస్కృతిక సముదాయం పథకం కింద కూచిపూడిలో ఒక ఆడిటోరియం మ్యూజియం ఏర్పాటు చేయుటకు అవసరమైన ప్రతిపాదనలతో ఏజెన్సీ ద్వారా సమగ్ర ప్రాజెక్టు నివేదికను (డిపిఆర్) తయారు చేయాలన్నారు. ఇందుకోసం స్థలము నిర్ధారణ చేయాలన్నారు. మొవ్వ మండల తాసిల్దారు చొరవ తీసుకొని ఉప కులపతితో సమన్వయం చేసుకొని మ్యాపింగ్ సిద్ధం చేయాలన్నారు. సాంస్కృతిక విభాగం నిపుణులు తాడేపల్లి మాట్లాడుతూ తనకు ఎన్సీఈఆర్టీ నుండి కొంత అవగాహన ఉందని బహుళ ప్రయోజన సాంస్కృతిక సముదాయం నిర్మిస్తే బాగుంటుందన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేసి ఆ సముదాయంలో పేరొందిన కళారూపాలతో దుకాణాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ తో అధికారులతో మాట్లాడి సాంస్కృతిక నిధులు ఏమేమి ఉన్నాయో క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. కూచిపూడి గ్రామంలోని సత్రాన్ని వారసత్వ సంపదగా మార్చేందుకు పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలను సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు.



అంతేకాకుండా సిద్ధేంద్ర యోగి నివసించిన ఇంటిని ఆయన స్మృతులను గుర్తు చేసుకుంటూ వారసత్వ సంపద కేంద్రంగా మలిచేందుకు ఆలోచించాలన్నారు. ఇందుకోసం వారి కుటుంబ సభ్యులతో ఒకసారి మాట్లాడాలన్నారు. కూచిపూడి పరంపర కింద. పొందే ఉపకార వేతనాల గురించి విస్తృతంగా తెలియజేయాల్సి ఉందన్నారు. కోనేరు నుండి అంతర్గత రహదారులు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తక్కువ కాలం కూచిపూడి నేర్చుకునే కోర్సులను ప్రవేశపెట్టాలన్నారు. అందుకు ఉపకులపతి వెంటనే స్పందిస్తూ వచ్చే మే నెలలో 15 రోజులు, 21 రోజులతో కోర్సులు చేపట్టుటకు తగిన నిర్ణయం త్వరలో తీసుకుంటామని ఇందుకోసం ఈనెల 23వ తేదీన డైరెక్టర్లతో మండలి సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పర్యాటక శాఖ ఏడి లజ్వంత నాయుడు, ఏపీటీడీసీ ఎస్ ఈ ఈశ్వరయ్య, చీఫ్ మార్కెటింగ్ అధికారి పద్మారాణి, , డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, రహదారులు భవనాల శాఖ ఈఈ లోకేష్,, పర్యాటక కన్సల్టెంట్ పద్మావతి, మొవ్వ మండల తహసిల్దార్ మస్తాన్, ఎంపీడీవో సుహాసిని, అధికారులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ

- అనారోగ్యానికి గురైన విద్యార్థులకు ప్రభుత్వమే సంరక్షకుల మాదిరి ప్రత్యేక చొరవతో వైద్యం అందిస్తోంది
- వసతి గృహాల్లో బాలికల భద్రత కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం
- రాత్రిపూట హాస్టల్ పరిసర ప్రాంతాల్లో పోలీసుల ద్వారా గస్తీ ఏర్పాటు చేశాం
- 24 గంటలు నిఘా ఉండేలా హాస్టళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ప్రజాభూమి ప్రతినిధి – అమరావతి

కూటమి పాలనలో సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో భద్రత, సౌకర్యాలపై గురువారం శాసనసభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి డిఎస్ బీవీ స్వామి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డా.బి. ఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూళ్లలో లక్షా 4 వేలమంది విద్యార్థులు ఉన్నారు. రెసిడెన్షియల్ విద్యార్థుల కోసం 52 వేల పడకలు కావాల్సి ఉంది, దశలవారీగా మంచాలు సమకూర్చే విషయం పరిశీలిస్తున్నాం. వసతిగృహాల్లో 96,159 మంది విద్యార్థులు ఉన్నారు, విద్యార్థులకు 700 మాత్రమే ఉన్నాయి. 95,459 మంచాలు అవసరం. పాత భవనాలు కాబట్టి మంచాలు ఉంచే వెసులుబాటు లేదు, అధ్యయనం చేసి మంచాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు సూచన మేరకు మంచాల ఏర్పాటుకు చర్యలు చేపడతాం. విశాఖ జిల్లా గాజువాక, పెందుర్తిలో నూతన హాస్టల్ బిల్డింగులు మంజూరు చేస్తాం. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అదనపు మరుగుదొడ్లు నిర్మిస్తున్నాం. కూటమి పాలనలో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. అనారోగ్యానికి గురైన విద్యార్థులకు ప్రభుత్వమే సంరక్షకుల మాదిరిగా ప్రత్యేక చొరవతో వైద్యం అందిస్తోంది. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, అంబేద్కర్ గురుకులాల్లో అనారోగ్యానికి గురైన 36 మంది విద్యార్థులకు ప్రత్యేక చొరవతో వైద్యం అందించి ప్రాణాలు కాపాడాం. శ్రీకాకుళం జిల్లా కొల్లివలస అంబేద్కర్ గురుకుల విద్యార్థి తీవ్ర అనారోగ్యానికి గురైతే రూ. 16



లక్షలతో వైద్యం అందించి ప్రాణాలు కాపాడాం. థైరాయిడ్‌కి గురైన 80 మంది, మూర్ఛ వ్యాధి ఉన్న 54 మంది, అపెండిక్స్ విద్యార్థులు 45 మందిని గుర్తించి చికిత్స అందిస్తున్నాం. క్యాన్సర్ బారిన పడిన నలుగురు విద్యార్థులకు చికిత్స వైద్యం అందించి ప్రాణాలు కాపాడాం. సమర్థవంతమైన స్క్రీనింగ్ పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో రక్తహీనతతో పాటు పలు వ్యాధులను గుర్తిస్తున్నాం. విద్యార్థుల ఆరోగ్య అవసరాల కోసం 24 గం.లు అందుబాటులో ఉండేలా స్టాఫ్ నర్సులను నియమించాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఉమ్మడి జిల్లాకొక ప్రత్యేక వైద్య అధికారిని నియమించాం. విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. సాంత్వన ద్వారా విద్యార్థుల అత్యవసర ఆరోగ్య అవసరాల కోసం ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. పరిశుభ్రత ఆహారం కోసం స్టాండర్డ్ ప్రొసీజర్స్ జారీ చేశాం. వసతి గృహాల్లో బాలికల భద్రత కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా అధికారులు వసతి గృహాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తున్నారు. రాత్రిపూట హాస్టల్ పరిసర ప్రాంతాల్లో పోలీసుల ద్వారా గస్తీ ఏర్పాటు చేశాం. 24 గంటలు నిఘా ఉండేలా హాస్టళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. NGOలు, మహిళా సంరక్షణ కార్యదర్శుల ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నాం. సీఎం చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో పని చేస్తూ పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పన, బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తున్నాని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

### శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు జిల్లా యంత్రాంగం, టిటిడి

# సమిష్టిగా సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్
- ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు
- జేఈవో వి. వీరబ్రహ్మం

ప్రజాభూమి ప్రతినిధి – కడప

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరగనున్న శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీరామనవమి మరియు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా అన్ని శాఖలు సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ అధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం ఒంటిమిట్ట టిటిడి అతిథి గృహంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తదితర అధికారులతో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 26న అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమై, మార్చి 27న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయని తెలిపారు. ఏప్రిల్ 1న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పట్టు వస్త్రాల సమర్పణ జరగనుందని చెప్పారు. ఈ సందర్భంగా టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం మాట్లాడుతూ, భక్తుల రద్దీ దృష్ట్యా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, గ్యాలరీలు, పార్కింగ్, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ వంటి ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు, తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ, అంబులెన్స్ సేవలు, నిరంతర విద్యుత్ సరఫరా, పుష్పాలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం, టిటిడి అధికారులతో జిల్లా కలెక్టర్, టిటిడి జేఈవో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. అంతకు ముందు శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో స్వామి వారిని జిల్లా కలెక్టర్ దర్శించుకున్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, టిటిడి సీఈ సత్యనారాయణ, ఎస్ ఈలు మనోహరం, వేంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవోలు రాజేంద్రకుమార్, సెల్వం, శివ ప్రసాద్, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి జి ఎల్ ఎన్ శాస్త్రి, అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో అట్టడుగున లా అండ్ ఆర్డర్

- గంజాయి, హత్యల రాజ్యంగా రాష్ట్రం
- వైయస్సార్సీపీ నేతలపై భారీగా అక్రమ కేసులు
- రాష్ట్రంలో ప్రజాపాలన బదులు పొలిటికల్ గవర్నెన్స్
- కోర్టు తీర్పులనూ ఉల్లంఘిస్తున్న వైనం
- ఆగ్రహం వ్యక్తం చేసిన వైయస్సార్సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు

రాష్ట్రంలో సమర్థవంతమైన అధికారులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం వారిని ప్రత్యర్థి రాజకీయ పార్టీలను వేధించడానికి 'ప్రైవేటు సైన్యం'లా వాడుకుంటోందని వైయస్సార్సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం, హోంమంత్రి నియోజకవర్గాల్లో హత్యలు, అత్యాచారాలు, గంజాయి విక్రయాలు యథేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా పాలన కాకుండా 'పొలిటికల్ గవర్నెన్స్' (రాజకీయ పాలన) నడుస్తోందని, శిలాఫలకాలను పగలగొట్టడం నుంచి భౌతిక దాడుల వరకు విధ్వంసమే ధ్యేయంగా కూటమి నేతలు ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు.నెల్లూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని .. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు మరియు క్రైమ్ బ్యూరో రికార్డుల ప్రకారం దేశంలోనే ఏపీ అట్టడుగు స్థానంలో నిలిచిందని వైయస్సార్సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లాలో వైయస్సార్సీపీ నేతలపై కక్షసాధింపు చర్యలు తారాస్థాయికి చేరాయని మండిపడ్డారు. మాజీ మంత్రి కాకాణిపై 20కి పైగా అక్రమ కేసులు బనాయించిన కూటమి ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. చివరకు ప్రెస్ మీట్లు పెడితే వాటిపైనా కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. "సూపర్ సిక్స్ హామీల వైఫల్యం నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని.. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ప్రతి అధికారి పేరును డిజిటల్ డైరీలో నమోదు చేసి.. భవిష్యత్తులో ప్రభుత్వం మారిన తర్వాత చట్టపరమైన శిక్షలు తప్పవు" అని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు ఆపి, శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి సారించాలని.. లేనిపక్షంలో న్యాయస్థానాల ద్వారా గట్టి పోరాటం చేస్తామని మనోహర రెడ్డి స్పష్టం చేశారు.

**భక్తులకు సైతం రక్షణ లేని దుస్థితి...**

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో శాంతిభద్రతలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వ గణాంకాలు, క్రైమ్ బ్యూరో రికార్డుల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో అట్టడుగు స్థానంలో నిల్చింది. చిట్టచివరి స్థానంలో ఉన్నప్పటికీ శాంతిభద్రతలు మెరుగుపర్చడానికి కానీ, హత్యలు, అత్యాచారాలు, గంజాయి అమ్మకాలు నియంత్రణలో కానీ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. సీఎం, హోంమంత్రి, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి నియోజకవర్గాల్లో ఇవే సంఘటనలు జరుగుతున్నా చీమకుట్టినట్లైనా లేదు. వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అత్యంత సమర్థవంతంగా శాంతిభద్రతలు నిర్వహణ ఉండేది. ఇవాళ గుడికి వెళ్తున్న భక్తులకు సైతం రక్షణ లేకుండా పోయింది.

**అధికార పార్టీ కనుసన్నల్లో పోలీసులు...**

పోలీసులు అధికార పార్టీ నేతలకు సలామ్ కొడుతూ వారి ప్రైవేటు సైన్యంలా పనిచేస్తున్నారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయి. పోలీస్ స్టేషన్ పైకి వెళ్లి దాడి చేసిన ఘటనలు గతంలో ఎప్పుడూ లేవు. కూటమి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైన దుస్థితి. నెల్లూరు జిల్లాలో వైయస్సార్సీపీ నేతలపై కక్షసాధింపు చర్యలు తారాస్థాయికి చేరాయి. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పెద్ద సంఖ్యలో అక్రమ కేసులు బనాయించారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై అత్యంత దారుణంగా దాడి చేసి... దాడికి పాల్పడిన వారిని వదిలేసి, తిరిగి ప్రసన్నకుమార్ రెడ్డిపై కేసులు నమోదు చేశారు. మరో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టీడీపీ గూండాలు దాడి చేసి, హత్యాయత్నం చేస్తే, వారిపై బెయిలబుల్ సెక్షన్లు కింది అరెస్టు చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారు. దాడికి గురైన అంబటి రాంబాబు గారిపై నాన్ బెయిల బుల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపించారు.

**కాకాణిపై కక్షసాధింపు...**

కాకాణి గోవర్ధన్ రెడ్డి పై 20 కు పైగా అక్రమ కేసులు బనాయించింది. చివరకు గతంలో ఛార్జిషీట్ ఫైల్ చేసిన కేసుల్లో ముద్దాయి కాకపోయినప్పటికీ.. ఎవరో ఒక నిందితుడో లేక సాక్షిగా ఉన్న వ్యక్తో వాంగ్మూలం ఇచ్చారని... నాలుగైదు సంవత్సరాలు తర్వాత గోవర్ధన్ రెడ్డి గారి మీద కేసులు నమోదు చేస్తున్నారు. మరికొన్ని కేసుల్లో 2019లో ఎవరో మద్యం పంచారని, ఎవరినో తీసుకొచ్చి బెదిరించి, బలవంతం సాక్ష్యం ఇప్పించి... అందులో గోవర్ధన్ రెడ్డి ప్రమేయం ఉందని కేసు నమోదు చేస్తున్నారు.

సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అనుచరులుతో ఫిర్యాదు చేయించి కేసులు నమోదు చేస్తున్నారు. విలేకరిని బెదిరించిన విషయంపై ప్రశ్నిస్తే.. దాని మీద కేసు నమోదు చేశారు. శ్రీ




వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంపై టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తూ... ప్రజల మనోభావాలను గాయపరుస్తున్నారు, దీనికి ప్రాయశ్చిత్తం చేసుకొండి, టీడీపీ నేతలకు ఇప్పటికైనా బుద్ధి రావాలని రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో పూజలకు పిలుపునిస్తూ.. ఆ కార్యక్రమం గురించి మీడియాతో మాట్లాడితే దానిపైనా కేసు నమోదు చేశారు.

సోషల్ మీడియాకు సంబంధించి కూడా దాదాపు 8 కేసులు నమోదు చేశారు. ఇటీవల కొవూరులో బాధిత బాలికను పరామర్శించి ప్రెస్ మీట్ పెడుతూ.. శాంతిభద్రతలు కాపాడ్డంలో పోలీసులు విఫలమయ్యారు, పోలీసులు తమ పనితీరు మార్చుకోవాలని మాట్లాడితే దానిపైనా కేసు నమోదు చేశారు. అది కూడా పోలీసుల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ కూటమి పార్టీ నేతలు ఫిర్యాదు చేస్తే మరో కేసు నమోదు చేశారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగానికి రూ.3 లక్షలు తీసుకొంటున్నారంటూ బీజేపీ నేత శేషాచలం వాట్సప్ లో వీడియో పెడితే.. దాన్ని ఫార్వార్డ్ చేశారని కాకాణి గోవర్ధన్ రెడ్డి పై మరో కేసు పెట్టారు. చరిత్రలో ప్రెస్ మీట్ పెడితే కేసు నమోదు చేయడం ఇంతవరకు లేదు. తెలంగాణా హైకోర్టు ఇటీవల నల్లబాలు కేసులో రాజకీయ నాయకులు ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలు జాగ్రత్తగా పరిశీలించి.. నిరాధారంగా కేసులు పెట్టడానికి వీల్లేదని చెప్పింది. ప్రజాస్వామ్యంలో కనీస భావప్రకటనా స్వేచ్ఛే లేకపోతే ఎలా అని తీర్పునిస్తే.. సుప్రీం కోర్టు దాన్ని యధాతథంగా అమలు చేయమని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని చెప్పింది. అదే విధంగా బాధితులే కేసు పెట్టాలని స్పష్టం చేసింది. కానీ ఈ రాష్ట్రంలో అందుకు భిన్నంగా జరుగుతోంది. మాజీ మంత్రి అంబటి రాంబాబు తన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పిన తర్వాత కూడా ఆయన ఇంటిపై దాడి చేయడమే కాకుండా... ఒక ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా 36 కేసులు నమోదు చేసింది. ఇలా రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఇదే తరహా కక్షసాధింపు కేసులు నమోదు చేస్తున్నారు.

# వెండితెరపై 'ఆంధ్ర' కళా వైభవం.. ఏపీ సినిమాటోగ్రఫీలో నవశకం

ఒకప్పుడు తెలుగు సినిమా అంటే మద్రాసు.. ఆ తర్వాత హైదరాబాద్. కానీ ప్రకృతి ఒడిలో పరవశించే సహజసిద్ధమైన అందాలు, అపారమైన ప్రతిభ ఉన్న ఆంధ్రప్రదేశ్ గడ్డ ఇప్పుడు టాలీవుడ్‌కు అసలైన 'కేరాఫ్ అడ్రస్'గా మారుతోంది. గత 20 నెలలుగా సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వంలో జరుగుతున్న సంస్కరణలు చూస్తుంటే ఏపీ త్వరలోనే క్రియేటివ్ ఇండస్ట్రీ హబ్‌గా అవతరించడం ఖాయమనిపిస్తోంది.

**ప్రకృతి అందాలకు తోడైన కూటమి ప్రభుత్వ సంకల్పం**

కోనసీమ కొబ్బరి తోటలు, అరకు కాఫీ తోటలు, లోతైన లోయలు, అబ్బురపరిచే బొర్రా గుహలు, ఆహ్లాదపరిచే మారేడుమిల్లి అడవి అందాలు, దట్టమైన మడ అడవులు, గండికోట శిల్పకళా సౌందర్యం, హార్సిలీహిల్స్ లాంటి కొండ శిఖరాలు, ఔరా అనిపించే విశాఖ, సూర్యలంక తీర ప్రాంతాలు, ప్రఖ్యాతి గాంచిన పుణ్యక్షేత్రాలు, చరిత్రకెక్కిన చారిత్రక కట్టడాలు, ఒంపు సొంపులు తిరిగిన ఘాట్ రోడ్లు, అక్కడే ఉండిపోవాలనిపించే జలపాతాలు... ఇలా ఏపీలో లొకేషన్లకు కొదవలేదు. అయితే, కేవలం లొకేషన్లు ఉంటే సరిపోదు.. వాటిని వాడుకునేలా చిత్ర పరిశ్రమను ప్రోత్సహించే 'సినిమా ఫ్రెండ్లీ' వాతావరణం కావాలి. షూటింగ్ జరిగే ప్రాంతాల అసలు పేర్లను తెరపై టెక్స్ట్ రూపంలో ప్రదర్శించాలన్న మంత్రి కందుల దుర్గేష్ ఆలోచన పర్యాటకరంగాన్ని, సినిమా రంగాన్ని అనుసంధానించే అద్భుతమైన మార్పు. దీనివల్ల పర్యాటకులు ఆయా ప్రాంతాలకు క్యూ కట్టే అవకాశం ఉంది.

కీలక సంస్కరణలు – భరోసా ఇచ్చే పాలసీలు

కూటమి ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణాత్మక అడుగులు వేస్తోంది.. నూతన ఫిల్మ్ పాలసీలో భాగంగా స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్, రీ-రికార్డింగ్ థియేటర్ల ఏర్పాటుకు రాయితీలు ఇవ్వడం ద్వారా పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఏపీని కేంద్రంగా మార్చే ప్రయత్నం ప్రశంసనీయం. సింగిల్ విండో విధానం ద్వారా ఏపీలో జరిగే షూటింగ్‌లకు ఉచిత అనుమతులు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడం వల్ల చిన్న చిత్రాల నిర్మాతలకు పెద్ద ఊరట లభిస్తుంది. అదే విధంగా 100 శాతం ఏపీలోనే షూటింగ్ జరుపుకునే చిత్రాలకు ఇచ్చే నగదు సబ్సిడీ, లో-బడ్జెట్ సినిమాలకు జీఎస్టీ మినహాయింపు వంటి నిర్ణయాలు పరిశ్రమను పరుగులు పెట్టిస్తాయనడంలో అతిశయోక్తి లేదు. అంతేగాక సినిమా టికెట్ ధరల విషయంలో ఉన్న అయోమయాన్ని తొలగించడానికి సింగిల్ జీవో విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల నిర్మాతలకు, ఎగ్జిబిటర్లకు మరియు సామాన్య ప్రేక్షకులకు సమతుల్యత ఏర్పడుతుందని భావిస్తోంది. ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు సినిమా, టీవీ ఆర్టిస్టులతో భేటీ అయి ప్రభుత్వ ఉద్దేశాన్ని చెప్పి వారిని ఏపీకి రప్పించేందుకు మంత్రి కందుల దుర్గేష్ చేస్తున్న ప్రయత్నం కొనియాడదగినది. ఫిల్మ్ టూరిజం పాలసీలో భాగంగా పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, షూటింగ్ లకు అనువైన లొకేషన్ల గుర్తింపు, ప్రసిద్ధ షూటింగ్ స్పాట్‌లను టూరిజం ప్యాకేజీలతో అనుసంధానించడం, ఫిల్మ్ ఫెస్టివల్స్ నిర్వహణ, ఫిల్మ్ టూరిజం సర్క్యూట్ల అభివృద్ధి, సింగిల్ విండో ఏర్పాటు ద్వారా ఫిల్మ్ పర్మిట్ల కోసం క్లియరెన్స్ సిస్టమ్ వంటి వినూత్న నిర్ణయాలతో ఫిల్మ్ మేకర్స్ ను కూటమి ప్రభుత్వం ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది.

**కళాకారులకు గౌరవం.. సాంస్కృతిక పునరుజ్జీవం**

చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నంది అవార్డులు, టీవీ అవార్డులను 2026లో అందించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయం కళాకారులలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అలాగే, నాటక రంగాన్ని ఆదుకుంటూ ఏప్రిల్ 16న ప్రముఖ సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం జయంతిని పురస్కరించుకొని తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా కందుకూరి పురస్కారాలను అందించడం ప్రభుత్వానికి సంస్కృతి పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనం. 24 క్రాఫ్ట్స్ కళాకారుల కోసం 'డేటా బ్యాంక్' ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రతిభకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్న మంత్రి దుర్గేష్ ఆలోచనకు హ్యాట్సాఫ్.. ఈ దిశగా ఆయన చేస్తున్న ప్రయత్నం కళాకారులకు ఉపాధి కల్పించేందుకు దోహదపడుతుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తద్వారా కళాకారులుగా ఎదిగేందుకు యువతకు అవకాశం దక్కుతుంది. ప్రధానంగా ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మీద డాక్యుమెంటరీలు, న్యూస్ రీల్స్ నిర్మించి అన్ని సినిమా థియేటర్లలో ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకులకు సామాజిక అవగాహన కల్పిస్తోంది మంత్రి దుర్గేష్ నేతృత్వంలోని సినిమాటోగ్రఫీ శాఖ.

ట్రాన్స్ మీడియా సిటీ..భవిష్యత్తు వైపు అడుగు

దేశంలోనే మొదటిసారిగా వందలాది కోట్లతో ఏర్పాటు చేయనున్న 'ట్రాన్స్ మీడియా ఎంటర్‌టైన్ మెంట్ సిటీ' ఏపీ ముఖచిత్రాన్ని మార్చేయనుంది. థీమ్ పార్కులు, గేమింగ్ జోన్లతో ఇది కేవలం సినిమా షూటింగ్‌లకే కాకుండా, డిజిటల్ ఆవిష్కరణలకు కూడా వేదికగా నిలుస్తుంది. ఇటీవల గోవాలో జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో సినిమాటోగ్రఫీ శకటానికి మొదటి బహుమతి లభించడం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం.. ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర టివి మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ నుండి మొట్టమొదటి సారిగా "ది హీయర్ బీట్ ఆఫ్ ఇండియన్ సినిమా అండ్ టూరిజమ్" థీమ్ తో ప్రత్యేక శకటం ఏర్పాటు చేసి 20 మంది డూప్ లైవ్ నటీనటులతో ప్రత్యేక ఆకర్షణతో పెరేడ్ లో కనువిందు చేయడం ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచింది.

**భవిష్యత్ కార్యాచరణ...**

ఎన్నో పోరాటాల తర్వాత 1975లో తెలుగు చలన చిత్ర పరిశ్రమ హైదరాబాద్ కు రావడం అనంతరం రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థగా ఎఫ్ డీసీ ఏర్పడి తనదైన ముద్ర వేయడం జరిగింది.. ఆ సమయంలో సినిమా పరిశ్రమకు భూములు, ఇతర మౌలిక వసతులు కల్పించడం, సినిమాలకు 2 – 10 లక్షల వరకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వడం, థియేటర్స్ కు లోన్ లు మంజూరు చేయడం, ట్యాక్స్ ల మినహాయింపు వంటివి ఉమ్మడి ఏపీలో అందించడం జరిగింది. తద్వారా తెలుగు సినిమా పరిశ్రమ దిన దిన ప్రవర్ధమానం అయింది. అదే విధంగా ఇప్పుడు నవ్యాంధ్ర ప్రదేశ్ లో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి విశాఖ, విజయవాడ, తిరుపతి ప్రాంతీయ కేంద్రాలుగా సినిమా స్టూడియోలు ఏర్పాటుకు నాంది పలకాల్సిన అవసరం ఉంది. అదే విధంగా స్థానికంగా సినిమా నిర్మాణం చేసేవారికి మరిన్ని రాయితీలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్ యూనిట్లు ఏర్పాటు చేసి షూటింగ్‌లకు ఇస్తే మరింత బాగుంటుంది.. వేలాది మంది కళాకారులు తయారై, ఉపాధి కలిగేలా ఆంధ్ర ప్రదేశ్ లో ఫిల్మ్, టెలివిజన్ ఇన్ స్టిట్యూట్ పై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.. ప్రస్తుతం పీపీపీ మోడల్ లో ప్రయోగాత్మకంగా విశాఖపట్టణంలో ఈ ఇన్ స్టిట్యూట్ ను మొదలుపెట్టి ముందుకు తీసుకుపోతే బాగుంటుంది. సింగిల్ విండో విధానం ద్వారా సినిమా థియేటర్లకు ఫారం-బి ని రెన్యువల్ చేసుకునేందుకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు, లైసెన్స్ ఇవ్వాల్సి ఉంది.. సినిమాటోగ్రఫీ చట్టానికనుగుణంగా రాష్ట్రంలోని సినిమా థియేటర్లు, ఆర్టిస్టుల సంక్షేమం విషయంలో చర్యలు తీసుకోవాలి.. భవిష్యత్తులో అమరావతి కూడా ప్రభావం చూపించే స్థాయికి సినిమా రంగం ఎదిగేందుకు కృషి చేయాలి.. అదే సమయంలో టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కిన నేపథ్యంలో సామాన్యుడికి సినిమాను చేరువ చేయాల్సిన బాధ్యతను మంత్రి దుర్గేష్ తీసుకొని ఆ దిశగా పాటుపడుతున్నారు. ఇందుకు ఎఫ్ డీసీ ఎండీగా విశ్వనాథన్ అందిస్తున్న సహకారం ప్రశంసించదగినది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్, స్వయంగా కళాకారుడైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యవేక్షణ, మంత్రి కందుల దుర్గేష్ కృషితో ఏపీలో సినిమా రంగం మళ్లీ కళకళలాడనుంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహకాలను చిత్ర పరిశ్రమ అందిపుచ్చుకుంటే.. ఏపీ కేవలం షూటింగ్ స్పాట్ మాత్రమే కాదు, గ్లోబల్ సినిమా ప్రొడక్షన్ హబ్‌గా మారుతుందనడంలో సందేహం లేదు. ఏదేమైనా ఆంధ్రప్రదేశ్ సినిమాలు తీయడానికి అత్యుత్తమమైన వేదిక అని నిస్సందేహంగా చెప్పవచ్చు..



పెంటమరాజు గోపాల్ రావు
పీఆర్వో, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు
కాంటాక్ట్: 9494273373

# ప్రజాభూమి

జనరల్ 12

శుక్రవారం 6, మార్చి 2026


## పెరంబలూరులో బిటెక్ విద్యార్థికి "ఈ- క్యూర్" యాప్ కు ప్రథమ బహుమతి

- తొలి ప్రయత్నంలోనే సొంతం పలువురు ప్రశంసలు.
- క్యూలో నిలబడకుండా డాక్టర్ల అపాయింట్మెంట్.
- యాప్ తయారీకి తను అనుభవించిన నరకయాతనే : హేమంత్.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

వివిధ వినూత్న ప్రాజెక్టుల మధ్య తమిళనాడు రాష్ట్రలోని పెరంబలూరులో శ్రీరామకృష్ణ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన ఈవెంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన కేసన హేమంత్ కుమార్ పట్టాభి టీమ్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ- క్యూర్ యాప్ కు అక్కడ జరిగిన ఈవెంట్లో నిర్వహించిన ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో కేసన హేమంత్ కుమార్ పట్టాభి టీమ్ తొలి ప్రయత్నంలోనే ఆహూతుల మన్ననలు పొంది ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. హేమంత్ కుమార్ పట్టాభి తమిళనాడు రాష్ట్రంలో తిరుచినాపల్లి (త్రిచ్చి)లో సమయపురంవద్ద గల ధనలక్ష్మి శ్రీనివాసన్ విశ్వవిద్యాలయంలో బిటెక్ (సిఎస్ఇ)తృతీయ సంవత్సరం విద్యార్థి .కాగా హేమంత్ టీమ్ తయారు చేసిన ఈ-క్యూర్ యాప్ ద్వారా హేమంత్ టీమ్ తయారు చేసిన హెల్త్కేర్ పోర్టల్ వర్చువల్ కన్సల్టేషన్లు, వేగవంతమైన ఫలితాల కోసం అల్-పవర్డ్ డయాగ్నస్టిక్స్ మరియు సజావుగా ఔషధ డెలివరీ ద్వారా ఆరోగ్య సంరక్షణకు అనుకూలమైన ప్రాప్యతను అంధిస్తుంది.ఇందులో రోగులు డాక్టర్ ప్రొఫైల్లను సమీక్షించవచ్చు, అపాయింట్మెంట్లను బుక్ చేసుకోవచ్చు అలాగే అల్-అసిస్టెడ్ డయాగ్నస్టిక్లను పొందవచ్చు. సంప్రదింపుల తర్వాత, రోగులు ఔషధ డెలివరీని ఎంచుకోవచ్చు.తక్షణ మందుల ఫైండర్, స్పెషలిస్ట్ ఫైండర్,ఆరోగ్య రికార్డుల నిర్వహణ బీమా ఏకీకరణఈ ప్లాట్ఫామ్ ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి, సమర్థవంతంగా, వినియోగదారు-స్నేహపూర్వకంగా చేస్తుందని టీమ్ సభ్యులు కె.హేమంత్,ఎహిమంత్, ఆర్ జయశంకర్, ఎల్ సాయి కార్తీక్ లు పేర్కొన్నారు.వర్చువల్ కన్సల్టేషన్ల ద్వారా యాక్సెస్ చేయగల ఆరోగ్య సంరక్షణను అందిస్తుందని, వినియోగదారులను ఎక్కడి నుండైనా అర్హత కలిగిన వైద్యులతో అనుసంధానిస్తుందని పేర్కొన్నారు. వైద్యులను సులభంగా కనుగొనడానికి, మందులను ఆర్డర్ చేయడానికి , వర్చువల్ సంప్రదింపులను నిర్వహించడానికి లక్షణాలతో ఆరోగ్య సంరక్షణ నిర్వహణను క్రమబద్ధీకరిస్తుందని పేర్కొన్నారు.తద్వారారోగులు ,వైద్యులకు సమయం ఆదా అవుతుందని,ఎక్కడి నుండైనా నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యతను మెరుగుపరుస్తుందని,యూజర్ అనుభవాన్ని సులభంగా రికార్డ్ చేసే యాక్సెస్ను మెరుగుపరుస్తుందన్నారు. ఇది ఇలా ఉండగా యాప్ తయారీకి తాను ఒకానొక సందర్భంలో డాక్టర్ అపాయింట్మెంట్ కోసం వెళ్ళి గంటలతరబడి వెయిటింగ్ చేసినా ఫలితం లేకపోవడంతో స్వయంగా తాను తోటి విద్యార్థులతో చేసిన చిన్న తొలి ప్రయత్నంలోనే ఇక్కడ ప్రథమ బహుమతి దక్కడం చాలా ఆనందంగా ఉందని హేమంత్ పేర్కొన్నారు.బుధవారం పెరంబలూరులో జరిగిన సాంకేతిక ప్రదర్శనల్లో 17 కళాశాలల నుంచి కళాశాల 270 మంది విద్యార్థులు పాల్గొన్న ఈవెంట్లో ప్రథమ బహుమతిని స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా హేమంత్ టీమ్ అందుకున్నారు.దీంతో యాజమాన్యం, యూనివర్శిటీలో అధ్యాపకులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. హేమంత్ టీమ్ సభ్యులు తల్లిదండ్రులు సైతం ఆనందం వ్యక్తం చేస్తూ, వారి కృషికి తొలి ప్రయత్నంలోనే గుర్తింపు దక్కినందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు.అలాగే సీనియర్ జర్నలిస్టు కేసన గంగరాజు కుమారుడు కె. హేమంత్ కుమార్ పట్టాభి రూపొందించిన "ఈ-క్యూర్ యాప్" ప్రదర్శనకు తొలి ప్రయత్నంలోనే గుర్తింపు తెచ్చుకున్నందుకు తనకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## ఒక్క గూటిలోనే రాష్ట్రంలోని స్వచ్ఛంద సేవా సంస్థలు

ప్రజా భూమి ప్రతినిధి-విశాఖపట్నం

గాజువాక లో ఎం.వి.ఆర్ గ్రూప్ ఆఫ్ స్మాల్ స్కేల్ యూనిట్స్ చేతి పనివృత్తుల శిక్షణాలయం ఆధ్వర్యంలో "ఒక్క గూటిలోనే రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థలు" అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి ఎం.వి.ఆర్ గ్రూప్ ఆఫ్ యూనిట్స్ సంస్థ అధినేత మొల్లేటి వెంకట్రావు (గాంధీ) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రధాన స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు జి. అరుణ్ కుమార్ గారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని 28 జిల్లాలలో ప్రతి జిల్లాకు ఒక ప్రధాన స్వచ్ఛంద సేవా సంస్థను ఎంపిక చేసి, వాటి ద్వారా మండల స్థాయిలో ఉన్న ఇతర స్వచ్ఛంద సేవా సంస్థలను కూడా కలుపుకొని ఒక సమగ్ర సేవా వేదికను ఏర్పాటుచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి చదువు, వయస్సు, డబ్బుతో సంబంధం లేకుండా జీవనోపాధి శిక్షణ అందించి, ఇంటి వద్దనే స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా పేదరిక నిర్మూలన, ఆర్థిక స్వావలంబన మరియు ఉపాధి కల్పన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు.స్వచ్ఛంద సేవా సంస్థలతో కలిసి పని చేయడానికి ముందుకు వచ్చిన సంస్థలకు ఒక కుటుంబ సభ్యుల్లా చేయూతనిస్తూ, సేవ చేస్తున్న ప్రతినిధుల ఆరోగ్యం, అత్యవసర ఆర్థిక అవసరాలు మరియు వారి కుటుంబ సంక్షేమం కోసం కూడా



భవిష్యత్ ప్రణాళికల ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.చిన్నచిన్న స్వచ్ఛంద సేవా సంస్థలు ఆర్థికంగా లేదా కార్యక్రమాల పరంగా అభివృద్ధి చెందలేకపోతే, వారు కూడా ఈ కుటుంబంలో భాగస్వామ్యమై చేరితే వారికి అవసరమైన సహాయం అందిస్తామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వంశిక ప్రతినిధి అర్జున్ మోడ్రన్ రూరల్ డెవలప్మెంట్ ప్రతినిధి శివ , శ్రీశ్రీశ్రీ దుర్గ మల్లీశ్వరి చారిటబుల్ ట్రస్ట్ గాజువాక ప్రతినిధి గొల్లపల్లి రాంబాబు, అలాగే శ్రీదేవి, సంధ్య, వెంకటలక్ష్మి, మనోజ్, అప్పలరాజు, వంశీ, రవి, చంద్రకళ తదితర అనేక స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.ఇంత గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మొల్లేటి వెంకట్రావు (గాంధీ) ని అన్ని స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు కలిసి గౌరవ పురస్కారం అందజేసి సన్మానించారు.

## జీలుగుమిల్లి గ్రామ పంచాయతీలో పరిశుభ్ర విప్లవం సర్పంచ్ చిర్రి జగదాంబ

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పాలకులకు చిత్తశుద్ధి ఉంటే గ్రామం రూపురేఖలు ఎలా మారుతాయో జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదాంబ నిరూపిస్తున్నారు. కేవలం పదవికే పరిమితం కాకుండా, ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ఆమె చేపడుతున్న పారిశుధ్య పనులు ఇప్పుడు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ ప్రక్షాళన గత కొంతకాలంగా పేరుకు పోయిన మురుగు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా జగదాంబ అడుగులు వేస్తున్నారు. స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, పారిశుధ్య కార్మికులకు దిశానిర్దేశం



చేస్తూ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.కాపుల బజార్లోని లేడీస్ హాస్టల్ నుండి హిందూ స్మశాన వాటిక వరకు ఉన్న డ్రైనేజీని క్లీన్ చేయించడం విశేషం దీనివల్ల హాస్టల్ విద్యార్థినులకు కలుషిత నీటి భయం పోవడమే కాకుండా, అటుగా వెళ్లే ప్రజలకు పెద్ద ఊరట లభించింది.బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి పంచాయతీ ఆఫీస్ వరకు ప్రధాన రహదారి వెంట ఉన్న డ్రైనేజీలను శుభ్రం చేయించి, దుర్వాసన సమస్యను వేళ్లతో సహా తొలగించారు.బొంతు బాబురావు ఇంటి నుండి మద్రి ప్రదీప్ ఇంటి వరకు మరియు బాసిన రాజబాబు ఇంటి వద్ద నుండి బొంతు వెంకటేశ్వరరావు ఇంటి వద్దకు ఉన్న వీధుల్లో పారిశుధ్య పనులు చేపట్టి, స్థానిక నివాసితులు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండేలా చర్యలు తీసుకున్నారు.సాధారణంగా సమస్యలు వస్తే అధికారులకు ఫిర్యాదు చేసే పరిస్థితి ఉంటుంది. కానీ, జీలుగుమిల్లిలో సర్పంచ్ జగదాంబ సమస్య రాకముందే నివారణ చర్యలు చేపట్టడం ఆమె ప్రజా పక్షపాత వైఖరిని చాటుతోంది. "గ్రామమే నా దేవాలయం - ప్రజలే నా దైవం" అన్నట్లుగా ఆమె సాగిస్తున్న ఈ ప్రస్థానం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది.గతంలో మురుగు నీటితో ఇబ్బంది పడేవాళ్లం. కానీ ఇప్పుడు సర్పంచ్ చొరవతో మా వీధులు అద్దంలా మెరుస్తున్నాయి. ప్రజా సమస్యల పట్ల ఇంతటి స్పందన చూపించే నాయకురాలు ఉండటం మా అదృష్టం. అపరిశుభ్రతపై యుద్ధం ప్రకటిస్తూ, జీలుగుమిల్లిని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతున్న సర్పంచ్ చిర్రి జగదాంబపై ప్రజలు సర్వత్రా అభినందనల జల్లు కురిపిస్తున్నారు.

## పిట్ట గోడ కూలి భవన కార్మికుడు మృతి

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

వట్టిగుడిపాడు గ్రామంలో ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో ఒక కూలీ కార్మికుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఎస్సై శుభ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, నీలపాల శ్రీనివాసరావు (52), తండ్రి కోటేశ్వరరావు, కూలీ పని చేసి జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 4వ తేదీ ఉదయం సుమారు 9 గంటల సమయంలో వట్టిగుడిపాడు గ్రామానికి ఇంటి నిర్మాణ పనులకు వెళ్లాడు.పని ముగిసే సమయానికి సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ఇంటి పై అంతస్తులో గమేళాతో సిమెంట్ మిశ్రమాన్ని కిందకు పారబోస్తూ పిట్ట గోడకు ఆనుకొని పని చేస్తున్న సమయంలో, ఇటీవల నిర్మించిన పిట్ట గోడ అకస్మాత్తుగా కూలిపోయింది. దీంతో శ్రీనివాసరావు భవనంపై నుంచి కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించేలోపే అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శుభ శేఖర్ తెలిపారు.

## నన్నయ ఖోఖో పోటీలకు విశేష స్పందన



ప్రజా భూమి ప్రతినిధి-రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖోఖో ఉమెన్ ఇంటర్ కాలేజియేటర్ కం ఛాంపియన్షిప్ అండ్ యూనివర్సిటీ టీం సెలక్షన్స్ కు విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి గోదావరి జిల్లాలోని నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాల నుండి 16 జట్లు, 240 మంది పైగా క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంట్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను విశ్వవిద్యాలయం జట్టుగా ఎంపిక చేసి కర్ణాటకలోని దేవాంగరే యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ పోటీలకు ఎంపిక చేశారు. ముగింపు సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి స్వామి హాజరై సౌత్ జోన్ పోటీలుకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఖోఖో క్రీడా ద్వారా చక్కని శారీరక వ్యాయామం, ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. మండుటెండను కూడా లెక్క చేయకుండా ఎంత ఉత్సాహంతో మహిళా క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచారని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ చైర్మన్ గా ప్రిన్సిపాల్ డా పి విజయనిర్మల ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ఎం.వి.వి.ఎం.యు. ఫణీంద్ర, అబ్జర్వర్ మేజర్ డా. ప్రమీలారాణి, సెలక్షన్స్ కమిటీ మెంబర్స్ ధర్మేంద్ర, పట్టాభి వ్యవహరించారు.

## 10న నన్నయలో ప్లేస్మెంట్ డ్రైవ్

ప్రజా భూమి ప్రతినిధి-రాజానగరం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఎన్ జి ఎస్, శ్యాం సొల్యూషన్స్ ఎస్ డి వి వి ఎల్ మరియు ఫైస్ కంపెనీల ఆధ్వర్యంలో మార్చి 10వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30వరకు యూనివర్సిటీ సెమినార్ హాల్లో క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ తెలిపారు. బిటెక్, బిఇ మరియు ఏదైనా డిగ్రీ చదివిన అభ్యర్థులకు వివిధ పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించబడుతున్నాయని తెలి పారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు 2.8 లక్షల నుంచి 8.0 లక్షలు వరకు వేతనం మరియు కేటగిరీలు వారీగా ఇంక్రిమెంట్లు మరియు అలెన్సులు ఉంటాయన్నారు. ఎంపికైన వారికి వసతి సదుపాయం కల్పిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9347 153 270 నెంబర్లను సంప్రదించగలరు.

### సకాలంలో పన్నులు చెల్లించి
## అధికారులకు సహకరించండి

-కాజులూరు ఎంపిడివో రాంబాబు.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కాజులూరు మండలంలో పన్నులు చెల్లించాల్సిన వారంతా సకాలంలో చెల్లించి అధికారులకు సహకరించాలని కాజులూరు ఎంపిడివో జె.రాంబాబు కోరారు.ఈమేరకు ఆయన గురువారం మండల పరిధిలో పలు పంచాయతీల్లో స్థానిక కార్యదర్శులతో కలిసి పన్నుల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ చేసారు.ఈసందర్బంగా ఎంపిడివో రాంబాబు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాదికారుల ఆదేశాలు మేరకు గ్రామల్లో పేరుకుపోయిన పన్నులు కోసం వసూళ్ళు ముమ్మరం చేసామన్నారు.దీంతో పన్నులు వసూళ్లలో గణనీయమైన పురోగతి నమోదైందని రోజుకు మండలపరిదిలో రెండు నుంచి మూడు లక్షల రూపాయలు వసూళ్ళు అవుతున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికే మండల పరిధిలో సుమారు 73 శాతం పన్నులు వసూలైనట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు కావాలంటే ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా పన్నులు చెల్లించాలని ఎంపిడివో సూచించారు.అలాగే డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణిరావు, సత్యనారాయణమూర్తి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పన్నుల వసూళ్లపై స్థానిక అధికారులతో వసూళ్ళు ముమ్మరం చేసారు.. ఈ సందర్భంగా శెలపాక, ఆర్యవటం, గొల్లపాలెం, కాజులూరు, దుగ్గుదుర్రు, కుయ్యేరు. తదితర గ్రామాల్లో వీరు విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశు ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పన్నుల వసూళ్లు ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజలు చెల్లించే ప్రతి రూపాయి గ్రామాభివృద్ధి పనులకేవినియోగించబడుతుందని ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ వసూళ్ళు కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు కే .ఈశ్వరి, శివకుమార్, సూర్యప్రకాష్, భాగ్యవతి, రవికుమార్, సుబ్బారాయుడు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విశ్వవిద్యాల పర్యవేక్షణకై పోరాడుదాం

**పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలి**

ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

అఖిలభారత విద్యార్థి సమాఖ్య - ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా నాయకత్వం ఈరోజు మధ్యాహ్నం మూడు గంటలకు నూజివీడు నగరంలో ఉన్నటువంటి కృష్ణ యూనివర్సిటీ పీజీ సెంటర్లో విద్యార్థులకు నూతన జాతీయ విద్యా విధానంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సాయికుమార్, ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివ కుమార్ మాట్లాడుతూ నూతన జాతీయ స్థాయి విద్యా విధానం వలన ఉన్నత విద్య ఉచిత విద్యా ప్రతి ఒక విద్యార్థికి అందుతుందని చెప్పి పాండమిక్ సిట్యువేషన్ లో ఏ ఒక్కరు కూడా బయటకు వచ్చి ప్రశ్నించడానికి కూడా అవకాశం లేకుండా ఉన్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఈ నూతన విద్యా విధానాన్ని అమలు చేసింది. దీనివలన ప్రభుత్వ వైద్యం మొత్తం కూడా నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా అప్పచెప్పే విధంగా ఉంది కానీ పేద మధ్య బడుగు బలహీన విద్యార్థి విద్యార్థులకు విద్య దూరమవుతుంది. పాఠ్య పుస్తకాల్లో స్వాతంత్ర పోరాట యోధులు యొక్క చరిత్రను తొలగించి సంఘ పరివర్తకులు యొక్క చరిత్రను మరియు ఆర్ఎస్ఎస్ యొక్క చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ముద్రించి విద్యార్థుల యొక్క మెదళ్లను ఒక మతోన్మాదం వైపు మార్చడానికి ప్రయత్నిస్తున్నారు.ఇప్పటికే ఈ నూతన జాతీయ విద్యా విధానం అమలు పరచడం వలన మన ఆంధ్ర రాష్ట్రంలో 4500 పాఠశాలలు మూతపడ్డాయి. మూడు సంవత్సరాల ఉన్న డిగ్రీ విద్యను నాలుగు సంవత్సరాలకు చేస్తూ మేజర్ మైనర్ సబ్జెక్టులు



పేరుతో డిగ్రీ విద్యను నాశనం చేసారు. అదే విధంగా విశ్వవిద్యాలయాల్లో కొన్ని డిపార్ట్మెంట్లును మ్యాజిక్ పేరుతో మూత వేసారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయం అంటే కనీసం మౌలిక వసతులు కలిగి ఉండాలి కానీ, మన రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఎక్కడ కూడా యూనివర్సిటీలకు వసతి గృహాలు లేకుండా ఎక్కడ లేవు అన్ని యూనివర్సిటీలలో వసతి గృహాలు ఉన్నాయి కానీ మన కృష్ణ యూనివర్సిటీకి వసతి గృహాలు లేని పరిస్థితి. దూర ప్రాంతాల నుంచి వచ్చి పీజీ చదువుకుంటున్న విద్యార్థులకు కనీసం హాస్టల్ వసతి లేకుండా ఉండటం చాలా బాధాకరం అని అన్నారు, విద్యార్థులందరు నేటికీ కూడా ఇబ్బంది పడుతూనే ఉన్నారనీ . అలాగే తన చరిత్ర కలిగిన స్థానిక నూజివీడులో ఉన్న ధర్మ అప్పారావు కృష్ణ యూనివర్సిటీ పీజీ సెంటర్ కళాశాలలో ప్రభుత్వ బాలుర వసతి గృహం కూడా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధిక్ బాబు, ఏలూరు జిల్లా నాయకులు సిద్దు ,చంటి, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు క్రీడా విభాగాలలో సాఫ్ లీగ్స్ నిర్వహిస్తం

**జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి డిఎంఎం శేషగిరి**

ప్రజాభూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ - స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ (సాప్ ), విజయవాడ వారి ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ వారి ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో రెండు క్రీడా విభాగాలలో "శాప్ లీగ్స్ నిర్వహించ బడనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డి.ఎమ్.ఎమ్. శేషగిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శాప్ లీగ్స్లో భాగంగా మార్చి 8వ తేదీన జిల్లా స్థాయి పోటీలు మరియు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.టెన్నిస్ పోటీలు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానం, రాజమహేంద్రవరం విభాగాలులో 40 సంవత్సరాల పైబడిన పురుషులు (సింగిల్స్ , డబుల్స్) మహిళలు (సింగిల్స్ , మిక్స్ డబుల్స్) బ్యాడ్మింటన్ పోటీలు: బొప్పన స్పోర్ట్స్ క్లబ్, హుకుంపేట, ఆదిత్యనగర్, రాజమహేంద్రవరం విభాగాలు 35 సంవత్సరాల పైబడిన పురుషులు (సింగిల్స్, డబుల్స్)మహిళలు (సింగిల్స్ ,మిక్స్ డబుల్స్). 45 సంవత్సరాల పైబడిన పురుషులు (సింగిల్స్ , డబుల్స్)జిల్లా స్థాయిలో ఎంపికైన బ్యాడ్మింటన్ క్రీడాకారులు మార్చి 14 మరియు 15 తేదీలలో డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడతారు.అలాగే, టెన్నిస్లో ఎంపికైన క్రీడాకారులు మార్చి 22 మరియు 23 తేదీలలో విజయనగరం జిల్లా లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుంది అని తెలియచేశారు.ఈ పోటీలలో పాల్గొన దలచిన క్రీడాకారులు తప్పనిసరిగా శాప్ అధికారిక



వెబ్సైట్లో (సాప్ లీగ్ ) ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన క్రీడాకారులు మాత్రమే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హులు. రిజిస్ట్రే షన్ కోసం దిగువ లింక్ ద్వారా నమోదు అవ్వండి. https://sports.ap.gov.in/#/home/sl/sl-index మరిన్ని వివరాలకు యోగా శిక్షకులు బి.వి.జి. నాగేంద్రన్ 9032934038ను సంప్రదించాలని డి ఎమ్.ఎమ్. శేషగిరి తెలిపారు


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.